WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, మార్చి 22, 2024 | సంపుటి - 20 | సంచిక 191 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ఇసిల నియామకంలో స్టే ఇవ్వలేం



- జోక్యం చేసుకుంటే గందరగోళానికి దారితీయగలదు
- కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టం తప్పని భావించలేం
- సుప్రీంకోర్టులో పిటిషన్లపై విచారణలో ధర్మాసనం వెల్లడి

**న్యూఢిల్లీ:** ఇసిల నియామకం అంశంలో స్టే ఇచ్చేందుకు సుప్రీం నిరాకరించింది. ఇద్దరు కమిషనర్ల నియామకాన్ని కూడా తప్పుపట్టలేమని తేల్చి చెప్పింది. లోక్‌సభ ఎన్నికల ముందు ఈసీల నియామకం అంశం చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం నూతనంగా తీసుకొచ్చిన చట్టాన్ని నిలిపివేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి.

02

# బీఆర్ఎస్‌లో ఉత్కంఠ



- ఎటూ తేల్చుకోలేక పోతున్న గులాబీబాస్
- పోటీ చేసేందుకు పలువురు విముఖత
- అభ్యర్థుల ఎంపికపై తర్జనభర్జన
- మెదక్ స్థానంలో హరీష్‌ను నిలిపే ఆలోచన

## ఆ ఐదు స్థానాలు పెండింగ్‌లో

ఐదు లోక్‌సభ స్థానాల్లో అభ్యర్థుల ఎంపికలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఎటూ తేల్చుకోలేక పోతున్నారు. కొందరు పోటీకి విముఖంగా ఉండడం కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. ఈ క్రమంలో అబ్యర్థుల ఎంపిక ఆలస్యం అవుతోందని అంటున్నారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఆయా పార్టీ నేతలు తమ అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో బిజీబిజీగా ఉన్నాయి. మొత్తం 17 పార్లమెంటు స్థానాలకు గానూ పలువురు అభ్యర్థులను ఇప్పటికే ఆయా పార్టీలు ప్రకటించేశాయి.

హైదరాబాద్, మార్చి21 (నినాదం న్యూస్):



అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ మాత్రం లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని తీవ్రంగా శ్రమిస్తోంది. ఇప్పటికే పార్టీ అధినేత కేసీఆర్ ఎంపీ అభ్యర్థుల జాబితాను ప్రకటించేశారు. అయితే ఐదు స్థానాలపై మాత్రం పార్టీలో సస్పెన్స్ కొనసాగుతోంది. మెదక్, సికింద్రాబాద్, నల్గొండ, భువనగిరి, హైదరాబాద్ స్థానాలు ఇంకా పెండిం గ్‌లోనే ఉన్నాయి. ఈ ఐదు స్థానాలకు అభ్యర్థుల ప్రకటన కాస్త ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పెండింగ్ స్థానాల అభ్యర్థుల కోసం కేసీఆర్ మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. నేతలు పార్టీ వీడుతుండటం కూడా అభ్యర్థుల ఎంపిక తలనొప్పిగా మారింది. నల్గొండ నుంచి బరిలో నిలపడానికి మొదట గుత్తా అమిత్ రెడ్డి పేరును బీఆర్ఎస్ పరిశీలించింది. అయితే అమిత్ రెడ్డి పోటీకి నో చెప్పడంతో సైదిరెడ్డికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సైదిరెడ్డి కూడా బీజేపీలోకి వెళ్లడంతో అభ్యర్థి కోసం గులాబీ బాస్ తర్జన

తరువాయి 2లో..

లోక్‌సభ ఎన్నికల్లో ఖచ్చితంగా గెలుస్తామనుకుంటున్న స్థానాన్ని ఎలాగైనా వదులుకోవద్దని బీఆర్ఎస్ చూస్తోంది. కాంగ్రెస్ నుంచి నీలం మధు పేరు వినిపిస్తోంది. బీజేపీ నుంచి రఘునందన్ రావు బరిలో దిగారు. ఇక బీఆర్ఎస్ నుంచి మెదక్ లోక్‌సభకు తాజాగా హరీశ్ రావు లేదా కేసీఆర్ పోటీ చేయాలని బీఆర్ఎస్ నేతలు కోరుతున్నారు. కీలక నేతలు బరిలో దిగితే ఖచ్చితంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే హరీశ్ రావు మెదక్ నుంచి పోటీ చేస్తే పార్టీ క్యాడర్ లో జోష్ వస్తుందంటున్నారు. కేసీఆర్ కూడా హరీశ్ ను పోటీ చేసేందుకు మొగ్గుచూపిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఎవ్వరూ కాదంటే మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేరును కూడా పరిశీలిస్తున్నారు.

## మల్కాజిగిరిలో గెలిస్తే సీఎం గెలిచినట్టే

- కాంగ్రెస్ జెండా ఎగరాలి
- కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- మల్కాజిగిరిపై సిఎం రేవంత్ సమీక్ష



**హైదరాబాద్:** మల్కాజిగిరి, కొడంగల్ తనకు రెండు కళ్లలాంటివని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానం ఎన్నిక అభ్యర్థిది కాదని, ముఖ్యమంత్రిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నేతలతో సీఎం సమావేశం నిర్వహించారు. తనను సీఎంను చేసింది మల్కాజ్ గిరి గెలుపేనని గుర్తు చేశారు. అప్పుడు నాయకులు అమ్ముడు పోయినా కార్యకర్తలను భుజాలపై ఎత్తుకొని మోసి తనను ఢిల్లీకి పంపించారని అన్నారు.

తరువాయి 2లో..

## హైకోర్టులో ప్రభుత్వానికి భారీ ఊరట


వివరాలు 4లో..




- ఏపీ గ్రూప్1 పై స్టేను ఎత్తివేసిన హైకోర్టు
- తీర్పుతో ఎంపికైన ఉద్యోగులకు స్వాంతన
- తదుపరి విచారణ వారానికి వాయిదా

## బీజేపీ ప్రభుత్వానికి బిగ్ షాక్

### మోడీ వికసిత్ భారత యాడ్‌పై నిషేధం



**న్యూఢిల్లీ:** బీజేపీ ప్రభుత్వానికి బిగ్ షాక్.. తగిలింది. వాట్సాప్, సోషల్ మీడియాలో వస్తున్న మోదీ వికసిత్ భారత్ ప్రచారాన్ని నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత... కేంద్ర ప్రభుత్వం స్వయంగా వికసిత్ భారత్ ప్రచారం చేస్తుందని.. ముఖ్యంగా వాట్సాప్ ద్వారా ఈ ప్రచారం తీవ్రంగా ఉందని.. ఇది ఎన్నికల నియమావళికి విరుద్ధం అని.. వెంటనే వాట్సాప్ ప్రచారాన్ని బంద్ చేయాలని ఎలక్షన్ కమిషన్ కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

02

## ఈసీకి ఎలక్టోరల్ బాండ్ల నంబర్లను అందించిన ఎస్బీఐ

### వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయనున్న ఈసీ

**న్యూఢిల్లీ:** ఎలక్టోలర్ బాండ్స్ విషయంలో భారతీయ స్టేట్ బ్యాంక్ కీలక ముందడుగు వేసింది. ఎలక్టోరల్ బాండ్ల పూర్తి డేటాను ఎస్బీఐ గురువారం ఎన్నికల సంఘానికి అందించింది. ఎలక్టోరల్ బాండ్ల నెంబర్స్ ను గతంలో ఈసీకి ఎస్బీఐ అందించలేదు. దీంతో సుప్రీంకోర్టు ఎస్బీఐపై సీరియస్ అయి.. మార్చి 21వ తేదీలోగా నెంబర్లతో సహా పూర్తి వివరాలు అందించాలని ఆదేశించింది.

రజాకార్ సినిమా నిర్మాతకు

## బెదిరింపులు

### సీఆర్పీఎఫ్ భద్రత కల్పించిన కేంద్రం



**హైదరాబాద్:** రజాకార్ సినిమా నిర్మాతకు బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీనిపై ఆయన పోలీసులతో పాటుగా కేంద్ర హోంశాఖకు కూడా ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కేంద్రం నిఘా వర్గాల ద్వారా దర్యాప్తు జరిపి ఆయనకు భద్రతను కల్పిస్తున్నట్లు వెల్లడిరచింది. పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా ప్రస్తుతం థియేటర్స్ లో సందడి చేస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదలకు ముందే సంచలనంగా మారిన సినిమా రజాకార్.

తరువాయి 2లో..

## ఉక్రెయిన్ రాజధానిపై రష్యా మిస్సైల్ దాడులు

### నివాస భవనాలు, పారిశ్రామిక సౌకర్యాల ధ్వంసం

### క్షిపణులను కూల్చివేసినట్లు సైనిక అధికారులు వెల్లడి



**కివ్ :** ఉక్రెయిన్ రాజధాని కివ్‌పై రష్యా మిస్సెల్ దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో కనీసం 13 మంది గాయపడ్డారు. నివాస భవనాలు, పారిశ్రామిక సౌకర్యాలను ధ్వంసం చేశారు. కాగా అన్ని క్షిపణులను కూల్చివేసినట్లు సైనిక అధికారులు చెప్పారు. గురువారం తెల్లవారుజామున జరిగిన దాడి ఇటీవలి వారాల్లో

# కాంగ్రెస్ ఖాతాల స్తంభన ఓ కుట్ర

### కాంగ్రెస్‌పై మోడీ కక్షసాధింపు చర్యలు

- ఎన్నికల్లో అడ్డుకునేలా చర్యలు
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే దుర్మార్గం
- ఎన్నికల్లో కాంగ్రెస్ పాల్గొనకుండా చేసే యత్నం
- ఇసికి తెలిపినా చర్యలు శూన్యం
- బిజెపి ఎన్నికల బాండ్లపై విచారించాలి
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేతల ఆగ్రహం



లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కాంగ్రెస్‌ను ఇబ్బందులకు గురి చేసేందుకు కాంగ్రెస్ ఖాతాలను స్తంభింప చేశారని, ప్రధాని మోడీ ఇందుకు బాధ్యుడని కాంగ్రెస్ తీవ్రంగా ఆరోపించింది. ఇలా చేయడం వల్ల కాంగ్రెస్‌పై కక్ష సాధింపు చర్యలకు దిగారని మండిపడిరది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జైరామ్ రమేశ్ తదితరులు గురువారం ప్రత్యేక మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్, ఎన్నికల బాండ్ల అంశాలపై నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఎన్డీయే సర్కారుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

**న్యూఢిల్లీ:** తమ పార్టీని దెబ్బతీసేందుకే ప్రధాని మోదీ తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. ఎన్నికల వేళ డబ్బులేకపోవడంతో ప్రచారం చేసులేకపోతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి పాల్పడుతున్న నేరపూరిత చర్య ఇదని మండిపడ్డారు. మా బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారు. ఈ రోజుల్లో అకౌంట్లు పని చేయకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో మీకు తెలుసు. ఎలాంటి లావాదేవీలు చేయలేని పరిస్థితి ఏర్పడిరదన్నారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్ చేయడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఖర్గేతో పాటు.. ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు మండిపడ్డారు. బీజేపీ

తరువాయి 2లో..

ఇండియాలో వేగంగా తగ్గిన

## సంతానోత్పత్తి



### రేటు 6.2 నుంచి 2కి తగ్గింపు

### ది లాన్సెట్ అధ్యయనంలో వెల్లడి

వివరాలు 2లో..

## అరెస్టు నుంచి మినహాయింపు ఇవ్వలేం

### అరవింద్ కేజ్రీవాల్‌కు షాకిచ్చిన హైకోర్టు



**న్యూఢిల్లీ:** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, సీఎం కేజ్రీవాల్ కు మరో షాక్ తగిలింది. ఢల్లీ హైకోర్టు కేజ్రీవాల్ కు షాక్ ఇచ్చింది. లిక్కర్ స్కామ్ కేసులో తనని అరెస్ట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆయన ఢల్లీ హైకోర్టును ఆశ్రయించాయి. అయితే ఈ కేసులో తనని అరెస్టు నుంచి మినహాయింపు ఇవ్వలేమని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రస్తుతం కేసు పురోగతి దృష్ట్యా తాము ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో విచారణ నిమిత్తం శుక్రవారం విచారణకు తప్పనిసరిగా హాజరుకావాలని కేజ్రీవాల్ కు ఈడీ గతంలో సమన్లు జారీ చేసింది. అయితే ఈ కేసులో భాగంగా తనని తప్పనిసరిగా ఈడీ అధికారుల అరెస్ట్ చేస్తారని భావించి.. గురువారం ఉదయం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాను ఈడీ విచారణకు సిద్ధంగా ఉన్నానని, ఈడీ తనని అరెస్ట్ చేయకుండా, ఎటువంటి చర్యలకు పాల్పడకుండా ఉండేలా ఆదేశాలు ఇవ్వాలంటూ ఆయన తన పిటిషన్ లో పేర్కొన్నారు.క్రీవాల్ పిటిషన్ ను విచారించిన ధర్మాసనంకు ఇరువురు వాదనలు వినిపించారు.

## బీజేపీ ప్రభుత్వానికి బిగ్ షాక్

**మొదటిపేజీ తరువాయి**

వాట్సాప్ ద్వారా బీజేపీ ప్రభుత్వం.. వికసిత్ భారత్ పేరుతో మెసేజులు పంపిస్తుంది.. వికసిత్ భారత్ గ్రూప్ ను అన్ని ఫోన్లకు పంపిస్తుంది. వారం రోజులుగా దేశంలోని ప్రతి ఒక్కరి ఫోన్ లోని వాట్సాప్ కు ఈ మెసేజ్ వస్తుంది. వికసిత్ భారత్ పేరుతో మనకు తెలియకుండానే.. మన వాట్సాప్ లోకి వస్తున్న విషయం అందరికీ తెలిసింది. వికసిత్ భారత్ వాట్సాప్ ప్రచారంలో పలు పార్టీలు ఎన్నికల సంఘానికి కంప్లయింట్ చేశాయి. విచారణలో వాస్తవం అని తేలటంతో.. 2024, మార్చి 21వ తేదీ ఈ మేరకు ఎన్నికల సంఘం.. కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## ఈసీకి ఎలక్టోరల్ బాండ్ల నంబర్లను అందించిన ఎస్బీఐ


**మొదటిపేజీ తరువాయి**

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈసీకీ ఎస్బీఐ లక్టోరల్ బాండ్ల నెంబర్లను అందించింది. ఎస్బీఐ అందించిన ఈ డేటా ద్వారా.. ఏ దాత ఏ రాజకీయ పార్టీకి ఎంతెంత విరాళాలు అందించారో పూర్తి వివరాలు త్వరలోనే బయటకు వస్తాయి. అయితే బ్యాంకు అందించిన వివరాలను ఎన్నికల సంఘం త్వరలోనే ఈసీ వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయనుంది. ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన అన్ని వివరాలను ఎన్నికల కమిషన్ కు అందజేసినట్లు ఎస్బీఐ గురువారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. తాజాగా ఎస్బీఐ అందించిన డేటాలో %ఖRచీ% నంబర్, జర్నల్ తేదీ, కొనుగోలు చేసిన తేదీ, గడువు తేదీ, కొనుగోలుదారు పేరు, బాండ్ నంబర్, డినామినేషన్లు, ఇష్యూ బ్రాంచ్ కోడ్, స్థితితో సహా ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసిన వారి వివరాలు కూడా ఉన్నాయి. ఎస్బీఐ ఇప్పటి వరకు రెండు జాబితాలను ఈసీకి అందించింది. ఎస్బీఐ అందించిన ఈ డేటాను ఎన్నికల సంఘం మార్చి 14న తన వెబ్ సైట్ లో పొందుపరిచింది. ఎస్బీఐ ఈసీకి అందజేసిన మొదటి డేటాలో దాతల పేర్లు, బాండ్ల పేర్లు, వాటిని కొనుగోలు చేసిన తేదీలు ఉన్నాయి. అయితే ఆ డేటాలో యూనిక్ నెంబర్ లేకపోవడంతో ఆ డేటాను కూడా ఈసీకి అందించాలని సుప్రీంకోర్టు ఎస్బీఐకి ఆదేశించింది. దీనిపై రాజకీయ పార్టీలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని ఎస్బీఐకి మార్చి 21వ సాయంత్రం 5 గంటలులోగా ఎలక్టోరల్ బాండ్ల నెంబర్లను అందించాలని పేర్కొంది. దీంతో ఎస్బీఐ పూర్తి సమాచారాన్ని ఈసీకి అందించింది.

## రజాకార్ సినిమా నిర్మాతకు బెదిరింపులు

**మొదటిపేజీ తరువాయి**

ఈ చిత్రం మార్చి 15న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాను బేజీపీ నేత, సినిమా నిర్మాత గూడురు నారాయణ రెడ్డి నిర్మించారు.అయితే ఈ చిత్రాన్ని నిలుపుదలచేయాలని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు నిర్మాత నారాయణ రెడ్డికి బెదిరింపు కాల్స్ చేశారు. తనకు దాదాపు 1,100 బెదిరింపు కాల్స్ వచ్చినట్లు ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఆయన కేంద్ర హోంశాఖకు కూడా ఫిర్యాదు చేశారు. నారాయణ రెడ్డి ఫిర్యాదుపై వెంటనే కేంద్రం స్పందించింది. ఆయనకు 1o1 సీఆర్పీఎఫ్ భద్రతను కల్పిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. నిఘా వర్గాల ద్వారా తమకు అందిన సమాచారం మేరకు నారాయణ రెడ్డికి 1o1 సీఆర్పీఎఫ్ భద్రతను కల్పిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ విముక్తి పోరాటం నేపథ్యంలో దర్శకుడు యాటా సత్యనారాయణ రజాకార్ చిత్రాన్ని తెరకెక్కించారు. నిజాం కాలంలో హైదరాబాద్ లో జరిగిన దారుణ ఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని దర్శకుడు తెరకెక్కించాడు.ఈ సినిమాలో ప్రముఖ యాంకర్ అనసూయ భరద్యాజ్ కీలక పాత్రలో పోషించారు. ఈమెతో పాటుగా బాబీ సింహా, వేదిక, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే, అనుష్యా త్రిపాఠి కీలక పాత్రలు పోషించారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఈ చిత్రం విడుదల కావాల్సి ఉండగా కొన్ని కారణాల దృష్ట్యా విడుదల కాలేకపోయింది. దీంతో ఈ సినిమాను మార్చి 15న ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. ఈ సినిమా విడుదలకు ముందే దీన్ని విడుదల ఆపాలని కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు.




# బీఆర్ఎస్‌లో ఉత్కంఠ



**మొదటిపేజీ తరువాయి**

భర్జన పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నల్గొండ కోసం కంచర్ల కృష్ణారెడ్డి, కడారు అంజయ్య యాదవ్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అయితే బీఆర్ఎస్ అధినేత మాత్రం కంచర్ల కృష్ణారెడ్డి వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇక భువనగిరిలోనూ అదే పరిస్థితి నెలకొంది. భువనగిరి కోసం మొదట మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పేరును బీఆర్ఎస్ పార్టీ దాదాపు ఖరారు చేసింది. కానీ పైళ్ల కాంగ్రెస్ వైపు చూస్తుండటంతో మరో అభ్యర్థి కోసం కేసీఆర్ కసరత్తు మొదలుపెట్టారు. ప్రస్తుతం భువనగిరి రేసులో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, దూదిమెట్ల బాలరాజు ఉన్నారు. మరోవైపు సికింద్రాబాద్ నుంచి తలసాని సాయికిరణ్ పోటీకి విముఖత చూపడంతో మరో అభ్యర్థి కోసం బీఆర్ఎస్ అన్వేషణ సాగిస్తోంది. సికింద్రాబాద్ కోసం పద్మారావు, దాసోజు శ్రావణ్, రావుల శ్రీధర్ రెడ్డి పేర్లను కేసీఆర్ పరిశీలిస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి పద్మారావును పోటీ చేసేందుకు బీఆర్ఎస్ ఒప్పిస్తున్నట్లు తెలుస్తోంది. అటు మెదక్ అభ్యర్థిపైనా పీటముడి ఇంకా వీడలేదు. మొదట మెదక్ కోసం ఎమ్మెల్సీ వెంకట్రాం రెడ్డి పేరును కేసీఆర్ పరిశీలించారని సమాచారం. వెంకట్రామిరెడ్డి పోటీకి ఆసక్తి చూపకపోవడంతో ఒంటేరు ప్రతాపరెడ్డి పేరును అధినేత పరిశీలిస్తున్నారు. అలాగే హైదరాబాదులో పోటీ నామ మాత్రమే కావడంతో మిగిలిన నాలుగు స్థానాలపైనే ఉత్కంఠ కొనసాగుతోంది. ఒకటి, రెండు రోజుల్లోనే పెండిరగ్ స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌లో ఉండే అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచార వ్యూహాలను రచిస్తున్నారు. ఇకపోతే మెదక్ సీటు మరింత ప్రతిష్టాత్మకం కావడంతో ఇక్కడ గెలుపు గుర్రాలపై ఆలోచన చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమానికి ముందు నుంచి బీఆర్ఎస్ ఇక్కడ గెలుస్తోంది. 2009లో టీఆర్ఎస్ నుంచి విజయశాంతి, 2014లో మెదక్ నుంచి కేసీఆర్ ఎంపీగా గెలిచారు. మళ్లీ ఉప ఎన్నికల్లోనూ, 2019 లోక్ సభ ఎన్నికల్లోనూ కొత్త ప్రభాకర్ రెడ్డి టీఆర్ఎస్ నుంచి ఎంపీగా గెలిచారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఒక్క మెదక్ తప్ప..మిగతా ఆరు స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. ఇక్కడ సిద్దిపేట నుంచి హరీశ్ రావు, గజ్వేల్ నుంచి కేసీఆర్, దుబ్బాక నుంచి కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిచారు. మెదక్ లో బీఆర్ఎస్ కు మంచి పట్టు ఉన్నా ప్రస్తుతం లోక్ సభకు పోటీ చేసేందుకు ఎవర్ని బరిలోకి దింపాలనేదానిపై అధిష్టానం తర్జన భర్జనలో పడిరది. మొత్తంగా మిగిలిన ఐదు స్థానాల్లో గులాబీ బాస్ ఎవర్ని బరిలోకి దింపుతారో అన్న ఉత్కంఠ కలుగుతోంది. ఇక నాగర్‌కర్నూలులో మాత్రం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ ఖాయమని అంటున్నారు.

# మల్కాజిగిరిలో గెలిస్తే సీఎం గెలిచినట్టే

**మొదటిపేజీ తరువాయి**

2,964 బూత్ లలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేశారని చెప్పారు. కేసీఆర్ పతనం 2019లో మల్కాజ్ గిరి నుంచే మొదలైందని అన్నారు. మల్కాజిగిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉండి స్కైవేల నిర్మాణానికి శంకుస్థాపన చేసునుకున్నామని చెప్పారు. వేట్టి పరిస్థితుల్లో మల్కాజిగిరి పార్లమెంట్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. తాను సీఎంగా ఉన్నానంటే.. ఆ గొప్పతనం మల్కాజిగిరి కార్యకర్తలదేనన్నారు. ఆనాడు కొందరు నాయకులు అమ్ముడుపోయినా.. కార్యకర్తలు భుజాలపై మోసి గెలిపించి తనను ఢిల్లీకి పంపించారని గుర్తు చేశారు. దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ స్థానం మల్కాజిగిరి. నాటి గెలుపు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగేలా చేసింది. కేసీఆర్ పతనం 2019లో మల్కాజిగిరి నుంచే మొదలైంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. 100 రోజులు పూర్తిగా పాలనపైనే దృష్టి పెట్టాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేశాం. మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన ప్రభుత్వానిది. మల్కాజిగిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉండి స్కైవేల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నాం. మెట్రో, ఎంఎంటీఎస్ రావాలన్నా.. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం కావాలన్నా.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతా తుపాను వచ్చినట్లు గెలిచినా.. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఆశించిన స్థాయిలో రాలేదు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం 4 స్థానాలు గెలిస్తే అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉండేది. అందుకే మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో ఇప్పుడు కాంగ్రెస్ జెండా ఎగరాలి. అప్పుడే మన ప్రాంతం అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనూ గెలవాలి. హోలీ పండగలోగా అధిష్ఠానం అభ్యర్థులను ప్రకటిస్తుంది. కష్టపడిన వారిని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత నాది. ఉదయం 7 గంటలకే నాయకులు బస్తీ బాట పట్టాల్సిందే. ప్రణాళికాబద్ధంగా ప్రచారం నిర్వహించుకోవాలి. మల్కాజిగిరి క్యాంపెయిన్ మోడల్ రాష్ట్రమంతా అనుసరించేలా చేయాలి. ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకం. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నిక అభ్యర్థిది కాదు..ముఖ్యమంత్రిది. నా బలం.. నా బలగం మీరే‘ అని సీఎం వివరించారు. ఈ ఎన్నికల్లో కష్టపడిన వారిని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత తనదని సీఎం భరోసా ఇచ్చారు. నాయకులు కార్యకర్తలే తన బలం.. బలగమని, ప్రణాళికాబద్ధంగా ప్రచారం చేయాలని సూచించారు. ఉదయం 7 గంటలకే బస్తీ బాట పట్టాలని అన్నారు. మల్కాజ్ గిరి మోడల్ క్యాంపెయిన్ రాష్ట్రమంతా అనుసరించేలా ఉండాలన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానంతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలోనూ గెలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మధుయాష్కి గౌడ్, మైనంపల్లి హన్మంతరావు, సునీతా మహేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఖాతాల స్తంభన ఓ కుట్ర

**మొదటిపేజీ తరువాయి**

అప్రజాస్వామిక విధానాలను అవలంబిస్తోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తమ పార్టీకే కాదని మొత్తం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమన్నారు. ప్రజలు పార్టీ కోసం ఇచ్చిన విరాళాలను వాడుకోకుండా చేయడం అప్రజాస్వామికమన్నారు. ఎన్నికల వేళ ప్రచారం కోసం ప్రకటనలు ఇవ్వలేకపోతున్నాం. మా నేతలను ఎక్కడికీ పంపించలేకపోతున్నాం. విమాన ప్రయాణాలు పక్కనబెట్టండి.. కనీసం రైలు టికెట్లు కొనడానికీ మా వద్ద డబ్బుల్లేవ్ అని రాహుల్ గాంధీ తెలిపారు. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ ఖాతాలను ఫ్రీజ్ చేయడం కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమని ఆయన దుయ్యబట్టారు. ఈ రోజు దేశంలో ప్రజాస్వామ్యం అనేదే లేకుండా పోయింది. అది అబద్ధంగా మారింది. దేశంలో 20శాతం ఓటర్లు మాకు మద్దతుగా ఉన్నారు. కానీ మేం రెండు రూపాయలు కూడా చెల్లించలేక పోతున్నాం. ఎన్నికల్లో పోరాడకుండా మా సామర్థ్యాన్ని అడ్డుకుంటున్నారు. దీనిపై ఈసీకి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని కేంద్రంపై రాహుల్ మండిపడ్డారు. దేశంలో ప్రజాస్వామ్యమే లేదన్నారు. బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేస్తే ఎన్నికల్లో ఎలా పోటీ చేయగలమన్నారు. ఎవరిదైనా బ్యాక్ అకౌంట్ మూసివేసినా, ఏటీఎం కార్డు పని చేయకుండా చేస్తే జీవించగలరా.. ప్రస్తుతం తాము ఎన్నికల్లో ప్రచారం చేసే పరిస్థితి లేకుండా బీజేపీ కుట్రకు పాల్పడిరదన్నారు. ఎన్నికలకు 2 నెలల ముందు ఇలా చేయడం వల్ల కాంగ్రెస్‌ను ఎన్నికల్లో పోటీ చేయనివ్వకూడదనేదే బీజేపీ ఉద్దేశంగా కనిపిస్తోందని రాహుల్ ఆరోపించారు. అంతకు ముందు సోనియా గాంధీ మాట్లాడుతూ ప్రధానిపై విమర్శలు గుప్పించారు. మా బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను బలవంతంగా లాగేసుకుంటున్నారు. కాంగ్రెస్‌ను ఆర్థికంగా దెబ్బతీసేందుకు ప్రధాని మోదీ వ్యవస్థీకృతంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఓవైపు ఎన్నికల బాండ్ల వ్యవహారం.. మరోవైపు దేశంలోని ప్రధాన ప్రతిపక్షం ఆర్థిక లావాదేవీలపై దాడి జరుగుతోంది. ఇన్ని సవాళ్ల నడుమ ఎన్నికల్లో మేం సమర్థంగా ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం అని ఆమె అన్నారు. ఎలక్టోరల్ బాండ్లు తీవ్రమైన అంశమని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తెలిపారు. కేంద్రం తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని, కాంగ్రెస్‌ను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టే కుట్ర కనిపిస్తోందని, కేంద్రం తీరు సరిగా లేదని, కాంగ్రెస్ అకౌంట్లపై ఫ్రీజ్ తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను బలహీనపరిచే కుట్ర చేస్తున్నారని, కాంగ్రెస్ అకౌంట్లపై ముప్పేట దాడి జరుగుతోందని, అకౌంట్లను ఫ్రీజ్ చేయడమనేది దారుణమైన విషయమని సోనియా గాంధీ మండిపడ్డారు. నిధుల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని సోనియా ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి వచ్చిన ఎలక్టోరల్ బాండ్లపై దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ డిమాండ్ చేశారు. ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా బీజేపీకి 56 శాతం నిధులు వస్తే.. కాంగ్రెస్‌కు 11 శాతం ఫండ్స్ మాత్రమే వచ్చాయన్నారు. అధికార పక్షం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని.. దేశ చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదని మండిపడ్డారు. ఎలక్టోరల్ బాండ్ల విషయంలో జరుగుతున్న పరిణామాలు అసాధారణమైనవని, అప్రజాస్వామికమైనవని సోనియా అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ను ఆర్థికంగా ఇబ్బంది పెట్టే కుట్ర జరుగుతుందని సోనియా గాంధీ ఆరోపించారు. కేంద్రం తీరు సరిగ్గా లేదన్న ఆమె.. కాంగ్రెస్ అకౌంట్లపై ఫ్రీజ్ తొలిగించాలని కోరారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల పక్రియ పారదర్శకంగా జరగాలంటే తమ బ్యాంకు ఖాతాలను అన్‌ఫ్రీజ్ చేయాలని కోరారు. అభ్యర్థులకు ఇచ్చేందుకు డబ్బు లేదన్నారు. ప్రజాస్వామ్య విలువలు, ఆదర్శాలకు భారత్ పేరు గాంచిందని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన విషయం ప్రజలకు తెలిసిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిష్పక్షపాతమైన ఎన్నికలు తప్పనిసరన్నారు. కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత అజయ్ మాకెన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం తాము ప్రచారం చేసుకోలేకపోతున్నామన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే ప్రజలకు తమకు మద్దతు ఇవ్వాలని అజయ్ మాకెన్ కోరారు. బీజేపీతో సహా ఏ రాజకీయ పార్టీ ఆదాయపు పన్ను చెల్లించనప్పటికీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 బ్యాంకు ఖాతాలను ఎందుకు ఫ్రీజ్ చేశారని ఆయన ప్రశ్నించారు.

## ఉక్రెయిన్ రాజధానిపై రష్యా మిస్సైల్ దాడులు

**మొదటిపేజీ తరువాయి**

బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులతో నగరాన్ని లక్ష్యంగా చేసుకున్న మొదటి భారీ దాడి అని దాని సైనిక పరిపాలన అధిపతి సెర్హి పాప్కో తెలిపారు. “44 రోజుల విరామం తర్వాత, శత్రువు కివ్‌పై మరో క్షిపణి దాడిని ప్రారంభించింది,” అని పేర్కొన్నారు. నగరవ్యాప్తంగా కనీసం 13 మంది గాయపడ్డారని కివ్ మేయర్ విటాలి క్లిట్ష్కో తెలిపారు. ఉక్రెయిన్ వైమానిక రక్షణ రాజధానిని లక్ష్యంగా చేసుకున్న 31 రష్యన్ క్షిపణులను కూల్చివేసినట్లు వైమానిక దళ కమాండర్ చెప్పారు. రష్యా సైన్యం వ్యూహాత్మక బాంబర్లను ఉపయోగించిందని, పొరుగు ప్రాంతాలలో సంక్లిష్టమైన విన్యాసాలను అనుసరిస్తూ తన భూభాగం నుండి కొన్ని క్షిపణులను ప్రయోగించిందని, క్షిపణులు వివిధ దిశల నుండి నగరాన్ని లక్ష్యంగా చేసుకున్నాయని పాప్కో చెప్పారు. దాదాపు మూడు గంటల పాటు ఎయిర్ అలర్ట్‌లు కొనసాగాయి. క్షిపణి శిథిలాలు అనేక నివాస భవనాలు, పారిశ్రామిక ప్రదేశాలు, కిండర్ గార్టెన్‌లను తాకినట్లు క్లిట్ష్కో చెప్పారు. సెంట్రల్ డిస్ట్రిక్ట్ షెవ్‌చెంకివ్స్కీలోని బహుళ అంతస్తుల భవనంలోని అపార్ట్‌మెంట్‌లలో ఒకదానిలో మంటలు చెలరేగడంతో నివాసితులు ఖాళీ చేశారు. ఈ దాడిలో సమీపంలోని పలు ఇళ్లలో అద్దాలు పగిలిపోయి, ప్రైవేట్ కార్లు తగలబడిపోయాయని పాప్కో తెలిపారు.కివ్‌కు సహాయం చేయడానికి “రాజకీయ సంకల్పం” చూపించాలని ఉక్రేనియన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కి పాశ్చాత్య దేశాలకు పిలుపునిచ్చారు.

## ఇండియాలో వేగంగా తగ్గిన సంతానోత్పత్తి

న్యూఢిల్లీ:
ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో సంతానోత్పత్తి రేటు(ఫర్టిలిటీ రేట్) పడిపోతోంది. ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. చైనా, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలు తక్కువ సంతానోత్పత్తి రేటును ఎదుర్కొంటున్నాయి. ఇదిలా ఉంటే ఇండియాలో కూడా సంతానోత్పత్తి రేటు 1950లో దాదాపుగా 6.2 శాతంగా ఉంటే 2021 నాటికి 2కి పడిపోయినట్లు ది లాన్సెట్ అధ్యయనం తెలిపింది. టోటల్ ఫెర్టిలిటీ రేట్(%ుఖీR%) 1950లో ఒక మహిళకు 4.8 కంటే ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉంది. 2021లో ఒక్కో మహిళ 2.2 పిల్లలను మాత్రమే కలిగి ఉంది. ఈ గణాంకాలు 2050, 2100 నాటికి 1.8, 1.6 శాతానికి తగ్గుతాయని అంచనా వేయబడిరది. 2021లో ప్రపంచవ్యాప్తంగా 12.9 కోట్ల పిల్లలు జన్మించారు, 1950లో దాదాపుగా 9.3 కోట్ల నుంచి 2016లో 14.2 కోట్ల పిల్లల జననాలకు తగ్గింది. భారతదేశంలో 1950లో 1.6 కోట్ల కంటే ఎక్కువ సజీవ జననాలు జరిగాయి, 2021లో ఇది 2.2 కోట్ల పిల్లల జననాలు జరిగాయి. 2050 నాటికి ఇది 1.3 కోట్లకు చేరే అవకాశం ఉంది. ప్రస్తుతం చాలా దేశాలు సంతానోత్పత్తి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. అయితే, తక్కువ-ఆదాయ దేశాల్లో మాత్రం ఇప్పటికీ సంతానోత్పత్తి రేటు అధికంగానే ఉంది. ఈ దేశాలు 21 శతాబ్ధంలో కూడా అధిక ఫెర్టిలిటీ సమస్యలను ఎదుర్కొంటోందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా పశ్చిమ, తూర్పు సబ్ సహారా ఆఫ్రికాలోని కొన్ని దేశాలు ఇది ఎక్కువగా ఉంది. 2021 నుంచి 2100 వరకు ప్రపంచ సజీవ జననాల్లో తక్కువ ఆదాయ దేశాల వాటా 18 శాతం నుంచి 35 శాతానికి రెట్టింపు అవుతుందని, కొన్ని పేద దేశాల్లో ఎక్కువ మంది పిల్లలు పుడుతారని పరిశోధకులు అంచానా వేశారు. మారుతున్న వాతావరణ మార్పులు, అధిక సంతానోత్పత్తి తక్కువ ఆదాయ దేశాలు తరుచుగా వరదలు, కరువులు కారణంగా ఆహారం నీరు కొరత ఎదుర్కొంటుందని హీట్ రిలేటెడ్ వ్యాధులు, మరణాలు పెరుగుతాయని నివేదిక చెప్పింది. సంతానోత్పత్తి అనేది ఆర్థిక వ్యవస్థలు, భౌగోళిక రాజకీయాలు, ఆహార భద్రత, ఆరోగ్యం, పర్యావరణం ఇలా పలు అంశాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని చెప్పింది. ముఖ్యంగా మధ్య- ఉన్నత ఆదాయ దేశాలకు, తక్కువ ఆదాయ దేశాల మధ్య స్పష్టమైన జనాభా విభజనను చూపిస్తుందని నివేదిక పేర్కొంది. వృద్ధాప్య జనాభా సవాళ్లను పరిష్కరించడానికి ప్రభుత్వాలు నిధులను, ఇతర మార్గాలను గుర్తింకపోతే, ఇది జాతీయ ఆరోగ్య బీమా, సామాజిక భద్రత కార్యక్రమాలు, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలపై ఎక్కువ ఒత్తిడి తెస్తుందని నివేదిక హెచ్చరించింది. ప్రపంచ జనాభా నిరంతర క్షీణత వనరులు, కర్బణ ఉద్గారాలపై ఒత్తిడిని తగ్గించడంతో పాటు పర్యావరణ పురోగతికి అవకాశాలు అందించవచ్చు. ఇక తక్కువ ఆదాయదేశాల్లో సంతానోత్పత్తిని తగ్గించడానికి గర్భనిరోధక వెసులుబాటు, విద్య వంటివి సహాయపడుతాయని పరిశోధకులు అంచనా వేశారు. పాపులేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (%ూఖీI%) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పూనమ్ ముత్రెజా మాట్లాడుతూ.. ఈ పరిశోధన ఇండియాకు తీవ్ర చిక్కులను కలిగి ఉందని, వృద్ధాప్య జనాభా, శ్రామిక శక్తి కొరత వంటి సవాళ్లను ప్రేరేపించవచ్చని హెచ్చరించారు. ఈ సవాళ్లకు భారత్ ఇప్పుడు కొన్ని దశాబ్ధాల దూరంగా ఉన్నప్పటికీ.. ఇప్పటి నుంచే సమగ్రమైన విధానంతో మనం పనిచేయాలని సూచించారు.

# ఇసిల నియామకంలో స్టే ఇవ్వలేం

**మొదటిపేజీ తరువాయి**

దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక తీర్పు వెలువరించింది. చట్టంపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ దశలో నిలిపివేస్తే అది తీవ్ర గందరగోళానికి దారితీస్తుందని ధర్మాసనం అభిప్రాయపడిరది. ఈ సందర్భంగా ఇటీవల ఈసీలుగా బాధ్యతలు చేపట్టిన మాజీ ఐఏఎస్ అధికారులు జ్ఞానేశ్ కుమార్, సుఖ్బీర్ సింగ్ నియామకాలను కూడా ధర్మాసనం ప్రస్తావించింది. కొత్తగా నియమితులైన వారిపై ఎలాంటి ఆరోపణలు లేవని పేర్కొంది. ఎన్నికల సంఘం స్వతంత్ర సంస్థ. అది పాలనాయంత్రాంగం కింద పనిచేస్తుందని చెప్పకూడదు. ఈసీల నియామకాల కోసం కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టం తప్పు అని భావించలేం. ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. ఈ సమయంలో సమతుల్యత పాటించాల్సిన అవసరం చాలా ముఖ్యం‘ అని ధర్మాసనం అభిప్రాయపడిరది. 2023 చట్టం రూపొందించక ముందు ఎన్నికల కమిషనర్ల నియామక తాత్కాలిక కమిటీలో ప్రధాని, సీజేఐ, లోక్‌సభలో విపక్షనేత సభ్యులుగా ఉన్నారు. కొత్త చట్టం ప్రకారం ఏర్పడిన కమిటీలో సీజేఐ స్థానంలో కేంద్రమంత్రికి చోటు కల్పించారు. దీన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై కేంద్రం బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది. కొత్త చట్టంలో సీజేఐకు చోటు కల్పించకపోవడాన్ని సమర్థించుకుంది. కమిటీలో న్యాయ సభ్యుడు ఉంటేనే ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరిస్తుందన్న వాదన సరికాదని తెలిపింది. ఇదిలావుంటే భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యుడిగా లేని ఎంపిక కమిటీ నూతన ఎన్నికల కమిషనర్లను నియమించడం సరైందేనని సుప్రీంకోర్టులో కేంద్రం పేర్కొంది. 2023 చట్టంలో సీజేఐకు చోటు కల్పించకపోవడాన్ని సమర్థించుకుంది. కమిటీలో న్యాయ సభ్యుడు ఉంటేనే ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరిస్తుందన్న వాదన సరికాదని తెలిపింది. ఈ మేరకు న్యాయమంత్రిత్వశాఖ సర్వోన్నత న్యాయస్థానంలో ప్రమాణపత్రం దాఖలు చేసింది. 2023 చట్టం ప్రకారం హడావుడిగా కొత్త ఈసీల నియామకం జరిపామన్నది సరికాదని స్పష్టం చేసింది. ఎంపిక కమిటీలో న్యాయసభ్యుడు ఉంటేనే ఎన్నికల సంఘం లేదా ఏ సంస్థ అయినా స్వతంత్రంగా ఉంటుందనుకోవడం అపోహ అని పేర్కొంది. పూర్తి కార్యనిర్వాహక విచక్షణతో నియమించిన కాలంలోనూ ఎన్నికల కమిషనర్లు తటస్థంగా, ప్రభావవంతంగా విధులు నిర్వహించారు. ఒక ఉన్నత రాజ్యాంగ కార్యాలయంగా ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు రాజ్యాంగంలోనే రక్షణ ఉంది. అది ఆయనకు నిష్పక్షపాతంగా పనిచేసే అవకాశం కల్పిస్తుందని తెలిపింది. ఈసీల ఎంపిక కోసం రూపొందించిన జాబితాను విపక్షాలతో పంచుకోలేదన్న ఆరోపణలను మంత్రిత్వశాఖ కొట్టిపారేసింది. ఈ నెల 13నే లోక్‌సభలో విపక్షనేత అధీర్ రంజన్ చౌధరీకి జాబితాను సమర్పించామని తెలిపింది. అందులోంచే నూతన ఈసీల నియామకం జరిగిందన్న విషయాన్ని గుర్తుచేసింది. ఇటీవల ఖాళీ అయిన రెండు ఎన్నికల కమిషనర్ల పదవులను మాజీ ఐఏఎస్ అధికారులు జ్ఞానేశ్ కుమార్, సుఖ్బీర్ సింగ్‌లతో 2023 చట్టం ప్రకారం ఏర్పాటైన కొత్త కమిటీ భర్తీ చేసిన సంగతి తెలిసిందే. ప్రధాన ఎన్నికల కమిషనర్,



ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకాలు ` సర్వీసు షరతులు, పదవీకాలం చట్టం`2023ను ప్రజాస్వామ్యయుతంగా, అందరినీ కలుపుకొనేలా రూపొందించామని పిటిషన్‌లో న్యాయమంత్రిత్వశాఖ తెలిపింది. 2023 చట్టం రూపొందకముందు ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో ప్రధాని, సీజేఐ, విపక్షనేత సభ్యులుగా ఉన్నారు. కొత్త చట్టం ప్రకారం ఏర్పడిన కమిటీలో సీజేఐ స్థానంలో కేంద్రమంత్రికి చోటు కల్పించారు. దీన్ని కాంగ్రెస్ నేత జయా ఠాకుర్‌తో పాటు ప్రజాస్వామ్య సంస్కరణ సంఘం (ఏడీఆర్) సవాల్ చేసింది.

# డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పై నెగ్గిన అవిశ్వాసం

- డిసిసిబి చైర్మన్ రాజీనామాను ఆమోదించని డిసిఒ
- ఓటింగ్‌లో నెగ్గిన అవిశ్వాస తీర్మానం
- ఇంచార్జి చైర్మన్ గా కుంట రమేష్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 21 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ పదవిని పోచారం భాస్కర్ రెడ్డి కోల్పోయారు. గురువారం పాలకవర్గం పెట్టిన అవిశ్వాస తీర్మాన సమావేశంలో పోచారం భాస్కర్ రెడ్డి కీ వ్యతిరేకంగా మెజార్టీ సభ్యులు ఓటింగ్ లో పాల్గొనడంతో ఆయన పదవిచ్చుతులయ్యారు. నిజామాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పై పాలకవర్గ సభ్యులు అవిశ్వాస తీర్మానానికి డిసిఒకు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. గురువారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ కోసం సమావేశం నిర్వహించారు. అయితే మెజార్టీ సభ్యులు తనకు వ్యతిరేకంగా ఉండడంతో డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి బుధవారం తన పదవికి రాజీనామా చేశారు. సంబంధిత లేఖను సహకార శాఖ కమిషనర్ కు పంపించారు. అయితే పోచారం భాస్కర్ రెడ్డి రాజీనామాలు కమిషనర్ ఆమోదించలేదు. సంబంధిత చైర్మన్ నేరుగా తన రాజీనామా లేఖను ఇవ్వకపోవడంతో రాజీనామాలు ఆమోదించలేదని జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఉదయం జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో భాస్కర్ రెడ్డి పై అవిశ్వాస తీర్మానం సమావేశం నిర్వహించారు. దానికి డిసిసిబి వైస్ చైర్మన్ కుంట రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో మెజారిటీ సభ్యులందరూ క్యాంపు నుంచి నేరుగా సమావేశ మందిరానికి హాజరయ్యారు. 21 మంది పాలకవర్గ సభ్యులగాను 17 మంది హాజరయ్యారు. అందులో 16 మంది పోచారం భాస్కర్ రెడ్డి పై వ్యతిరేకంగా చేతులెత్తి అవిశ్వాసానికి మద్దతు తెలిపారు. దానితో డిసిఒ శ్రీనివాస్ పోచారం భాస్కర్ రెడ్డి పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గిందని ప్రకటించారు. సహకార చట్టాలను అనుసరించి చైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో ఖాళీగా ఉన్న చైర్మన్ స్థానంలో ప్రస్తుతం వైస్ చైర్మన్ గా ఉన్న కుంట రమేష్ రెడ్డిని ఇన్చార్జిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో కొత్త డిసిసిబి చైర్మన్ ఎంపిక విషయంపై సహకార శాఖ నిర్ణయం తీసుకుంటుందని అధికారులు ప్రకటించారు. అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో నాలుగు సంవత్సరాలు పదవి బాధ్యతలు నిర్వహించిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి తనయుడు పోచారం భాస్కర్ రెడ్డికి గద్దె దిగారు. పోచారం భాస్కర్ రెడ్డి పై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఎదుట రమేష్ రెడ్డి అనుచరులు సంబరాలు నిర్వహించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | Union Bank of India
హైకోర్ట్ బ్రాంచ్
హైదరాబాద్

(రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైకోర్ట్ బ్రాంచ్** (డోర్ నెం. 21-1-978 నుండి 982, పిఓ బాక్స్ నెం. 616, రికాబ్‌గంజ్, హైకోర్ట్, హైదరాబాద్, తెలంగాణ-500002) వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 26.12.2023** ప్రకారము ఋణగ్రహీతైన **శ్రీమతి తస్నీరు సుమిత్ర, శ్రీ తస్నీరు శ్రీనివాస్ బాబు, శ్రీమతి తస్నీరు సుమిత్ర మరణించిన ఆస్తి ప్రతినిధిగా శ్రీ తస్నీరు శ్రీనివాస్ బాబు, శ్రీ తస్నీరు వినోద్, శ్రీమతి తస్నీరు భవాని** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 54,25,277.83 (రూపాయలు యాభై నాలుగు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల డెబ్బై ఏడు మరియు పైసలు ఎనభై మూడు మాత్రమే)**ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు ఋణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **20 మార్చి, 2024న** స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 54,25,277.83** మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు ఋణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా ఋణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, జంగంమెట్, ఫలక్‌నూమా వద్ద ఉన్న 140.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 117.04 చ॥మీ॥ల విస్తీర్ణము గల మున్సిపల్ నెం. 18-2-115/2 గల ఆస్తిలోని నివాస గృహములోని భాగము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** లేన్, **దక్షిణం:** పొరుగువారి ఇల్లు, **తూర్పు:** రోడ్డు, **పడమర:** ఇంటి నెం. 18-2-115/2 యొక్క గృహములోని భాగము.

**తేది: 20.03.2024,** **సం/- అధీకృత అధికారి,**
**ప్రదేశం: హైదరాబాద్,** **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

# అంతర్గత రహదారులపై అడ్డుగోడల తొలగింత!

## కాగజ్ నగర్‌లో ఉద్రిక్తత!



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(నినాదం న్యూస్):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్నగర్ పట్టణంలో గురువారం రోజున సిరిపూర్ పేపర్ మిల్లు యాజమాన్యం నిర్మించిన అంతర్గత రహదారులపై అడ్డుగోడలను స్థానికులు బద్దలు కొట్టారు.కాగజ్నగర్ పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగజ్నగర్ పట్టణం సిర్పూర్ పేపర్ మిల్లు ఉద్యోగుల అధికారుల నివాస గృహాలు పట్టణం మధ్యలో ఉన్నాయి పేపర్ మిల్లు క్వాటర్సుల ను ఆనుకొని పట్టణం అభివృద్ధి చెందింది.పేపర్ మిల్లు క్వార్టర్స్ ను ఆనుకొని వ్యాపార, వాణిజ్య సముదాయాలు ఏర్పడినాయి.వీటికి ఎస్పీఎం క్వార్టర్లను ఆనుకొని ఉన్నటువంటి కాలనీలకు అంతర్గత రహదారులు క్వాటర్లు మధ్య నుండి ఉండేటివి.గత కొంతకాలం క్రితం పేపర్ మిల్లు లాకౌట్ అవడంతో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పలు పలుదపాలు చర్చలు జరిపి ఆర్థికపరమైన రాయితులు కల్పించి జె.కె. పేపర్ మిల్లు యాజమాన్యానికి సిర్పూర్ పేపర్ మిల్లును అప్పగించారు.సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం చేతులు మారగానే పేపర్ మిల్లు నివాసల మధ్యనుండి పట్టణానికి ఉన్నటువంటి అంతర్గత రహదారులపై అడ్డంగా గోడలు నిర్మించింది. ఈ అడ్డుగోడల నిర్మాణం వలన స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారు. అడ్డు గోడలను తొలగించి పూర్వం ఉన్న విధంగానే కొనసాగించాలని స్థానికులు కోరిన జెకె యజమాన్యం స్పందించడం లేదు.ఈ విషయం పట్ల పేపర్ మిల్లు యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యం చేయడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో స్థానికులు అధికార పక్షాన్ని,ప్రతిపక్ష నాయకులను ఆశ్రయించారు. నాయకులు, జెకె పేపర్ మిల్లు యాజమాన్యం అంతర్గత రహదారులపైఏర్పాటుచేసిన అడ్డంకులను తొలగించాలని కోరారు.దీనికి యాజమాన్యం ససేమీర అంటూ న్యాయస్థానాలను ఆశ్రయించింది.స్థానిక బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు రెండు రోజుల క్రితం మున్సిపల్ సిబ్బందితో కలిసి అడ్డుగోడలను తొలగించారు.వెంటనే జెకె పేపర్ మిల్లు యాజమాన్యం కూల్చిన అడ్డుగోడల వద్ద రేకులతో ఇనుప పైపులతో తిరిగి అంతర్గత అర్హదారులను మూసివేయడం జరిగింది.ఈ నేపథ్యంలో గురువారం రోజున అధికార ప్రతిపక్ష ప్రజాసంఘాలు స్థానికులు కలిసి మున్సిపల్ అధికారులకు కలిసి అడ్డుగా వేసినటువంటి కంచెలను తొలగించాలని వినతిపత్రం అందజేశారు. స్థానికుల డిమాండ్ మేరకు కంచెలను తొలగించాలని జెకె పేపర్ మిల్ యాజమాన్యం కు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ రహదారులు గత 50 సంవత్సరాలుగా ఉన్నాయని, వాటిని అదేవిధంగా కొనసాగించాలని అడ్డుగోడలను కంచెలను తొలగించాలని మున్సిపల్ అధికారులు జె.కే. యజమాన్యం తెలిపారు.పేపర్ బిల్లు యాజమాన్యం అడ్డుగోడలను కంచెలను తొలగించకపోవడంతో గురువారం రోజున స్థానికులు ఈ విషయంపై తాడోపేడో తెలుసుకోవడానికి ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ ధర్నా కార్యక్రమానికి అధికార ప్రతిపక్ష ప్రజాసంఘాలు స్థానికులు కలిసి రావాలని వారు కోరారు.ఈ సందర్భంగా అన్ని వర్గలను పిలిచి సమావేశం ఏర్పాటు చేశారు.అన్ని వర్గాల ప్రజలు ఈ విషయంలో ఏకతాటిపైకి వచ్చి అడ్డుగోడల్ని తొలగించాలని తీర్మానించినారు. అడుగోడలని కంచెలను తొలగించడానికి సంఘటన స్థలానికి పెద్ద ఎత్తున జనాలు గుమి గుడడంతో ఇవ్వడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడినాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిస్థితులను సమీక్షించారు.పోలీసులు భారి స్థాయిలో మోహరించారు. ఈ ధర్నా కార్యక్రమానికి జెడ్పి ఇన్చార్జి చైర్మన్ కోనేరు కృష్ణారావు ధర్నా వద్దకు రాగానే తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికులతో కలసి జెడ్పి ఇన్చార్జి చైర్మన్, మున్సిపల్ సిబ్బంది జెసిబిల సహాయంతో అంతర్గత రోడ్లపై అడ్డంగా ఉన్నటువంటి వాటిని తొలగించారు.ఈ సందర్భంగా సిర్పూర్ పేపర్ మిల్లు వచ్చిన లారీలను అడ్డుకొని కొంతమంది వ్యక్తులు అద్దాలను పగలగొట్టారు. పోలీసులు యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారని కోనేరు కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఈ గొడవలు ఎటు దారి తీస్తుయోనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## అక్రమార్కుల ఆట కట్టిస్తున్న
# అంతర్గాం ఎస్ఐ

**ఎస్సై బి వెంకట స్వామి – అక్రమ దందాలు ఏమి జరిగినా సహించేది లేదు – రెవెన్యూ, మైనింగ్, అధికారులతో కలిసి ఇసుక డప్పుల పై మెరుపు దాడి**



**గోదావరిఖని మార్చి 21 (నినాదం న్యూస్):** పెద్దపెల్లి జిల్లా రామగుండం మండలం లింగాపూర్ గ్రామం లో అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. వెంకటస్వామికి వచ్చిన విశ్వసనీయ సమాచారం తో రంగంలోకి దిగిన ఎస్ ఐ, ఎంఆర్ఓ , రెవెన్యూ మండల పరిశీలక అధికారులు నారెండ్ల రాజేందర్ రెడ్డి, మైనింగ్ అధికారులతో సంయుక్తంగా ఇసుక నిల్వలు చేసిన లింగాపూర్ గ్రామం నుండి ఓసిపి 4 కి వెళ్లే దారిపక్కల గల ముల్ల పొదల్లో, లింగాపూర్ ఎస్ సి కాలని సరిహద్దు ప్రాంతాల్లోనీ ప్రదేశాలకు వెళ్లి 420 క్యూబిక్ మీటర్ల ఇసుక, దాదాపు 140 ట్రాక్టర్ల వరకు ఉన్న అక్రమ ఇసుకను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటస్వామి మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే అక్రమార్కులను వదిలిపెట్టమని ఆయన అన్నారు.అక్రమార్కుల గుండెల్లో హడల్. రామగుండం పోలిస్ స్టేషన్ నుండి బదిలీపై అంతర్గాం పోలిస్ స్టేషన్ కి వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. వెంకటస్వామి అతి తక్కువ సమయంలోనే అక్రమార్కుల గుండెల్లో సింహ స్వప్నంలా మారా రు. బదిలీ పై వచ్చిన వెంటనే సమర్థవంతంగా గొలివాడ సమ్మక్క–సారలమ్మ జాతరకు పటిష్ట బందోబస్తు ,భద్రత నిర్వహించి పై అధికరులచే ప్రశంశలు పొందారు ఎస్ఐ వెంకటస్వామి.ఐఓసిఎల్ డిపో లో అక్రమంగా రైల్ ట్యాంకుల నుండి మోటార్ లతో డీజిల్ పెట్రోల్ ను తరలిస్తున్న అతిపెద్ద దందా చేస్తున్న అక్రమార్కులను ఆట కట్టించి ఒక్కసారిగా అందరి దృష్టి తన వైపు తిప్పుకున్నారు.అంతర్గాం కి వచ్చిన 2 నెలల్లోనే తన మార్క్ ను చూపించారు.ఇప్పుడు మరోసారి అతిపెద్ద బారి ఇసుక డంపులను చాకచక్యంగా స్వాధీనపరచుకొని మరో మారు వార్తల్లో నిలిచారు. దీనితో అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి అందరి తలలో నాలుకలా మారారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వెంకటస్వామి, పోలీస్ సిబ్బంది అర్కల రాజేందర్,రెవెన్యూ మండల పరిశీలక అధికారులు నారెండ్ల రాజేందర్ రెడ్డి, మైనింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చాలీచాలని జీతం...వేతనాలు చెల్లించండి



**నూతనకల్ మార్చ్ 21 నినాదం న్యూస్:** మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికుల ఐదు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని ఐఎఫ్టియు ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో చిల్పకుంట్ల గ్రామం వాటర్ ప్లాంట్ ముందు ధర్నా చేశారు.ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న పంపు ఆపరేటర్స్,లైన్మెన్, ఫిట్టర్, ఎలక్ట్రిషన్, స్వీపర్,ల్యాబ్ కార్మికులకు ఐదు నెలల వేతనాలు అందకపోవడంతో వారి కుటుంబాలు అల్లాడుతున్నాయి ప్రతి నెల సకాలంలో జీతాలు అందక వారి కుటుంబాలు రోడ్ల మీద పడే పరిస్థితి ఉందని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వెంటనే బకాయిలు వేతనాలు చెల్లించాలని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోయిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించకుంటే పోరాటం సిద్ధమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వర్కర్ల యూనియన్ ఉపాధ్యక్షుడు ఉప్పలయ్య, నాగరాజు, హరికృష్ణ, రామకృష్ణ ,శేఖర్ ,రాము, సైదులు, ఉపేందర్, మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వేణుగోపాల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

**– సుదర్శన హోమంలో పాల్గొన్న భక్తులు**

**సుల్తానాబాద్, మార్చి 21 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభ వంగా కొనసాగుతున్నాయి.రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారి కల్యాణో త్సవం వైభ వంగా కన్నుల పండుగగా జరిగింది పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు, మున్సిపల్ చైర్పర్స న్ గాజుల లక్ష్మి రాజ మల్లు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దేవాలయ కమిటీ వారు ఎమ్మెల్యేలకు పూర్ణ కుంభ స్వాగతం పలికి అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు.కళ్యాణ తంతులో భాగంగా మాలమర్చినినృత్యానికి పలువురు దంపతులు చేసిన అభినయం అందరిని ఆకట్టుకుంది, గురువారం ఉదయం ఆలయ ఆవరణలోని యాగ శాలలో సుదర్శన హోమం నిర్వహిం చారు. అనంతరం కూర్చో విగ్రహాలతో భక్తులు ఆలయ మాడవీధుల గుండా ఊరేగిం చారు ఆలయంలో అవిగ్రహాలతో ప్రముఖులు నృత్యాలు చేశారు అనంతరం భక్తులకు తీర్థప్ర సాదాలు అందజేశారు. శుక్రవారం చక్రస్నానం పు ష్పయాగం కార్యక్రమం అనంతరం భక్తులకు అ న్నదానం కూడా చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పల్లా మురళి,వికాస త రంగిణి బాధ్యులు సాదుల సుగుణాకర్ సునీత స్వరూప, మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్ అర్చకులు పాల్గొన్నారు.





## 500 రోజుల వరకు నిత్య అల్పాహార వితరణ నిర్వహించడం
# డైమండ్ శ్రీనివాస్ సేవలు అభినందనీయం

**ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు సన్మానం - లయన్స్ క్లబ్ సేవలు నిరంతరం కొనసాగించాలి**



**మిర్యాలగూడ,మార్చి 21(నినాదం న్యూస్):** మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగుల వెంట వచ్చే సహాయకులకు లయన్స్ క్లబ్ డిస్టిక్ జాయింట్ సెక్రటరీ మీల్స్ ఆన్ విల్స్ ప్రోగ్రాం చైర్మన్ మాశెట్టి శ్రీనివాస్ డైమండ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య ఉచిత ఆల్పహార వితరణ కార్యక్రమం గురువారం నాటికి 500 వ రోజుకు చేరుకుంది. లయన్స్ క్లబ్ మిర్యాలగూడ లయన్ వందనపు ప్రతాప్ పుట్టినరోజు సందర్భంగా మాజీ అధ్యక్షులు దాతృత్వం వహించడం జరిగింది సుమారు 300 మందికి అల్పాహారం వితరణ చేయడం జరిగింది ముఖ్య అతిథులు లయన్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ తీగల మోహన్ రావు డిస్టిక్ గవర్నర్ శివప్రసాద్, మీల్స్ ఆన్ వీల్స్ మేనేజింగ్ డైరెక్టర్, కోఆర్డినేటర్ రాధాకృష్ణ, మాజీ డిస్టిక్ గవర్నర్ కే ఎన్ ప్రసాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లయన్ కర్నాటి రమేష్‌లు హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్) మాట్లాడుతూ 500 రోజుల నుంచి నిరంతరముగా నిత్య అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్న మాశెట్టి శ్రీనివాస్ (డైమండ్) టీం సభ్యులకు అభినందనలు తెలియజేశారు. లయన్స్ క్లబ్ సేవలు నిరంతరంగా కొనసాగించాలని ఆయన కోరారు. అభినందన ఆశీర్వచన కార్యక్రమంలో మా శెట్టి శ్రీనివాస్ (డైమండ్) కు టీం సభ్యులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ సన్మానించారు. అనంతరం వారిచే ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలోలయన్స్ క్లబ్ సెక్రటరీ యనగండ్ల లింగయ్య, ట్రెజరర్ బాబురావు లయన్ లీడర్స్ లయన్ మురళీధర్ రెడ్డి. ముక్కపాటి వెంకటేశ్వరరావు. గుండారామారావు, రాయపూడి జగన్మోహన్ రావు, బి. ఎం.నాయుడు, లయన్స్ క్లబ్ సిజెఎస్ఎస్ దివ్యాంగ చార్టర్ అధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్, కార్యదర్శి సింగు రాంబాబు, శంకర్ రెడ్డి, గట్టు వెంకటేశ్వర్లు, సామ శ్రీనివాస్, మిట్టపల్లి విజయభాస్కర్ శంకర్ నాయక్, నీలా మోహన్ రావు, ఐ టెక్నీషియన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలంటరీ రఫీని సన్మానించారు.



## రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్‌తో మెరుగైన ఫలితాలు

**రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ కి హెూల్ సర్జన్ డాక్టర్ సునీల్ దాచేపల్లి**




**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 21 (నినాదం న్యూస్):** రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అనే అత్యాధునిక పద్ధతుల ద్వారా మోకాళ్ళ అరుగుదల వల్ల వచ్చే నొప్పులను పూర్తిగా తొలగిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నామని సోమాజిగూడ యశోద ఆసుపత్రి రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ కి హెూల్ సర్జన్ డాక్టర్ సునీల్ దాచేపల్లి అన్నారు. గురువారం హనుమకొండ అశోక్ హెూటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ సునీల్ మాట్లాడుతూ తాను గాంధీ మెడికల్ కళాశాలలో చదువు అభ్యసించిన తర్వాత పది సంవత్సరాలు లండన్ లో అత్యాధునిక పద్ధతుల ద్వారా ట్రైనింగ్ పొందడం జరిగినదని, 2014 స%శీ%. లో భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత లండన్ లో అభ్యసించిన అత్యాధునిక పద్ధతులను ఇప్పుడు అమలు చేస్తూ 400 రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీలు చేయడం జరిగినదని, ఆయన తెలిపారు. చాలామంది శాస్త్ర చికిత్సకు భయపడి ఇంజక్షన్లు మాత్రమే వేసుకుంటారని ఇంజక్షన్లతో పూర్తిగా నయం కాదని తెలిపారు. మొదటి రెండు స్టేజిలో ఇంజక్షన్ పనిచేస్తుందని, మూడో స్టేజీలో పెయిన్ కిల్లర్ లేకుండా మందులు తో నడిపిస్తారు. నాలుగో స్టేజిలో మాత్రం తప్పకుండా ఆపరేషన్ చేయాల్సిందే అని తెలిపారు. వందల తొంబై తొమ్మిది మంది కాల్షియం టాబ్లెట్లు వాడాలని సూచించారు. తక్కువ ఖర్చులో అత్యధిక సర్జరీని సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ చేయించుకున్న పేషెంట్లు మనమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ జిల్లా కార్యదర్శి గుంజలా భాస్కరరెడ్డి

**బోథ్, మార్చి,21(నినాదం న్యూస్) :** ఆదిలాబాద్ జిల్లా లో మాజీ పార్లమెంట్ సభ్యులు గోడం నాగేష్ ఇప్పటికే బీజేపీ లో చేరి పార్లమెంట్ బరిలో ఉన్నారు. అదేవిధంగా గురువారం కాంగ్రెస్ పార్టీ మంత్రి సీతక్క సమక్షంలో బి ఆర్ ఎస్ జిల్లా కార్యదర్శి గుంజలా భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పి పార్టీ లో ఆహ్వానం పలికారు ఆయన వెంట బోథ్ నియోజకవర్గం నుంచి బి ఆర్ ఎస్ పార్టీ క్షేత్రస్థాయి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీ పూర్తిగా బలహీనపడింది అదిలాబాద్ జిల్లాలో బోత్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ కార్యకర్తలను కాపాడడంలో పార్టీని రక్షించడంలో విఫలమవుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ క్షేత్రస్థాయిబి ఆర్ ఎస్ నాయకులు వందల సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుంటుంది టిఆర్ఎస్ పార్టీ బలహీనపడుతుంది. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ మధ్య తీవ్ర పోటీ ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE VI ADDL.JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT L.B.NAGAR

OS NO. 188 of 2024

**Between:**
Yarradoddi Venkata Vijay Kumar
**... Plaintiff**
**And**
1. The Tahsildar, Balapur Mandal, Ranga Reddy District. at Balapur

2. All Concerned
**...Defendants**

To
**D-2** All Concerned

Take notice that the Plaintiff filed the above suit for Declaration declaring the Plaintiff is the absolute Owner and Possessor of the Suit Schedule Property being the Legal Heir and Successor of Late Yerradoddi Sreerami Reddy @ Yarradoddi Srirami Reddy @ Y.S.Reddy. S/o.Y.Rami Reddy, who died on 19-08-2023 in respect of the Suit Schedule Property and the suit is stands posted to 10/04/2024. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on 10/04/2024 at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

**SCHEDULE OF PROPERTY**
All that the Residential House bearing No.9-140, constructed on Plot No.29 Part, admeasuring 178 Sq.yards or its equivalent to 148 Sq.mtrs, in Sy.No.29, situated at SRI GAYATRI NAGAR COLONY, Jillelguda Village, Balapur Mandal, (Erstwhile Saroornagar Mandal), Ranga Reddy District and bounded by:

NORTH :: Plot No.29 Part
SOUTH :: Plot No.28
EAST :: 25" wide Road
WEST :: Plot No.26

**(BY ORDER OF COURT)**
**(K.SIVA PRASAD)**
Advocate
Counsel for the Plaintiff

# సంపాదకీయం

## బిజెపికి దక్షిణాధిపత్యం సాధ్యమేనా?

దక్షిణ రాష్ట్రాల్లో పాగా వేస్తే తప్ప తాము కోరుకున్న 400 మార్కును దాటలేమని మోడీ ద్వయానికి బాగా తెలుసు. అందుకే వారు దక్షిణాది వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఉత్తరాదిలో రాముడు రక్షిస్తాడన్న ధీమా వచ్చేసింది. రామనామం ఉత్తరాదిలో ఊపేస్తోంది. అనన్య సాధ్యమైన అయోధ్య సాకారం అయ్యింది. దీంతో ఉత్తరాదిలో బిజెపికి తిరుగులేదన్న విధంగా పరిస్థితులు ఉన్నాయి. కానీ దక్షిణాది పరిస్థితి వేరు. కర్నాటక కూడా చేజారి పోయింది. తెలంగాణలో వచ్చిన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు. ఇప్పుడేమో తెలంగాణలో 17 సీట్ల కోసం నానా తంటాలు పడుతున్నారు. అందుకే తమిళనాడు, కర్నాటక, కేరళ, తెలంగాణల్లో వీలైనన్ని ఎక్కువ సీట్లు సాధించడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోదీ ఎక్కువ కష్టపడు తున్నారు. దక్షిణాదిని ఈసారి గుప్పిట పెట్టుకోవాలని ఆయన పట్టుదలగా ఉన్నారని కనిపిస్తోంది. తమిళనాట అన్నాడిఎంకె దూరమైనా చిన్నాచితక పార్టీలతో జతకట్టారు. గవర్నర్‌గా ఉన్న తమిళసై మళ్లీ రాజకీయ అరంగేట్రం చేశారు. బిజెపిని ముందునుంచి ప్రజలు ఉత్తరాది పార్టీగానే గుర్తిస్తూ వచ్చారు. అయితే దానిని తిరగరాస్తూ కర్నాటకలో కాలుమోపారు. కానీ స్థానిక నాయకత్వం నిర్లక్ష్యం, అవినీతి కారణంగా మొన్నటి అసెంబ్లీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బిజెపి జాతీయవాదానికి దేశవ్యాప్త ఆమోదం కోసం యత్నిస్తోంది. భారతదేశంలో బిజెపి అంతటా విస్తరించిందని చెప్పుకోవడం కూడా అవసరం. అందుకే విజయం కోసం భారతీయ జనతాపార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. గత పదేళ్ల బిజెపి పాలనా కాలం తీసుకుంటే అన్ని రాష్ట్రాల్లో విస్తరించేందుకు చేయని ప్రయత్నం లేదు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా అభివృద్ధి, సెంటిమెంట్ ఎజెండాలను కలుపుకుని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈశాన్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధికి పెద్దపీట వేసింది. బెంగాల్ లోను, దక్షిణ రాష్ట్రాల్లో గెలుపు కోసం బూత్‌లెవల్ కార్యాచరణను అమలు చేస్తోంది. క్షేత్రస్థాయి నుంచి పనిచేసుకుంటూ పథకం ప్రకారం బలాన్ని పెంచుకోగలిగిన శక్తిని బీజేపీ ప్రదర్శిస్తోంది. కార్యశీలురైన నాయకులు, కార్యకర్తలు దండిగా ఉన్నారు. ఫలితాలు ఎట్లా ఉన్నా, వారు అలుపెరగకుండా ప్రయత్నాలన్ని చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే కర్నాటకలో ఎత్తులు,పొత్తులతో అధికారం చేజిక్కించుకున్నారు. కర్ణాటక విజయం బీజేపీకి కొత్తేమీ కాదు. పొత్తులతోనో, ఫిరాయింపులతోనో బీజేపీ కర్ణాటకలో ఒకటి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో 2014లోనే ఒక మైనర్ భాగస్వామిగా అయినా ప్రభుత్వంలో ఉన్నది. తెలంగాణలో తగినంత ఉనికితో ఎప్పటి నుంచో సత్తా చాటుతోంది. గత పార్లమెంటు ఎన్నికలలో నాలుగు స్థానాలతో, సుమారు 20 శాతం ఓట్లతో తన ఉనికిని విస్తరించుకోగలిగింది. కేరళలో 2016లో ఒక ఎమ్మెల్యేను గెలిపించుకున్న బీజేపీ, 2021లో 11 శాతానికి పైగా ఓట్లను సంపాదించింది. అక్కడక్కడా ఉనికిలో ఉన్నప్పటికీ దక్షిణాది ఇంకా పట్టుబడలేదన్న లోటు మాత్రం బీజేపీకి ఉన్నది. బీజేపీకి, మోదీకి అదే అంతిమలక్ష్యంగా మారింది. అందుకే దక్షిణాదిపై ఎక్కువగా దృష్టి సారించారు. ఉత్తరాదిలో ఈసారి మరిన్ని సీట్లు పెరిగే అవకాశమున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఆ సంఖ్యను మరింత పెంచుకోవడం కోసం దక్షిణాదిలో ప్రత్యేక ప్రయత్నం మొదలు పెట్టారని చెప్పాలి. తమిళనాడు, కేరళల్లో ప్రస్తుతానికి పరిస్థితి ఆశాజనకంగా ఉంది. మోడీ వ్యక్తిగత ఛరిష్మా కూడా పనిచేస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గతం కంటే ఓట్లు,సీట్లు పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కర్ణాటకలో ఇప్పటికే కాంగ్రెస్ పాలన విూద విముఖత కలిగిందన్న ప్రచారం మొదలయ్యింది. ఈ క్రమంలో అక్కడ పార్లమెంట్ సీట్లు అధికంగా వస్తాయని అంచనా వేస్తున్నారు. గతంలో ఉన్న బలాన్ని నిలుపుకోవడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటు కావడంతో అక్కడ విజయం సాధించడం ద్వారా కొంత మేలు కలిగే అవకావం ఉంది. ఈ కలయిక దీర్ఘకాలికంగా బీజేపీ విస్తరణ ప్రయత్నాలకు తోడ్పడగలదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభావం గణనీయంగానే పోరిగింది. ఇప్పుడది ఆ పార్టీకి కీలకమయిన విజయం అవుతుందని భావిస్తోంది. తెలంగాణలో అధిక ప్రభావం చూపగలిగితే కనుక, బీజేపీ వెంటనే రెండో స్థానానికి, అతి త్వరలో అధికారస్థానానికి చేరుకోగలుగుతుంది. తెలంగాణలో బలం పెంచుకోవడంతో పాటు ఆంధ్రాలో నాలుగు సీట్లు సంపాదించుకుంటే లక్ష్యం నెరవేరి నట్లే. నిజానికి తెలంగాణ బీజేపీకి ముందునుంచి అనుకూలంగానే ఉన్నా దానిని సక్రమంగా వినియోగించు కోవడంలో బిజెపి తప్పటడుగులు వేసింది. బీఆర్‌ఎస్‌లో కొందరిని, కాంగ్రెస్‌లో కూడా కొందరిని తమ వైపు తిప్పుకుని చక్రం తిప్పగల అవకాశం బీజేపీకి వస్తుంది. ఇకపోతే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా దక్షిణ భారతదేశంలో తమిళనాడుతో పాటు మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో కలిపి మొదటి దశలో 42 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. తమిళనాడులో ఒకే దశలో ఎన్నికలు పూర్తి కానున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం తమిళనాడులోని 39 స్థానాలకు గాను డీఎంకే 24, కాంగ్రెస్ 8, సీపీఐ, సీపీఎం చెరో రెండు సీట్లు, వీసీకే, ఐయూఎంఎల్ ఒక్కో సీటు, అన్నాడీఎంకే ఒక్కో సీటు గెలుచుకున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో గౌరవప్రదమైన స్థాయిలో సీట్లు గెలవడంపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ప్రధానంగా తమిళనాడులోని 39 స్థానాల్లో మిత్రపక్షాలతో కలిసి పోటీ చేస్తుంది. ఈసారి కనీసం 5 నుంచి 10 స్థానాలు ఎన్డీయే కూటమి గెలవాలని లక్ష్యంగా పెట్టుకుంది. తమిళనాడులో గత బీజేపీకి ప్రస్తుత బీజేపీకి పూర్తిగా తేడా కనిపిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నామలై బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతూ వస్తోంది. పాదయాత్రలతో పాటు.. డీఎంకే అవినీతిపై ఆయన ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు విడుదల చేశారు. దీంతో డీఎంకే సైతం బీజేపీని టార్గెట్ చేయడం మొదలుపెట్టింది. దీంతో డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పోరు.. డీఎంకే, బీజేపీగా మార్చేశారు అన్నామలై. ప్రధాని మోదీ సైతం తమిళనాడుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. దీంతో తమిళనాడులో బీజేపీ ఏ మేరకు ప్రభావం చూపిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# భూతాపం కాకూడదు మానవాళి పాలిట శాపం



మార్చి23న ప్రపంచ వాతావరణ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వాతావరణ సంస్థ మార్చ్19 నాడు స్టేట్ ఆఫ్ ది గ్లోబల్ క్లైమేట్ నివేదిక విడుదల చేయబడింది. ప్రపంచ వాతావరణ సంస్థ అనేది ఐక్యరాజ్యసమితి యొక్క ప్రత్యేక ఏజెన్సీ. కోపెన్‌హాగన్లో మార్చి 21-22 తేదీలలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వాతావరణ నాయకులు మరియు మంత్రులు కాప్(COP)28 తర్వాత మొదటిసారిగా సమావేశమవుతారు. వాతావరణ సంక్షోభం అనేది మానవాళి ఎదుర్కొంటున్న సవాలు, అసమానత సంక్షోభంతో ముడిపడి ఉంది పెరుగుతున్న ఆహార అభద్రత, జనాభా స్థానభ్రంశం, జీవవైవిధ్య నష్టం వంటివి వీటికి నిదర్శనాలు. వీటిని పరిశీలిద్దాం.

**2023 రికార్డుల బ్రేకింగ్ సంవత్సరం:**

భూవాతావరణాన్ని వేడెక్కించే కార్బన్డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ అనే మూడు ప్రధాన గ్రీన్‌హౌస్ వాయువుల సాంద్రతలు 2022లో రికార్డు స్థాయికి చేరుకున్నాయి. కార్బన్డయాక్సైడ్ స్థాయిలు పారిశ్రామికీకరణ కాలం (1850-1900 ) ముందరి కంటే 50% ఎక్కువకు చేరుకున్నాయి. 2023 లో ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1.45 డిగ్రీల సెల్సియస్ అనేది పారిశ్రామికీకరణ కాలం ముందరి సగటు కంటే ఎక్కువగా ఉంది. 2016లో సగటు 1.29 డిగ్రీల, 2020లో 1.27 డిగ్రీల సెల్సియస్గా ఉన్న మునుపటి వెచ్చని సంవత్సరాల రికార్డును బద్దలు కొట్టింది. పదేళ్ల ప్రపంచ ఉష్ణోగ్రత సగటు 1.20 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉంది. 174 సంవత్సరాల పరిశీలనా రికార్డులో 2023 అత్యంత వెచ్చని సంవత్సరం. సెప్టెంబరు 2023లో మునుపటి ప్రపంచ రికార్డును విస్తృత మార్జిన్‌తో (0.46 డిగ్రీల సెల్సియస్ నుండి 0.54 డిగ్రీల సెల్సియస్ )అధిగమించింది. ఇది 2023 మధ్యలో లానినా నుండి ఎల్ నినో పరిస్థితులకు మారడం 2022 నుండి 2023 వరకు ఉష్ణోగ్రత వేగంగా పెరగడానికి దోహదపడింది. గ్లోబల్ సగటు సముద్ర-ఉపరితల ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పెరిగి ముందరి రికార్డును బద్దలుకొట్టింది. 2023లో సముద్రపు వేడి అత్యధిక స్థాయికి చేరుకుంది. గత రెండు దశాబ్దాల్లో వార్మింగ్ రేట్లు కంటే పెరుగుదలను చూపుతున్నాయి. కార్బన్డయాక్సైడ్ను గ్రహించడం వల్ల సముద్రపు ఆమ్లీకరణ పెరిగింది. 2023లో ప్రపంచ సగటు సముద్ర మట్టం ఉపగ్రహ రికార్డులో (1993- 2002) రికార్డు స్థాయికి చేరుకుంది. నిరంతర సముద్ర వేడికి హిమానీనదాలు, మంచు పలకల కరుగుతాయి. గత పదేళ్లలో (2014-2023) ప్రపంచ సగటు సముద్ర మట్టం పెరుగుదల రేటు ఉపగ్రహ రికార్డు మొదటి దశాబ్దంలో సముద్ర మట్టం పెరుగుదల రేటు కంటే రెండింతలు ఎక్కువగా ఉంది. గ్రీన్‌ల్యాండ్ ఐస్ షీట్ , అంటార్కిటిక్ ఐస్ షీట్ అనేవి రెండు ప్రధాన మంచు పలకలు కరిగాయి. 1992-1996 నుండి 2016-2020 వరకు సంవత్సరానికి వరుసగా 105 నుండి 372 గిగాటన్‌లకు సామూహిక నష్టం యొక్క సగటు రేట్లు పెరిగాయి. 2022-2023 హైడ్రోలాజికల్ సంవత్సరానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం ప్రకారం గత రెండేళ్లలో ప్రపంచ వ్యాప్తంగా హిమానీనదాలు వాటి మిగిలిన పరిమాణంలో 10% కోల్పోయాయి. పశ్చిమ ఉత్తర అమెరికా 2023లో రికార్డు స్థాయిలో హిమానీనద ద్రవ్యరాశి నష్టాన్ని చవిచూసింది. యూరోపియన్ ఆల్ప్స్ , స్విట్జర్లాండ్‌లో హిమానీనదాలు గతం కంటే ఎక్కువగా కరిగాయి. ఇది 2000-2019 మధ్య కాలంలో కొలిచిన రేట్ల కంటే ఐదు రెట్లు ఎక్కువ. పశ్చిమ ఉత్తర అమెరికాలోని హిమానీనదాలు 2020-2023 కాలంలో వాటి 2020 వాల్యూమ్‌లో 9% కోల్పోయాయి. విపరీతమైన వాతావరణ సంఘటనలు అన్ని జనావాస ఖండాలపై ప్రధాన సామాజిక-ఆర్థిక ప్రభావాలను చూపాయి. వీటిలో పెద్ద వరదలు, ఉష్ణమండల తుఫానులు, తీవ్రమైన వేడి, కరువు, అడవి మంటలు ఉన్నాయి. మధ్యధరా తుఫాను వలన డేనియల్ గ్రీస్, బల్గేరియా, టర్కియే, లిబియాలలో వరదలు వచ్చాయి. లిబియాలో భారీ ప్రాణనష్టం జరిగింది. ట్రాపికల్ సైక్లోన్ మోచా శ్రీలంక, మయన్మార్, భారతదేశం, బంగ్లాదేశ్ లలో 1.7 మిలియన్ల స్థానభ్రంశాలను కలిగించడమే కాక తీవ్రమైన ఆహార అభద్రతను మరింత దిగజార్చింది. ఇటలీ, ట్యునీషియా, అగాదిర్ (మొరాకో), అల్జీర్స్ (అల్జీరియా)లలో వరుసగా 48.2 డిగ్రీల, 49.0 డిగ్రీల, 50.4 డిగ్రీల 49.2 డిగ్రీల సెల్సియస్ల రికార్డు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వాతావరణ మార్పు వలన సముద్రపు వెచ్చదనం, హిమానీనదం తిరోగమనం, అంటార్కిటిక్ సముద్రపు మంచు నష్టం వంటివి ప్రత్యేక ఆందోళన కలిగిస్తున్నాయి. 2023లో సగటున ఒక రోజున ప్రపంచ మహాసముద్రంలో దాదాపు మూడింట ఒక వంతు సముద్రపు హీట్‌వేవ్‌లో చిక్కుకుంది. ఇది ముఖ్యమైన పర్యావరణ వ్యవస్థలు మరియు ఆహార వ్యవస్థలకు హాని కలిగిస్తుంది. 2023 చివరి నాటికి, సముద్రంలోని 90% పైగా సంవత్సరంలో ఏదో ఒక సమయంలో హీట్‌వేవ్ పరిస్థితులను ఎదుర్కొంది. కోవిడ్-19 ముందు 149 మిలియన్ల ప్రజల నుండి 2023 నాటికి 333 మిలియన్ల మందికి ( ప్రపంచ ఆహార కార్యక్రమం ద్వారా పర్యవేక్షించబడే 78 దేశాలలో ) ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఆహార భద్రత లేని వారి సంఖ్య రెండింతలు పెరిగింది. వీటికి వాతావరణం, వాతావరణ తీవ్రతలు మూల కారణం కాకపోవచ్చు కానీ అవి తీవ్రతరం చేసే కారకాలు. ఆర్థిక మాంద్యం, అధిక ఆహార ధరలు, సంఘర్షణల కారణంగా వ్యవసాయ వ్యయాలు పెరిగాయి. వాతావరణ తీవ్రతల ప్రభావాల వల్ల ఇది తీవ్రతరం అవుతుంది. వరదలు విస్తారమైన వ్యవసాయ ప్రాంతాలను ముంచెత్తాయి. పంటలు, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర నష్టాన్ని కలిగించాయి.తీవ్రమైన వాతావరణం సామాజిక-ఆర్థిక అభివృద్ధిని దెబ్బతీస్తుంది.

**ఊరటనిచ్చే అంశాలు:**

పునరుత్పాదక శక్తి వనరులైన సూర్యరశ్మి, గాలి, నీరు ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే గణనీయమైన శక్తి పరివర్తన జరుగుతోంది. 2023లో పునరుత్పాదక సామర్థ్యం జోడింపులు 2022 నుండి 510 గిగావాట్లు అనగా దాదాపు 50% పెరిగాయి. ఇటువంటి వృద్ధి గత రెండు దశాబ్దాలలో గమనించిన అత్యధిక రేటును సూచిస్తుంది మరియు కాప్(COP) 28 వద్ద నిర్దేశించబడిన స్వచ్ఛమైన శక్తి లక్ష్యాన్ని 2030 నాటికి 11,000 గిగావాట్లుకు చేరుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా మూడు రెట్లు పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించగల సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది.

జనక మోహన రావు దుంగ
శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్
8247045230

# హైకోర్టులో ప్రభుత్వానికి భారీ ఊరట


### గ్రూప్`1పై స్టేను ఎత్తివేసిన హైకోర్టు తీర్పుతో ఎంపికైన ఉద్యోగులకు స్వాంతన తదుపరి విచారణ వారానికి వాయిదా

**అమరావతి :** హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. 2018 గ్రూప్ వన్ మెయిన్స్‌ను రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. ప్రభుత్వం వేసిన పిటిషన్ విచారించిన హైకోర్టు డివిజన్ బెంచ్ ఇప్పటి వరకు ఎంపికైన ఉద్యోగులు విధుల్లో కొనసాగుతారని స్పష్టం చేసింది. తదపరి విచారణ వారానికి వాయిదా వేసింది. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష రద్దుపై గురువారం ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై తాత్కాలిక స్టే విధిస్తూ.. ప్రస్తుతం ఉద్యోగాల్లో ఉన్నవాళ్లు యధావిధిగా కొనసాగుతారని డివిజన్ బెంచ్ ఊరట ఇచ్చింది. 2018 గ్రూప్ వన్ కింద 167 పోస్టులకి నోటిఫికేషన్ ఇచ్చింది ఏపీపీఎస్సీ. అయితే ఎంపికలో అవకతవకలు జరిగాయని, మూడుసార్లు మూల్యాంకన జరిగిందని కొందరు అభ్యర్థులు ఏపీ హైకోర్టుని ఆశ్రయించారు. మరోవైపు.. హైకోర్టు ఆదేశాలతో డిజిటల్ మూల్యాంకన రద్దు చేసి ఒకసారి మాత్రమే మాన్యువల్ గా మూల్యాంకన చేశామని వాదనలు వినిపించింది ఏపీపీఎస్సీ బోర్డు. ఇరువర్గాల వాదనలు విన్న సింగిల్ జడ్జి బెంచ్ మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. మే 26, 2022న ంఖఖాఅ ప్రకటించిన ఉద్యోగుల జాబితాను తిరస్కరించింది. దీంతో.. ఆ నోటిఫికేషన్ కింద ఎంపికై ఉద్యోగాలు చేసుకుంటున్న వాళ్లలో ఆందోళన మొదలైంది. అయితే.. ఆందోళన అవసరం లేదని, అభ్యర్థుల ప్రయోజనాలు కాపాడి తీరతామని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో సింగిల్ బెంచ్ తీర్పును ఏపీపీఎస్సీ డివిజన్ బెంచ్ ఎదుట సవాల్ చేసింది. తీర్పుపై స్టే విధించాలని కోరింది. ఈ క్రమంలో.. మాన్యువల్‌గా ఒక్కసారే మూల్యాంకనం చేసిన సీసీ కెమెరా ఫుటేజీలను డివిజన్ బెంచ్‌కు ఏపీపీఎస్సీ సమర్పించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్వర్వులపై హైకోర్టు డివిజన్ బెంచ్ క్షుణ్ణంగా విచారణ జరిపింది. న్యాయస్థానం బెంచ్‌లో సభ్యులైన జస్టిస్ రవినాథ్ తిల్హారి, జస్టిస్ హరినాథ్ ఈ కేసులో ఇరుపక్షాల వాదనలను సమగ్రంగా విన్నారు. అన్ని పరిశీలించిన మీదట సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే విధించింది డివిజన్ బెంచ్. తదుపరి విచారణ వచ్చేవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో తుది ఆదేశాలు వచ్చేంతవరకు ఉద్యోగులు తమ తమ ఉద్యోగాల్లో కొనసాగుతారని స్పష్టం చేసింది. దీంతో ఉద్యోగులకు ఊరట లభించినట్లయ్యింది. మరోవైపు సింగిల్ బెంచ్ తీర్పు ఇవ్వగానే దానికి నానా వక్రభాష్యాలు జోడిరచి తప్పుడు ప్రచారానికి దిగింది హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వులతో అసత్య ప్రచారాలకు ఫుల్‌స్టాప్ పడ్డట్టయింది. 2018 గ్రూప్`1 కింద 167 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే ఎంపికలో అవకతవకలు జరిగాయని, మూడు సార్లు మూల్యాంకన జరిగిందని కొందరు అభ్యర్థులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు హైకోర్టు ఆదేశాలతో డిజిటల్ మూల్యాంకన రద్దు చేసి ఒకేసారి మాత్రమే మాన్యువల్‌గా మూల్యాంకన చేశామని ఏపీపీఎస్సీ బోర్డు వాదనలు వినిపించింది. ఇరు వర్గాల వాదనలు విన్న సింగిల్ జడ్జి బెంచ్ మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. దీంతో ఆ నోటిఫికేషన్ కింద ఎంపికై ఉద్యోగాలు చేసుకుంటున్న వారిలో ఆందోళన మొదలైంది. ఆందోళన అవసరం లేదని, అభ్యర్థుల ప్రయోజనాలు కాపాడి తీరుతామని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో సింగిల్ బెంచ్ తీర్పును ఏపీపీఎస్సీ డివిజన్ బెంచ్ ఎదుట సవాల్ చేసింది. తీర్పుపై స్టే విధించాలని కోరింది. ఈ క్రమంలో మాన్యువల్‌గా ఒక్కసారే మూల్యాంకనం చేసిన సీసీ కెమెరా ఫుటేజీలను డివిజన్ బెంచ్‌కు ఏపీపీఎస్సీ సమర్పించింది. వాటిని పరిశీలించిన డివిజన్ బెంచ్.. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై తాత్కాలిక స్టే విధించింది. తదుపరి విచారణను మార్చి 27కి వాయిదా వేసింది. ఏపీలో 167 గ్రూప్`1 పోస్టుల భర్తీకి సంబంధించి 2018 మే 26న ఏపీపీఎస్సీ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షకు మొత్తం 1,14,473 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 80250 మంది అభ్యర్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. వీరిలో పేపర్`1 (జనరల్ స్టడీస్) పరీక్షకు 59,697 మంది అభ్యర్థులు పేపర్`2 (జనరల్ ఆప్టిట్యూడ్) పరీక్షకు 59,200 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో మొత్తం 8,351 మంది అభ్యర్థులు ప్రధాన పరీక్షకు అర్హత సాధించారు. డిసెంబర్ 12 నుంచి 23 వరకు 'గ్రూప్`1' మెయిన్స్ పరీక్షలను నిర్వహించింది. వీటి ఫలితాలను వెల్లడిరచి, ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేసింది. హైకోర్టు తాజా ఆదేశాలతో అభ్యర్థులకి కూడా ఊరట లభించినట్లైంది.

(ఆధ్యాత్మిక చింతన )

## సాయం చేయడం అదృష్టం !

ఎవరికైనా సహాయం చేసే అవకాశం కలగడం ఒక అదృష్టంగా భావించాలి. అలాంటి అదృష్టం మనకు కలగజేసినవాళ్ళకు కృతజ్ఞతలు చెప్పాలి. అప్పుడు మనలో ఏదైనా ఇసుమంత అహంకారం ఉంటే అది కూడా ప్రక్షాళన అయిపోయి స్వచ్ఛమైన హృదయంతో నిలవగలుగుతాం. ఎవరైనా మనంచేసే సహాయాన్ని పొగడటానికి ప్రయత్నిస్తే 'ఈశ్వరార్పణం' అనే ఒక్కమాటతో సరిపుచ్చవచ్చు. అన్నదానం అనే పుణ్య కార్యాన్ని ఒక ధనికుడు, ఒక పేదవాడు కూడా చేయవచ్చు. ధనికుడు పెట్టినంత రుచికరమైన అన్నాన్ని పేదవాడు పెట్టలేక పోవచ్చు. దాన ఫలితం అన్నంరుచిని బట్టి ఉండదు. ఇంకొకడు తాను తినడానికి చాలినంత లేకపోయినా, ఉన్నదాంట్లో నుంచే ఇంకొకడి ఆకలి తీరుస్తాడు. అతడు దేవుడికి అత్యంత ప్రేమపాత్రుడు.హనుమంతుడు తన గొప్పతనం చూపడం కోసం సముద్ర లంఘనం చేయలేదు. రామదండు కోరిక మేరకు సీతాన్వేషణలో భాగంగా, అంతటి సాహసం చేశాడు. 'నువ్వు చేయగలవు... నువ్వు మాత్రమే ఈ ఘనకార్యం సాధించగలవు' అని ఆ స్వామికి, ఆయన బలాన్ని కపివీరులు గుర్తు చేశారు. వినయశీలి తన గొప్పతనాన్ని తాను ఎప్పుడూ చెప్పుకోడు! కొద్దినైపుణ్యం ఉన్నంతనే, మరికొంచెం కండబలం ఉన్నంతనే, ఏదో ఒకమార్గంలో సొమ్ము సంపాదించగానే, విర్రవీగాలని గుణం పుట్టేవాళ్లు` హనుమాన్ దివ్యరూపాన్ని గుర్తుతెచ్చుకుంటే... తమవి కుప్పిగంతులు మాత్రమేనని తెలుసుకోగలుగుతారు!



## కాళేశ్వరం డిజైన్లపై ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ ఆరా

**వరుసగా రెండోరోజూ ఇంజనీర్లతో భేటీ**

హైదరాబాద్ : నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ రెండో రోజు సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఇంజినీర్లతో సమావేశమైంది. ఎర్రమంజిల్‌లోని జలసౌధలో చంద్రశేఖర్ అయ్యర్ కమిటీ ఇంజినీర్లతో విడివిడిగా చర్చలు జరిపింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ డిజైన్ల వివరాలపై ఆరా తీస్తోంది. వాటిని రూపొందించిన సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఇంజినీర్లతో ఇప్పటికే బుధవారం సమావేశమైంది. గురువారం కూడా ఈ భేటీ కొనసాగింది. ప్రాజెక్టు నిర్మాణంలో బాధ్యులైన ఇంజినీర్లతో విడివిడిగా సమావేశమవుతున్న చంద్రశేఖర్ అయ్యర్, సభ్యులు.. డిజైన్లకు సంబంధించిన వివరాలు తీసుకున్నారు. ఆనకట్టల నిర్వహణ బాధ్యతలు చూసే ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగం నుంచి కమిటీ సమగ్ర వివరాలు కోరింది. 2019లో సమస్యలు ఉత్పన్నమైనప్పటి నుంచి తీసుకున్న చర్యలు, చేపట్టిన తనిఖీల వివరాలు ఇవ్వాలని స్పష్టం చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల నిర్మాణ పనులు చేసిన గుత్తేదార్ల ప్రతినిధులతోనూ నేడు సమావేశం కానుంది. మూడు ఆనకట్టల మోడల్స్‌ను కమిటీ శుక్రవారం పరిశీలించనుంది.

## కార్పొరేటర్ రావుల శేషగిరికి వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



**కుత్బుల్లాపూర్, మార్చి 21 (నినాదం న్యూస్) :**
బోరబండ మాజీ కార్పొరేటర్ లక్ష్మణ్ గౌడ్ కుమార్తె వివాహ ఆహ్వానం పత్రికను గాజుల రామారం 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ గోవర్ధన్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి సోమేశ్వరరావు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గార్బేజ్ ఆటో యూనియన్ జెండా ఆవిష్కరణకు హాజరుకావాలని మేయర్‌కు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, మార్చి 21 (నినాదం న్యూస్):**
మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ తెలంగాణ గార్బేజ్ ఆటో కార్మిక సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిజాంపేట్,బాచుపల్లి,ప్రగతి నగర్ స్వచ్ఛ ఆటో కార్మికులు నూతన యూనియన్ గా ఏర్పాటు నేపథ్యంలో సెప్టెంబర్ 24న వారి ఆధ్వర్యంలో నిర్వహించే యూనియన్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించాలని ఆహ్వానించారు.

## పోచమ్మ బోనాలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం

- నర్సింగ పూర్, వంజరిపల్లి గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాలు
- భక్తులతో కలిసి స్టెప్పులేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల, మార్చి 20(నినాదం న్యూస్):** జగిత్యాల రూరల్ మండలం నర్సింగా పూర్,వంజరి పల్లి గ్రామంలో పోచమ్మ బోనాలకు హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరయ్యారు.గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో భోనం ఎత్తుకుని, డప్పు చప్పుల్ల మధ్యలో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లి కి మొక్కు చెల్లించుకోగా, సంజయ్ కుమార్ నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆ పోచమ్మ తల్లిని వేడుకున్నారు.ఎమ్మెల్యే వెంట బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మల్లారెడ్డి,గంగారెడ్డి, తిరుపతి, రాజ నర్సయ్య , రాజిరెడ్డి, గంగారాం, రవి, శ్రావణ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో మున్సిపల్ చైర్పర్సన్ ప్రత్యేక పూజలు


### -చైర్పర్సన్ జ్యోతిని సన్మానించిన ఆలయ కమిటీ



**జగిత్యాల, మార్చి 21(నినాదం న్యూస్):**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురువారం జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నూతనంగా మున్సిపల్ చైర్పర్సన్ గా నియామకమైన సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలిశ్రీనివాస్, కౌన్సిలర్ చుక్క నవీన్, సాయిబాబా మందిరం చైర్మన్ బల్మూరి సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, వైస్ చైర్మన్ మారాకైలాసం, కోశాధికారి రాంకిషన్ రావు, కళాశ్రీ గుండేటి రాజు,కంచి కిషన్, కడాలి రామకృష్ణ , అడువాల శ్రీనివాస్ తదితరులున్నారు.

## వాటర్ ప్లాంట్ పైపులో నాగుపాము

### -పామును పట్టుకున్న జిపి సిబ్బంది



**జమ్మికుంట, మార్చి 21 (నినాదం న్యూస్):**
హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని మినరల్ వాటర్ ప్లాంట్ పైపులో దాగి ఉన్న నాగుపామును పట్టుకొని గ్రామ శివారులో తరలించిన గ్రామ పంచాయితీ సపాయి సంపత్. మండలంలోని చెల్పూర్ గ్రామంలో మినిరల్ వాటర్ ప్లాంట్ పైపులో నాగుపాము వెళ్ళింది. వాటర్ ప్లాంట్ యజమాని నాగుపామును చూసి వెంటనె గ్రామ పంచాయితీ లో పని చేసే కార్మికుడు నిజానపురం సంపత్ కు నాగుపాము సమాచారం అందించారు. సంపత్ ప్లాంట్ వద్దకు చేరుకొని పైపు నుంచి నాగుపాము ను బయటకు తీసే ప్రయత్నం చేస్తుండగా పొడవుగా ఉన్న పాము రహదారిపై కి వచ్చింది. గ్రామస్థులు తిలికించారు. సంపత్ పామును డబ్బాలోకి పంపించి కండువా డబ్బాపై కప్పి గ్రామ శివారులోకి సురక్షంగా బయట వదిలి పెట్టారు.

# త్రిముఖ పోరులో బిఆర్ఎస్‌దే విజయం

- ఎమ్మెల్యే కేపి. వివేకానంద





**కుత్బుల్లాపూర్, మార్చి 21 (నినాదం న్యూస్):**
కొడంగల్ లో ఓడి మల్కాజిగిరిలో పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచిన రేవంత్ రెడ్డి మల్కాజ్గిరి అభివృద్ధికి చేసింది ఏమి లేదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందు తెలిపారు. హుజురాబాద్ లో ఓడిన ఈటెల రాజేందర్ మల్కాజిగిరిలో గెలిచినా చేసేది ఏమీ లేదు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యమని నియోజకవర్గ పార్టీ ముఖ్య నేతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పేర్కొన్నారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తో పరిచయ కార్యక్రమంలో ప్రతిపక్షాలపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పరిచయ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరైనారు.కుత్బుల్లాపూర్ గండి మైసమ్మలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పరిచయ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపి. వివేకానంద పాల్గొని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రచార కార్యక్రమంలో వ్యవహరించాల్సిన వ్యూహాలపై బిఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాలలో నెంబర్ వన్ స్థాయిలో ఉందంటే దానికి కారణం పాలనపై తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కు ఉన్న పాలనా దక్షత, అనుభవం, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలపై, వారి అభ్యున్నతికై పాటుపడాలనే ఉత్సాహం, దూరదృష్టి మాత్రమే గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్ వన్ స్థాయిలో నిలిపి బంగారు తెలంగాణగా మార్చారన్నారు. ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తూ గద్దనెక్కిన కాంగ్రెస్ పాలకులు అభివృద్ధిని గాలికి వదిలేసి వారి కుర్చీలు కాపాడుకోవడానికి ఐదేళ్ల కాలం పడుతుందే తప్పా అభివృద్ధి చేసేది ఏమీ ఉండదన్నారు. దేశ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి పార్టీల చరిత్రలను ఒకసారి గమనిస్తే ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసే నాయకుడు ఒక్కడులేని పార్టీ కాంగ్రెస్ అయితే, పదేళ్లలో పది ప్రభుత్వాలను కూల్చిన ఘనత బిజెపి పార్టీదన్నారు. ఇలా ఎప్పుడూ తమ స్వార్థం కోసం పనిచేసేవి జాతీయ పార్టీలైతే, ప్రజా సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేసే పార్టీ బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటలను నమ్మి ప్రజలు కాస్త కన్ఫ్యూజ్ అయి కాంగ్రెస్ పార్టీని గెలిపించిన, రికార్డు స్థాయి గెలుపు మాత్రం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేరిట బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. స్థానిక నాయకుల పై ఉన్న కాస్త అసంతృప్తితోనే కొన్ని స్థానాలను కోల్పోయినా కెసిఆర్ పై ప్రజలకు ఎటువంటి కోపం లేదన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నాయకుల, కార్యకర్తల సమన్వయం, ఎమ్మెల్యే వివేకానంద మా ఇంటి బిడ్డ అని పనిచేయడంతో 85,576 ఓట్ల భారీ మెజార్టీని సాధించి రాష్ట్రం మొత్తం నేడు కుత్బుల్లాపూర్ వైపు చూసేలా చేశారన్నారు. మన గెలుపుని రెండు జాతీయ పార్టీల నాయకులు జీర్ణించుకోలేక కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడుతున్నారని, కార్యకర్తలెవరూ భయపడవద్దని మీకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ఉంటుందన్నారు.ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గురించి వస్తే గత 20 ఏళ్ల కాలంలో బస్తీలు, కాలనీల్లో మధుర ట్రస్ట్ పేరుతో ఉచిత వైద్య శిబిరాలతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని ప్రజలకు సేవ చేసే నాయకుడే ప్రజలకు కావాలని సూచించారు. ఎన్నికలప్పుడు హెలికాప్టర్లలో వచ్చి హాయ్ బాయ్ చెప్పే నాయకులు అవసరం లేదన్నారు. స్థానికంగా మన నాయకుడు మనకు ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. బిఆర్ఎస్ పార్టీయే మల్కాజిగిరి ప్రజలకు శ్రీరామరక్ష అన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ జెండాను రెపరెపలాడించాలన్నారు. నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు సైనికుల్లా పనిచేయాలి



**కుత్బుల్లాపూర్, మార్చి 21 (నినాదం న్యూస్) :**
మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అన్ని వర్గాల పార్టీ శ్రేణులు సమన్వయంతో సైనికుల్లా పనిచేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. మంగళవారం పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంఛార్జ్ లు, బ్లాక్,మండల, మున్సిపల్, కార్పొరేషన్ అధ్యక్షులతో ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ లోని మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంత మెజారిటీతో ఓడిపోయామొ అంతకంటే ఎక్కువ మెజారిటీతో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని గెలిపించి రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామని హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకునే దిశలో కుత్బుల్లాపూర్ నియోజవర్గంలో ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేసేలా ముందుండి నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వెం నరేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, రంగారెడ్డి, మాజీ జడ్పీ చైర్పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతిరెడ్డి,పున్నారెడ్డి, జ్యోత్స్నా శివారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, కాంగ్రెస్ యువ నాయకులు కేపీ విశాల్, కాంగ్రెస్ నాయుకులు, ఏ బ్లాక్ నాయకులు, బి బ్లాక్ నాయకులు మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లాలి

### -మోడల్ స్కూల్ విద్యార్థులకు భవిష్యత్తు, విద్యపై ప్రత్యేక శిక్షణ



**జమ్మికుంట, మార్చి 21 (నినాదం న్యూస్):**
వీణవంక ఘన్ముకుల మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ మీద ప్రత్యేక శిక్షణ కోసం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఏర్పాటు చేసిన కార్యక్రమం కోసం తాళ్లపెల్లి కుమారస్వామి (మాస్టర్ సోషల్ వర్క్ కాకతీయ యూనివర్సిటీ) కౌన్సిలర్ మోటివేటర్ స్పీకర్ చే ప్రత్యేక శిక్షణను నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు లైఫ్ స్కిల్స్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ గురించి కుమారస్వామి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ముఖ్యంగా చెడు వ్యసనాలకు, ఆకర్షణలకు గురికాకుండా భవిష్యత్తులో వారి యొక్క ప్రతిభను వారికి ఉన్న ప్రత్యేక నైపుణ్యాలు ఏ విధంగా భవిష్యత్తులో వాడుకొని ఉన్నత స్థాయిలో ఎలా వెళ్లాలి, ప్రతి విద్యార్థి మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని పట్టుదలతో కృషితో సాధించాలని. సమాజానికి విద్య ఆవశ్యకత ఎంత ముఖ్యమో తెలియజేశారు విద్యార్థులు ప్రతి యొక్క అవకాశం ఇలా ఉపయోగించుకోవాలి, విద్య పైన విలువైన సలహాలు సూచనలను చేశారు. పరీక్ష సమయంలో ఎలాంటి మానసిక ఒత్తిడిలను గురికాకుండా ఎలా అధిగమించాలి.విద్యార్థి దశలో ఉన్న విలువైన సమయాన్ని, టైం మేనేజ్మెంట్ ఎలా ఉపయోగించుకోవాలి. మారుతున్న సమాజంలో ఏ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఎక్కువ లభిస్తున్నాయి. ప్రస్తుత సమాజంలో సైన్స్ టెక్నాలజీ,ఐటి రంగం, వాణిజ్య రంగంలో,సోషల్ సైన్స్ లాంటి, అవకాశాలు ఉన్నాయని క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....

# ప్రకృతి సౌందర్యం... ఆధ్యాత్మిక క్షేత్రం


- భక్తులను ఆకట్టుకుంటున్న రేణుక ఎల్లమ్మ ఆలయం
- ఆహ్లాదకరంగా విరాజిల్లుతున్న ఆలయ ప్రదేశం
- ఉత్సవాలకు పెరుగుతున్న యాత్రికుల సంఖ్య
- ఘనంగా జరుగుతున్న రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు
- హాజరుకానున్న మంత్రి దామోదర రాజనర్సింహ



ఉత్సవాలకు హాజరుకానున్న మంత్రి దామోదర రాజనర్సింహ.......

**సంగారెడ్డిప్రతినిధి,మార్చ్ 21( నినాదం న్యూస్):**
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని మన్నాన్పల్లి, పెద్దచెల్మెడ శివారులో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం 7 వార్షికోత్సవం ఆలయ నిర్వహకులు ప్రముఖ సంఘ సేవకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతారం కాదులూరి లక్ష్మీ నరసింహ గౌడ్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహిస్తున్నారు. 65వ జాతీయ రహదారి సమీపంలో గల శ్రీ వేడుకల ఎల్లమ్మ దేవాలయం ప్రకృతి సిద్ధమైన వాతావరణంతో ప్రశాంత వాతావరణంలో వెలసింది. ఇక్కడ వెలసిన ఆలయంలోని ఎల్లమ్మ తల్లి కోరిన కోర్కె లను వెంటనే ప్రసాదిస్తూ తమ మహిమా నిత్యాన్ని చాటుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆలయం పంట పొలాల మధ్య చల్లని వాతావరణ ఉండటంతో ఇక్కడ భక్తులు సేద తీరుతారు. ఉత్సవాలకు మునిపల్లి మండలంలోని భక్తులే కాకుండా చుట్టుపక్కల మండలాల భక్తులు కూడా ఉత్సవాలకు హాజరై మొక్కులు తీర్చుకుంటారు.
శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం 7వ వార్షికోత్సవ ఉత్సవాల సందర్భంగా ఈ నెల 22న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సైన్స్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ఆలయ వ్యవస్థాపకులు అంతారం లక్ష్మీ నరసింహ గౌడ్ తెలిపారు. అలాగే కాంగ్రెస్ నాయకులు, ఎంపీటీసీలు, జెడ్పిటిసిలు, సర్పంచులు, జిల్లా మండల నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. శుక్రవారం అమ్మవారికి ఉదయం సుప్రభాత సేవ గణపతి పూజ సర్వదేవత ఆవాహిత పూజ అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన ధూప దీప నైవేద్యం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# పిక్కలు పీకేస్తున్న కుక్కలు







- కుక్కల దాడిలో 15మందికి గాయాలు
- జనాలను వెంటాడుతున్న శునకాలు
- గాయాలపాలవుతున్న ప్రజలు సమస్యను నివారించే చర్యలేవి?

**సదాశివపేట మార్చ్ 21(నినాదం న్యూస్):** వీధి కుక్కలు జనాలను భయపెడుతున్నాయి. పల్లెలు పట్టణాల తేడా లేకుండా
కుక్కల సంఖ్య భారీగా పెరగడంతో వాటిబారిన పడేవారూ రోజురోజుకు పెరుగుతున్నారు. సదాశివపేట పట్టణంలో వీధి కుక్కల బీభత్సం సృష్టించాయి.గురువారం 15 మందిపై వీధి కుక్కలు దాడి చేసి గాయపరచాయి. పట్టణంలోని ఫయాజ్ నగర్, రహమత్ నగర్ కాలనీలో ఈ ఘటన చోటు చేసుకోగా గాయపడిన వారిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వార్డులలో వీధి కుక్కల బెడద ఉందని గతంలో మున్సిపల్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు ఎప్పుడూ ఎవరిపైన దాడి చేస్తాయని భయాందోళన కు గురవుతున్నారు.బస్టాండ్ ఆవరణలో సంఖ్యలో కుక్కలు తిరగడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

- సిజేరియన్లను తగ్గించాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**జగిత్యాల, మార్చి 21(నినాదం న్యూస్):**
సాధారణ ప్రసవాల వల్ల యొక్క ప్రయోజనాలను గూర్చి ప్రజల లోపల విరివిగా అవగాహన కల్పించి, గర్భిణులను మరియు వారి కుటుంబ సభ్యులను సాధారణ ప్రసవాలకు సుముఖంగా ఉండే విధంగా చైతన్య పరచాలని, ఇందుకు జిల్లాలోని అందరూ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు, వైద్యులు, ముఖ్యంగా స్త్రీ వైద్యనిపుణులు తమదైన తోడ్పాటు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి శ్రీధర్ కోరారు. బుధవారం సాయంత్రం స్థానిక ఐఎంఏ హాల్ లో జిల్లాలోని స్త్రీ వైద్య నిపుణులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి, సాధారణ ప్రసవాల పెంచడానికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించడం జరిగింది. స్త్రీ వైద్య నిపుణులు అందించిన సూచనలు, సలహాలను స్వీకరించడం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లాలోని స్త్రీ వైద్య నిపుణులు మాట్లాడుతూ, ప్రాథమిక స్థాయి నుండి ప్రజలలో సాధారణ ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి విరివిగా ప్రచారం చేస్తు మానసికంగా సంసిద్ధులను చేయాలని, ఆసుపత్రుల్లో అట్టి విషయాలను తెలిపే పోస్టర్స్, కరపత్రాలను అందించడం, వ్యాయమ విదానాలను చూచించే పోస్టర్స్ ఏర్పాటు చేయడం, అందుకు అనుగుణంగా, సాధారణ ప్రసవాలకు వివిధ శారీరక వ్యాయామాల ప్రాముఖ్యత గూర్చి అవగాహన కల్పించడంతో పాటు తాము పూర్తిగా తమవంతు సహకారం అందించి తోడ్పడగలం అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గత సంవత్సరం జిల్లలో అత్యధిక శాతం సాధారణ ప్రసవాలు చేసిన వైద్యులను సన్మానించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ప్రోగ్రాం అధికారులు డా.సమియుద్దిన్, డా. యన్. శ్రీనివాస్, డా. యం. జైపాల్ రెడ్డి, జగిత్యాల్, కోరుట్ల, మెట్ పల్లి ఐ.యం.ఎ. అధ్యక్షులు, సెక్రెటరిలు సీనియర్ వైద్య నిపుణులు పాల్గొన్నారు.

## 24న కారేపల్లిలో వేంకటేశ్వరస్వామి కళ్యాణం



**కారేపల్లి, మార్చి 21 (నినాదం న్యూస్):**
దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని కారేపల్లి సంత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 24న స్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహణాధికారులు తెలిపారు. 24వ తేదిన వేదపండితుల సమక్షంలో ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, ఋత్విగ్వరణము, రక్షాబంధనపూజ, ద్వారతోరణపూజ, అరగింపు, తీర్థప్రసాద వినియోగము జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం స్వామివారి కళ్యాణ వేడుక నిర్వహిస్తామన్నారు. సాయంత్రం శ్రీలక్ష్మీపద్మావతి సహిత వేంకటేశ్వరస్వామివార్ల ఊరేగింపు కనులపండువగా జరగబోతుందని, ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు..

## కారేపల్లిలో ఘనంగా తాను నాయక్ వర్ధంతి వేడుకలు




**కారేపల్లి, మార్చి 21 (నినాదం న్యూస్):**
బంజారా జాతి మహనీయుడు తాను నాయక్ వర్ధంతి వేడుకలను కారేపల్లి మండల కేంద్రంలోని బంజారా కాలనీలో ఘనంగా నిర్వహించారు. థాను నాయక్ 74వ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బంజారా నాయకులు మాట్లాడుతూ.. లంబాడ జాతి కోసం తాను నాయక్ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో లంబాడీల ఐక్యవేదిక లైవ్ జిల్లా ఇన్చార్జి బాలునాయక్, ఎల్ ఎస్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా రాంకోటి రాథోడ్, బంజారా నాయకులు బాణోత్ రాములు నాయక్, ధరావత్ రాంజీ నాయక్, మూడ్ చిన్నమల్లు నాయక్, గుగులోత్ పంతుల నాయక్, బానోత్ శంకర్ నాయక్, ఆంగోత్ కుమార్ నాయక్, ప్రేమ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు పోలింగ్ సిబ్బందికి మౌలిక వసతులు కల్పించాలి

- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ వి.పి గౌతమ్



**ఖమ్మం, మార్చి 21, ( నినాదం న్యూస్):**
ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్ ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని కస్బా బజార్, సుందరయ్య నగర్, ఖాజీపుర, శాంతినగర్ ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలు సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమున్నచోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరిపోను వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. ఒకే లోకేషన్ లో ఒకటి కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ, రద్దీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వీప్ కార్యాచరణ లో భాగంగా కాంపౌండ్ గోడలపై ఓటరు అవగాహనకు సంబంధించి నినాదాలు వ్రాయించాలన్నారు. భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు పాఠశాలను చూడగానే, ఇందులో పోలింగ్ కేంద్రం ఉన్నదనే ప్రత్యేకత కనిపించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

## పాయం ఇలవేల్పు రణాసురుడి నిండు జాతర

- వనదేవత గర్భగుడిలో ప్రతిష్ట
- జాతరకు తరలివస్తున్న భక్తులు



**ఆళ్లపల్లి మార్చి 21 నినాదం న్యూస్:**
మండల పరిధిలోని నడిమిగూడెం గ్రామంలో గత నాలుగు రోజులుగా అట్టహాసంగా జరుగుతున్న పాయం వంశీయుల ఇలవేల్పు రణాసురుడి జాతరలో గురువారం రాత్రి గట్టు నుండి వనదేవతను భక్తులు గర్భగుడిలోకి ప్రతిష్టించారు. అనంతరం రణాసురుడు దైవాన్ని నమ్ముకున్న భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. జాతర సందర్భంగా జరుగుతున్న వాలీబాల్ పోటీలు కొనసాగుతున్నాయి. ఈ జాతర తలపతులు పాయం బొర్రయ్య, పాయం పెద్ద పాపయ్య, సీతయ్య, క్రిష్ణ మూర్తి, బుచ్చయ్య, సత్యం, అంజిబాబు, కనకయ్యలు కాగా వడ్డెలుగా మలకం పాపారావు, డోలీ వాయిద్యాలు డిల్లీ రాములు, శివపు వడ్డెగా పాయం రామయ్య కార్యక్రమాలు దగ్గరుండి చేపడుతున్నారు. అదేవిధంగా జాతర ఆలయ కమిటీ సభ్యులు పాయం రామనర్సయ్య, నర్సింహారావు, రమేష్, సత్యనారాయణ, రాంబాబు, నాగేశ్వరరావు, రాజబాబు, సోమయ్య, పాపారావు, హనుమంతరావు, పాపయ్య, నాగయ్య, రాజు ఘనంగా నిర్వహిస్తున్నారు.

# అడవులను రక్షించడం పౌరుల బాధ్యత

- మానవులకు సంపద ప్రాణవాయువుని అందిస్తాయి
- ప్రపంచ అటవీ దినోత్సవ ర్యాలీలో డిఎఫ్ ఓ





**మణుగూరు మార్చి 21 ( నినాదం న్యూస్) :** అటవీ సంపదను రక్షించడం ప్రతి పౌరుడు బాధ్యతగా గుర్తించాలని అడవులను రక్షించడం ద్వారా అవి మానవులకు స్వచ్ఛమైన గాలి ప్రాణవాయును సంపదను అందిస్తుందని మణుగూరు డిఎఫ్ఓ సయ్యద్ మహమ్మద్ మోహినిద్దీన్ స్పష్టం చేశారు ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా గురువారం మణుగూరు అటవీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ మానవహారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ దినోత్సవం యొక్క నాటి చరిత్ర యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవం గా నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. తొలిసారిగా 2013 మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవం జరుపుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఎందుకంటే మన భావితరాల వారి కోసం అడవుల ప్రాముఖ్యత ప్రయోజనాలు తెలియజేయడం కోసం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ప్రపంచ దేశాల్లో వందల కోట్ల జనాభా ప్రత్యక్షంగా పరోక్షంగా అరణ్యాలపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ప్రకృతి సంపద తో పాటు విశిష్టమైన జీవవైవిధ్యం కలిగిన అడవులను భూమిపై 80% మేరకు వన్యప్రాణులు వృక్షజాతులు క్రిమి కీటకాలకు ఆధారంగా ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే వాతావరణం పరిస్థితులు మార్పులను దారి తీసే క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవడంతోపాటు జీవుల మనుగడకు అవసర మైన స్వచ్ఛమైన గాలి నీరు ఆహారం ఔషధాలు అందించడమే వనాలదే బాధ్యత. వనాలకు నష్టం వాటిల్లకుండా అటవీ ఆధారిత కుటీర పరిశ్రమలు ప్రోత్సహించేందుకు రాష్ట్రాల్లో గిరిజన సహకార సంస్థల ద్వారా గిరిజనులకు ఉపాధి కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు విచ్చలవిడి నరికివేతతో వినాశనం : కొన్ని దశాబ్దాలు కాలంగా వేగంగా క్షీణిస్తున్న అడవులతో మానవాళి భవిత ప్రమాదంలో పడింది. ప్రపంచంలో ఏటా కొన్ని కోట్ల ఎకరాలు విస్తీర్ణం విస్తీర్ణంలో అటు సంపద వినాశనాన్ని గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు తద్వారా అడుగులు లేక వర్షాలు వర్షించగా భూగర్భ జరాలు ఎండిపోయి సాగునీరు త్రాగునీరుకి ఎద్దడి ఏర్పడి మానవ మనుగడికే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక రేంజ్ ఆఫీసర్ గ్వాలియర్ వారి సిబ్బంది పాల్గొన్నారు

## ప్రపంచ టెన్నిస్ క్రీడాకారిణిగా ఎదిగిన ఖమ్మం వాసి





**ఖమ్మం, మార్చి 21, ( నినాదం న్యూస్ ):**
చిన్నతనంలో స్నేహితులతో కలిసి సరదాగా రాకెట్ పట్టిన ఆ చిన్నారి... పదేండ్లు వచ్చేసరికి టెన్నిస్ నే కెరీర్ గా ఎంచుకోవాలని నిర్ణయించుకుంది. టెన్నిస్ లో శిక్షణ ప్రారంభించిన ఆ అమ్మాయి అంచెలంచెలుగా ఎదుగుతూ, భారత జాతీయ జట్టులో స్థానం దక్కించుకుంది. ఆ అమ్మాయి ఖమ్మం కు చెందిన యామలపల్లి సహజ. సహజ తల్లిదండ్రులు యామలపల్లి భవానీప్రసాద్- సుప్రియలు. ఖమ్మం వాస్తవ్యులైన వీరు, హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగ నిమిత్తం మకాం హైదరాబాద్ కు మార్చారు. సహజ పదో తరగతి వరకు హైదరాబాద్ లోని విజ్ఞాన్ స్కూల్లో, ఇంటర్ సిద్దార్థ్ జూనియర్ కళాశాలలో చదివారు. పదో ఏట నుండే టెన్నిస్ శిక్షణ ప్రారంభించిన సహజ ఇంటర్ తర్వాత ఇండియా నేషనల్ ర్యాంకింగులో 20వ స్థానం పొందారు. స్పోర్ట్స్ కోటాలో వంద శాతం స్కాలర్ షిప్ తో అమెరికాలో డిగ్రీ చదువుటకు అర్హత పొంది, టెక్సాస్ లోని సామ్ హూస్టన్ స్టేట్ యూనివర్సిటీలో ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రీషన్ లో డిగ్రీని పూర్తి చేశారు. సహజలో టెన్నిస్ పై ఆసక్తిని గమనించిన ఆమె తండ్రి భవానీప్రసాద్, ప్రయివేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగం వదులుకొని, పూర్తి స్థాయిలో తన కుమార్తె కెరీర్ పై దృష్టి పెట్టారు. డిగ్రీ పిదప స్వదేశానికి చేరుకున్న సహజ టెన్నిస్ పై పూర్తి దృష్టి పెట్టారు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన సహజ మొదట టెన్నిస్ శిక్షణ కు ఖర్చు భరించలేక వేయి రూపాయల ఫీజుతో, యూ ట్యూబ్ చూస్తూ, టెన్నిస్ శిక్షణ పొందారు. గత రెండు సంవత్సరాలుగా బెంగుళూరు పిబిఐ అకాడమీలో కోచ్ సీజర్ మొరాల్స్ వద్ద శిక్షణ పొందుతున్నారు. 2021 సంవత్సరంలో ప్రపంచ ర్యాంకింగులో 1300 స్థానంలో ఉన్న సహజ, రెండేళ్ల శిక్షణ లో రాటుదేలి, తన ర్యాంకింగును మెరుగుపర్చుకొని, ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగులో 306, నేషనల్ ర్యాంకింగులో నెంబర్ 2, తెలంగాణా ర్యాంకింగులో నెంబర్ 1 గా వున్నారు.టెన్నిస్ కెరీర్ లో కళాశాల స్థాయిలో 2017 నుండి 2021 వరకు మూడు సార్లు సౌత్ ల్యాండ్ కాన్ఫరెన్స్ ఉమెన్ టెన్నిస్ ప్లేయర్ గా, టెక్సాస్ రీజియన్ మహిళా టెన్నిస్ ప్లేయర్ గా 18వ ర్యాంక్, ఐటిఏ/ఎన్ సిఏఏ నేషనల్ ర్యాంకింగ్ సాధించిన మొదటి ప్లేయర్ గా చరిత్రలో నిలిచారు. ప్రొఫెషనల్ టెన్నిస్ క్రీడలో సహజ రాణిస్తున్నారు. ఐటీఎఫ్ 2023 టైటిల్, ఐటిఎఫ్ సింగిల్స్ టైటిల్స్ (2021-2022) సాధించారు. వచ్చే నెలలో చైనాలో జరిగే బిలీజియన్ కింగ్ కప్ ప్రపంచ స్థాయి పోటీలకు భారత్ నుండి ప్రాతినిధ్యం వహించనున్నారు.టెన్నిస్ క్రీడ సంపన్నుల క్రీడ. శిక్షణ చాలా ఖర్చుతో కూడుకున్నది. సంవత్సరానికి కనీసం 30 లక్షలు ఖర్చు అగుతుంది. మధ్య తరగతికి చెందిన సహజ లో నైపుణ్యం, ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక వనరుల అవసరం ఎక్కువగా వుంది. అంతర్జాతీయ టోర్నీలు ఆడడం ఖర్చుతో కూడుకున్న పని. ఈ ఇబ్బంది వల్లే, ఆరంభంలో సహజ ఎక్కువ టోర్నీల్లో ఆడలేకపోయారు. స్పాన్సర్లు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆర్థిక అండ లభిస్తే, మెరుగైన ఫలితాలు సాధిస్తాననే నమ్మకం సహజ లో ఉంది. స్పాన్సర్లు ముందుకు వచ్చి, సహజ కు అండగా నిలబడితే మన ఖమ్మం, తెలంగాణ నుండి జాతీయ స్థాయికి ఎదిగిన ఈ ఆణిముత్యం అంతర్జాతీయ స్థాయిలో టెన్నిస్ రంగాన్ని శాసిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## అభివృద్దే నా లక్ష్యం కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా అభివృద్ధి చేసి చూపిస్తా

- పంపిస్తే అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్‌కుమార్



**కరీంనగర్, మార్చి 21(నినాదం న్యూస్ ):**
అభివృద్దే నా లక్ష్యం కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు తీసుకొస్తానని...అధికార బీజేపీ కేంద్ర ప్రభుత్వంలో ఎంపీగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధి కి ఐదు రూపాయలు తీసుకురాలేదని కానీ నేను 2014నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకొచ్చానని, హైదరాబాద్ నగరంతో పోటీ పడే విధంగా కరీంనగర్ ను ఏర్చిదిద్దడం జరిగిందని, కరీంనగర్ లో ఐటీ టవర్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ గారు అన్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావుపూలే సర్కస్ గ్రౌండ్ లో మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, స్థానిక కార్పొరేటర్ రమణారావు, నగర కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మార్నింగ్ వాక్ చేశారు. మార్నింగ్ వాక్ కు విచ్చేసిన నగరవాసులను ఆత్మీయంగా పలకరించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ నేను ఎంపీగా ఉన్న సమయంలో మనోహరబాద్ నుంచి కొత్తపల్లి వరకు రైల్వే లైన్ మంజూరు చేయించడం జరిగిందని, ప్రస్తుతం సిద్ధిపేట వరకు రైలు నడుస్తుందని, 2025 డిసెంబర్ వరకు కొత్తపల్లి వరకు రైలు నడుస్తోందని పేర్కొన్నారు.కరీంనగర్ లో ట్రిబుల్ ఐటీ కోసం 50 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని 2019లో ఎంపీగా తాను ఓటమి చెందిన తర్వాత ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ పట్టించుకోకపోవడంతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందని పేర్కొన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఎంపీగా గెలిపిస్తే రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసి చూపిస్తానని కేంద్రంలో, రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న కూడా అభివృద్ధి కి నిధులు తెచ్చి ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తానని తెలిపారు.అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడం చేతగాకనే బండి సంజయ్ గాలిమాటలు. మాట్లాడుతున్నారని అన్నారు.బండి సంజయ్ బడి తేలేదు గుడి తేలేదు,తాను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ చుట్టుపక్కల నాలుగు జాతీయ రహదారుల కోసం గళమెత్తానని, హైదరాబాద్ నుంచి రామగుండం వరకు ఉన్న జాతీయ రహదారిని ఎక్స్ ప్రెస్ వే గా మార్చాలని మాట్లాడటం జరిగిందన్నారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కోసం ప్రజల సమస్యలపై ప్రశ్నించే తనను పార్లమెంట్ కి పంపించాలని కోరారు.

## ప్రజా ఆరోగ్యం పై సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండదు

- రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్



**ఖమ్మం మార్చి21, ( నినాదం న్యూస్):**
రాష్ట్ర ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ ఖమ్మం జిల్లాను సందర్శించారు. గురువారం కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా వైద్య ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం సందర్శించి జిల్లా వైద్య శాఖ ప్రోగ్రాం అధికారుల సమావేశంలో పాల్గొని జిల్లాలో అమలు అవుతున్న ఆరోగ్య కార్యక్రమాలైన, మాతా శిశు సంక్షేమ కార్యక్రమం, ఇమ్యూనైజేషన్ కార్యక్రమం, జాతీయ ఆరోగ్య మిషన్, జాతీయ కీటక జానిత రోగ నివారణ కార్యక్రమం, జాతీయ కుష్ఠు నివారణ కార్యక్రమం, అసంక్రమణ వ్యాదుల నివారణ కార్యక్రమం మొదలైన కార్యక్రమాల పై రివ్యూ చేసారు. ప్రోగ్రాం అధికారులు కార్యక్రమ అమలులో నిబద్దత పాటించి అమలు పరచాలని అప్పుడే ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందుతాయని ఆయన చెప్పారు. జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలులో అధికారులు చొరవ చూపి అమలైన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి జిల్లాను రాష్ట్రంలో నెంబర్ వన్ గా ఉంచాలని ఆయన తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రి లలో సీ సెక్షన్ ఆపరేషన్ లు తగ్గించి సాధారణ ప్రసవాలను పెంచే విదంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ లు డాక్టర్ సైదులు, డాక్టర్ సీతారం, డి.ఐ.ఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ చందు నాయక్, డి.ఎల్.ఓ డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ భాస్కర్ నాయక్, డెమో కాశీనాధ్, ఎన్ హెచ్ ఎం డి పి ఓ నీలోహన మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎన్నికల నియమాలకనుగుణంగా పనిచేయాలి

- అదనపు కలెక్టర్ మధుసూదన్




**ఖమ్మం, మార్చి 21:( నినాదం న్యూస్ ):**
లోక్‌సభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, ప్రింటింగ్ ప్రెస్, పెట్రోల్‌బంక్, గోల్డ్ షాపుల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్‌సభ సాధారణ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి రాజకీయ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణ పనులు చేయాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ తేది సమీపిస్తున్నందున వివిధ రాజకీయ పార్టీలు తమ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్ లకు వస్తారని, అయితే అనుమతి పొందిన వాటిని మాత్రమే ముద్రించాలని ఆయన అన్నారు. పార్టీలు తాము ప్రచురించవలసిన వివరాలకు సంబంధించిన అంశాలను నిర్ణీత ప్రోఫార్మాలలో సమర్పించాలని, అట్టి వాటిని పరిశీలించి అనుమతించడం గాని, తిరస్కరించడం గాని జరుగుతుందని తెలిపారు. పోస్టర్లు గాని, కరపత్రాలు గాని, ఇతర ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రించుటకు ముందుగా ఇద్దరు వ్యక్తులు తనకు పబ్లిషర్ తెలిసినట్లుగా ధృవీకరిస్తూ ఇచ్చిన డిక్లరేషన్ కాపి రెండు పత్రాలను పబ్లిషర్ నుండి పొందిన తరువాతనే సదరు ప్రింటరు ముద్రణకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రచురించే ప్రచార సామాగ్రిపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా, సెల్ నెంబర్, ప్రచురణ ప్రతుల సంఖ్య, ప్రచురించే అభ్యర్థి పేరు, చిరునామా వివరాలు తప్పని సరిగా ముద్రించాలని తెలిపారు. ముద్రితమైన ప్రచార సామాగ్రి ప్రతి పై ప్రింటర్ మెటీరియల్ డిక్లరేషన్ తో పాటు సూచించిన ప్రొఫార్మాలో ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య, ప్రింటింగ్ చేయడానికి వసూలు చేసిన మొత్తం (ధర)కు సంబంధించిన వివరాలను సమర్పించాలని ఆయన తెలిపారు. ప్రింటింగ్, పబ్లిషర్ పేరు లేకుండా ఎన్నికల అంశాలతో ముడిపడిన పోస్టర్లు, కరపత్రాలు,ఇతర ప్రచార సామాగ్రిని ముద్రించినా, నిర్దేశించిన సంఖ్యకు మించి ముద్రించినా ఎన్నికల ప్రవర్తనా నియమావళిలోని ప్రజాప్రాతినిధ్య చట్ట ప్రకారం చర్యలకు గురి కావాల్సి ఉంటుందని అన్నారు. పెట్రోల్ బంక్, గోల్డ్ షాపుల నిర్వాహకులు రోజువారి లావాదేవీల వివరాలు, డబ్బు లావాదేవీలు జరిపే వారి వివరాలు తెలియజేసి వాటికి సంబంధించిన విక్రయాలు నగదుకు సంబంధించి వివరాలు తెలియాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి మురళీధర్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ ప్రింటింగ్ ప్రెస్, పెట్రోల్ బంక్, గోల్డ్ షాపుల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30 నుంచి జాతీయస్థాయి పద్య నాటక, సాంఘిక నాటక పోటీలు



**మిర్యాలగూడ, మార్చి 21 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర బాషా సంస్కృతిక శాఖ, మిర్యాలగూడ సంస్కృతిక కళాకేంద్రం సంయుక్తంగా నందిని నాటుకోత్సవాలు-2023, ఈనెల 30 నుంచి జాతీయస్థాయి పద్య నాటక, సాంఘిక నాటిక పోటీలు నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతి (మినీ రవీంద్ర భారతి) ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి ఆర్గనైజర్ కార్యదర్శి పరిమి రామావతారం, ప్రచార కార్యదర్శి మామిడాల ఉపేందర్, సభ్యులు డి. శ్రీనివాస శర్మ, పి రాములు తెలిపారు. మిర్యాలగూడలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జాతీయ నాటోత్సవాలను ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్ లోని కళాభారతి లో మార్చి 30 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయస్థాయి పోటీలలో ప్రదర్శనకు గాను పద్య నాటకాలు తొమ్మిది సాంఘిక నాటికలు 12 ప్రాథమిక పరిశీలనలో ఈ ఎంపిక చేయడం జరిగిందన్నారు. జాతీయస్థాయి పోటీలలో ప్రదర్శనలో పాల్గొన్న వారికి పద్య నాటకాలకు రూ 40 వేలు, సాంఘిక నాటికలకు రూ. 20 వేలు ప్రదర్శన అనంతరం పారితోషికం అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పోటీలలో ప్రతి ప్రథమ బహుమతి పొందిన పద్య నాటకం రూ 50 వేలు, ద్వితీయ బహుమతి రూ 40 వేలు, తృతీయ బహుమతి రూ. 30 వేలు, సాంఘిక నాటికలకు ప్రథమ బహుమతి 25 వేలు, ద్వితీయ బహుమతి రూ 20 వేలు, తృతీయ బహుమతి రూపం 15 వేలు నగదు పారితోషికంతో పాటు "నందిని" (గోవు) అవార్డు "బంగారు", "వెండి", "రాగి" వి బహుమతులు, సర్టిఫికెట్లు, అందజేయనున్నట్లు వారు తెలియజేశారు. ప్రారంభ, ముగింపు వేడుకలలో బాలబాలికల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

**శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు**

మిర్యాలగూడ పట్టణంలోని వినాయక నగర్‌లో ఈనెల 25 నుంచి 27 వరకు వింశతి తమ వార్షిక 20వ సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు శ్రీ వినాయక సేవా సంస్థ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి తెలిపారు.

## పరీక్ష కేంద్రం ఆకస్మిక తనిఖీ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 21 (నినాదం న్యూస్)**
సూర్యాపేట పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాల పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఆకస్మిక తనిఖీని నిర్వహించారు. విద్యార్థులకు ఏర్పాటుచేసిన పరిస్థితులను పరిశీలించారు. మూడవ అంతస్తులో పరీక్ష కేంద్రాన్ని నిర్వహించడం వల్ల విద్యార్థులు ఇబ్బందికి గురవుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి పరీక్ష కేంద్రానికి పంపాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంఈఓ శైలజ ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 17 వేల రూపాయల నగదు పట్టివేత



**తుంగతుర్తి, మార్చి 21 (నినాదం న్యూస్)**
లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేసిన పోలీసులు సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న డబ్బును స్వాధీనం చేసుకుంటున్నారు. గురువారం రోజున వాహనాల తనిఖీలో భాగంగా జిల్లా సరిహద్దు ప్రాంతమైన కుంటపల్లి శివారులోని చెక్ పోస్ట్ వద్ద 1,70,000 రూపాయల నగదు తరలింపుకు ఎలాంటి పత్రాలు చూపించకపోవడంతో అట్టి నగదును సీజ్ చేశామని మద్దిరాల ఎస్సై మధు నాయుడు తెలిపారు.

## చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 21 (నినాదం న్యూస్)**
సూర్యాపేట పట్టణంలోని రద్దీ ప్రదేశాలలో ఏర్పాటుచేసిన చలివేంద్రాల ను సద్వినియోగం చేసుకోవాలని సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్ అన్నారు. గురువారం సుధాకర్ పివిసి ఆర్థిక సహకారంతో సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సుధాకర్ పివిసి సంస్థ ఎంతోమందికి జీవన భృతి కల్పించడమే కాకుంట అనేక సేవా కార్యక్రమాలు , నిర్వహిస్తుందని అన్నారు. తమ వంతుగా చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు.

## దేశాయిపేటలో పోషణ పక్వాడ్ కార్యక్రమం



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 21 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో ని వరంగల్ 12వ డివిజన్ దేశాయిపేట అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అంగన్వాడి సూపర్వైజర్ జక్కుల లావణ్య మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, తల్లులు, పిల్లలకు సమతుల ఆహారం, పరిశుభ్రత, పరిశుభ్రమైన ఆహార తయారీ గురించి వివరించారు.ముఖ్యంగా మహిళలకు రక్తహీనతకు గల కారణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు.ఆహారంలో చిరుధాన్యాల ప్రత్యేకతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ గంగ, కళావతి, స్వర్ణలత, సుజాత, శారద, ఆయాలు, మహిళలు పాల్గొన్నారు.

# పాట ప్రజల పక్షాన నిలబడాలి



**కోదాడ టౌన్, మార్చి 21 (నినాదం న్యూస్)**
స్థానిక లాల్ బంగ్లాలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు నాగన్న పాల్గొని మాట్లాడుతూ కళాకారులు ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకలై ఉండాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ కలాలను, గళాలను శ్రామిక వర్గ ప్రయోజనాల కోసం అంకితం చేసిన వారే నిజమైన కళాకారులని అన్నారు. దేశంలో ఫాసిస్టు ప్రమాదం కారు మబ్బులా కమ్ముకుంటుందని రాజకీయాల్లోకి మతాన్ని చొప్పిస్తు ప్రజల మధ్యన విద్వేషపు అగాధాన్ని సృష్టిస్తున్నారని అన్నారు. గత చరిత్రను వక్రీకరించే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఫాసిస్టు శక్తులను ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని అన్నారు. నీళ్లు లేక పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతాంగాన్ని నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, గ్రామాల్లో తాగునీటి కొరతను తీర్చేందుకు చెరువులు నింపాలని తెలియజేశారు. ఈ సమావేశంలో అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంచనపల్లి సైదులు,సహాయ కార్యదర్శి ఎర్ర ఉమేష్, ఉపాధ్యక్షుడు బొల్లె వెంకన్న, కోశాధికారి గండు నాగేశ్, పశ్య నర్సిరెడ్డి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సరఫరాలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 21 (నినాదం న్యూస్)**
వేసవికాలం దృష్ట్యా జిల్లా ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి జిల్లాలోని 461 గ్రామపంచాయతీలు, మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ, తొర్రూరు, మున్సిపల్ ఏరియాలలో ప్రజలకు అందిస్తున్న త్రాగునీటి పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 461 గ్రామపంచాయతీలు, 4 మున్సిపాలిటీల పరిధిలో క్షేత్రస్థాయిలో ప్రజలకు త్రాగునీరు (మిషన్ భగీరథ) ద్వారా అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఎక్కడైతే నీటి కొరత ఉన్నచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీటి సరఫరా అందించాలనీ సమ్మర్ యాక్షన్ ప్లాన్ను రూపొందించాలని, తాగునీటి సరఫరా నిరంతరం అందించాలని, త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా బోరు బావులు, హ్యాండ్ పంపులు మరమ్మతులు చేపట్టాలని, నీటి వనలరులపై నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ట్రైబల్, వెనుకబడిన తరగతులు తదితర వసతి గృహాల్లో నిరంతరం త్రాగునీరు అందించాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మిషన్ భగీరథ (గ్రిడ్) ఈఈ సురేందర్, డిపివో హరి ప్రసాద్, మిషన్ భగీరథ (ఇంట్రా) కృష్ణారెడ్డి, డోర్నకల్, తొర్రూరు, మరిపెడ, మహబూబాబాద్, మున్సిపల్ కమిషనర్లు నరేష్ రెడ్డి, శాంత కుమార్, వెంకటేశ్వర్లు, రవీందర్, బిసి, ఎస్సి, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ నరసింహస్వామి, బాలరాజు, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రైతాంగాన్ని మోసం చేస్తుంది




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 21 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుంట ప్రజలను మోసం చేస్తుందని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట మండలం యర్కారం, దుబ్బ తండ, రేఖ్య నాయక్ తండాలో ఎండిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎస్సారెస్పీ ఫేస్ టు ద్వారా నీళ్లు ఇస్తామంటేనే రైతులు పంటలు వేశారని కానీ నీరు ఇవ్వకుంట కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందని విమర్శించారు. ప్రతి రైతు 25 వేల నుండి 30 వేల వరకు పెట్టుబడి పెట్టి ఆగమయ్యారని అన్నారు. రైతుబంధు రాలేదని ప్రశ్నించిన రైతును మంత్రి చెప్పు తీసుకొని కొడతా అనడం దుర్మార్గమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పంట పొలాలు ఎండి పోతున్నప్పటికీ మంత్రులు కనీసం సమీక్ష చేయడం లేదని పేర్కొన్నారు.

# ఉపాధిహామీ పనులను పరిశీలన



**పలిమెల, మార్చి 21 (నినాదం న్యూస్)**
పలిమెల మండలం మోడేడు గ్రామపంచాయతీలో జరిగే ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో శ్రీనివాస్ వేసవికాలం ముదురుతున్నందున కూలీలందరూ ఉదయం పూట వచ్చి పనులు చేసుకోవాలని జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం 100 రోజులు కంప్లీట్ చేసుకోవాలని ఉపాధి హామీ ద్వారా వచ్చే డబ్బులతో అదనపు ఆదాయం వస్తుందని ఉపాధి హామీ లబ్ధిదారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపీఓ సునీత ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీకాంత్ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్ స్వరూప పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ



**మిర్యాలగూడ, మార్చి 21 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని గురువారం ఆకస్మికంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సందర్శించి ఉదయం రావాల్సిన డాక్టర్లు సమయానికి ఆసుపత్రిలో లేకపోవడంతో అధికారులకు ఫోన్ చేసి హెచ్చరించారు. ఆసుపత్రిలోని మహిళ, ప్రసూతి, క్యాజువలిటీ, చిన్న పిల్లల వార్డులు కలియ తిరిగారు. అలాగే ఆసుపత్రి పరిసరాలు, రోగులు ఉండే వార్డులన్నీ పరిశుభ్రంగా ఉంచాలని వారిని ఆదేశించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు ఉండాలని ప్రభుత్వం ఆదేశాలు ఇస్తుంటే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హాస్పిటల్ వైద్యులు, సిబ్బందిపై మండిపడ్డారు. ఆసుపత్రిలో ఉన్న గ్రామస్థులు, రోగులతో మాట్లాడారు, వైద్యం ఎలా జరుగుతున్నదని అడిగి తెలుసుకున్నారు.

## ఉద్యోగులకు బదిలీ సహజం

- ఎస్సై వెంకట్ రెడ్డి



**తుంగతుర్తి, మార్చి 21 (నినాదం న్యూస్)**
ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమని నాగారం మండలం ఎస్ఐ పి వెంకట్ రెడ్డి అన్నారు.గురువారం నాగారం మండలం పోలీస్ స్టేషన్లో రైటర్ గా ఐదు సంవత్సరాల ఎనిమిది నెలల కాలం పాటు పని చేసిన చామల రమేష్ బదిలీ పై తిరుమలగిరి కి వెళ్తున్న సందర్భంగా ఆయనను స్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి,పోలీస్ సిబ్బంది శాలువాతో పూలమాలతో సన్మానించారు.ఎస్సై మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహిస్తూ ప్రజల నుంచి ప్రశంసలు అందుకున్నారని అని అన్నారు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవలు చేసిన వారికి సమాజంలో గుర్తింపు లభిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో జమీందారు వల్కి వెంకన్న,లింగయ్య, సతీష్, నారాయణ రెడ్డి,రమణ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో శ్రీనివాస్



**పలిమెల, మార్చి 21 (నినాదం న్యూస్)**
పలిమెల మండలం మోడేడు గ్రామపంచాయతీలో జరిగే ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో శ్రీనివాస్ వేసవికాలం ముదురుతున్నందున కూలీలందరూ ఉదయం పూట వచ్చి పనులు చేసుకోవాలని జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం 100 రోజులు కంప్లీట్ చేసుకోవాలని ఉపాధి హామీ ద్వారా వచ్చే డబ్బులతో అదనపు ఆదాయం వస్తుందని ఉపాధి హామీ లబ్ధిదారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపీఓ సునీత ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీకాంత్ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్ స్వరూప పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దండి నివారణకు పటిష్ట చర్యలు



**నూతనకల్, మార్చి 21 (నినాదం న్యూస్)**
వేసవిలో గ్రామీణ ప్రజలకి త్రాగునీటి ఎద్దండి రాకుండా చూడాలని తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం పలు గ్రామాలలో క్షేత్రస్థాయిలో ఆర్డబ్ల్యూఎస్ ఏయి గుండ్రావుతో హ్యాండ్ పంపులు, ప్రభుత్వ బోర్లు సందర్శించారు. తాసిల్దార్ మాట్లాడుతూ మూడు నెలల పాటు ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తాగునీటి జాగ్రత్తగా వినియోగించుకోవాలని ప్రత్యేకించి త్రాగునీటిని వృధా చేయవద్దని ఇల్లు శుభ్రం చేసుకున్నందుకు ఇతర పనులకు త్రాగునీటిని వాడొద్దని లీకేజీలు ఉన్నచోట వెంటనే అరికట్టాలని ఆదేశించారు. నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అందరు బాధ్యతగా పనిచేయాలని కోరారు. అవసరం ఉన్నచోట హ్యాండ్ పంపులు,బోర్ వెల్స్ ద్వారా నీటిని అందించే ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం పట్ల అవగాహన



**చింతపల్లి, మార్చి 21 (నినాదం న్యూస్)**
మండలంలోని తీదేడు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం పట్ల గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఎలుగాపురి అంజమ్మ మాట్లాడుతూ చిరు ధాన్యాల ప్రాముఖ్యత ,వాటి ప్రాధాన్యతపై సమగ్రంగా వివరించారు. కిశోర బాలికలు రక్తహీనత బారిన పడకుండా వారానికి ఒక సారి ఐరన్ మాత్రలు వేసుకోవాలని అమె సూచించారు. గర్భిణి స్త్రీలు తాము తీసుకునే ఆహారంలో పప్పుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యలు, పండ్లు, పాలు, మాంసం, తదితర పదార్థాలు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు ఎర్రాడి వెంకటమ్మ, స్వప్న, లక్ష్మీ, కవిత, ఆయాలు, ఆశ వర్కర్స్ అంజమ్మ, భాగ్యమ్మ, బాలింతలు, పిల్లల తల్లులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పకృతి మాత్రమే శాశ్వతం

వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 21 (నినాదం న్యూస్)



ప్రకృతి మాత్రమే శాశ్వతమైనదనే సత్యాన్ని గుర్తిస్తే, మానవ మనుగడకు ఆధారంగా నిలుస్తున్న అడవులను జాగ్రత్తగా కాపాడుకునేలా ఉద్యమించేందుకు ప్రేరణ లభిస్తుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రకృతిని సంరక్షిస్తూ, ప్రకృతితో మమేకమై జీవించడమే అర్థవంతమైన జీవితమని మంత్రి తెలిపారు. ప్రపంచ అటవీ దినోత్సవాన్ని (మార్చి 21) పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ తన భావాలను పంచుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరిత యజ్ఞంలో భాగస్వాములైన అటవీ శాఖ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సంఘాలు, ప్రజలకు మంత్రి సురేఖ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు ఉండేలా చూడాలి

- జిల్లా కలెక్టర్ తేజస్సునందులాల్ పవర్



వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 21 (నినాదం న్యూస్)

అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన కనీస మౌలిక సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలను కొరకు గురువారం ఉదయం ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని దాదాపు అన్ని పోలింగ్ స్టేషన్లను రూట్ వారీగా తిరుగుతూ పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల ముందలి తాండా పోలింగ్ కేంద్రం సంఖ్య 13, వెనకి తండా 12, మామిడిమాడాలో 10, 11, సలకెలాపూరులో 15, 16, అప్పరెడ్డిపల్లిలో 17,18 మల్కిమియాపల్లిలో 20, బొడు గట్టు తాండా లో 19/ఎ, రోడ్డు మీది తాండాలో 23 పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల జాబితాలను పరిశీలించారు. డూప్లికేట్ ఓట్లు ఏమైనా ఉన్నాయా అని బి.ఎల్. ఒ లను అడిగి తెలుసుకున్నారు. 85 సంవత్సరాల వయస్సు దాటిన వారిని, దివ్యాంగుల పేర్లను జాబితాలో మార్కింగ్ చేయాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో కనీసమౌలికసదుపాయాలు(లైట్లు, ఫాన్స్, తాగు నీరు, మరుగుదొడ్లు, ర్యాంప్) వంటి మౌలికవసతులు ఉండే విధంగా చూసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ల సందర్శనలో భాగంగా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలను సైతం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలకు విద్యార్థులు వంద శాతం హాజరయ్యేలా చూడాలని, బడి బయట పిల్లలు ఎవరూ ఉండకూడదని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచేలా కృషి చేయాలని చెప్పారు. మామిడిమాడ, వెనికి తండా, ముందరి తాండ పాఠశాలల్లోని విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలను పరిశీలించారు. గణితం, తెలుగు అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. వెనికి తండా అంగన్వాడీ లో స్టాక్ రిజిస్టర్, పోషకహార సామాగ్రిని నిలువలను పరిశీలించారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు పరిష్కారం చేయాలనిఅధికారులనుఆదేశించారు. ఘనపూర్ ఎమ్మార్వో ఆర్. పాండు, ఎంపీడివో టి. వెంకటాచారి, అయా పాటశాలల ఉపాధ్యాయులు ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి విజయవంతం చేయాలి

- పూలే, అంబేద్కర్ సేవా రత్న అవార్డులు పంపిణీ
- అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్



మల్హర్, మార్చి 21 (నినాదం న్యూస్)

భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకుని అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజున మహనీయుల ఆశయ సాధనలో కృషి చేస్తున్న వారిని గుర్తించి పూలే–అంబేద్కర్ సేవా రత్న అవార్డులు ఇవ్వడం జరుగుతుందని అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ తెలిపారు. గురువారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో అంబేద్కర్ జయంతి ఉత్సవాల,పూలే,అంబేద్కర్ సేవా రత్న అవార్డుల ఆహ్వాన కరపత్రాలను సొసైటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింగమల్ల మాట్లాడారు మెరుగైన సమాజ నిర్మాణం కోసం,మహనీయుల ఆశయ సాధన కోసం సొసైటీలో ఉన్న వనరుల మేరకు మహనీయుల జయంతి,వర్ధంతి వేడుకలు నిర్వహిస్తూ, వారి జీవిత చరిత్ర గ్రంథాలు,పేద విద్యార్థులకు విద్య ఆర్థిక పరంగా ఆదుకోవడం, సామాజికంగా సేవలందించే వారిని ఘనంగా సన్మానించి,అవార్డులు ఉచితంగా అందజేయడమే. సొసైటీ లక్ష్యమన్నారు. ఈ జయంతి ఉత్సావాల్లో సొసైటీ సభ్యులు, అంబేద్కర్ వాదులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు,అంబేద్కర్, విద్యార్థి సంఘాలు, కుల,మత, వర్గ, తేడా లేకుండా సంబడ వర్ణం ఈ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఏవైయు కాళేశ్వరం జోనల్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్,ఏడబ్ల్యుయు జిల్లా అధ్యక్షురాలు,ఏవైయు జిల్లా ఉపాధ్యక్షుడు కేశారపు సురేందర్,ఏఏవ్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్ర సారయ్య,ఏడబ్ల్యు కాటారం సబ్ డివిజన్ అధ్యక్షురాలు కొండూరి మమత, మండల ఉపాధ్యక్షురాలు ఎడ్ల పొసక్క,ఏవైయు జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్,కాటారం ఏవైయు కాటారం అధ్యక్షుడు వెల్పేల మహేందర్,కార్యకర్త బిర్నేని అఖిల్ పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ మూతపడుతుంది

- ఆ పార్టీ పార్లమెంట్ ఎన్నికలలో ఒక్క సీట్ కూడా గెలవడం గగనమే
- రైతులు ఎవరు కూడా నిరాశ నిస్పృహలకు గురికావద్దు
- పంట నష్టం జరిగిన రైతులకు ఎకరానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం
- జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు

నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 21 (నినాదం న్యూస్)

రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ ఖావడం ఖాయమని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గల్లంతు అవుతుందని, ఒక్క సీట్ కూడా గెలువడం గగనమేనని రానున్న రోజుల్లో బీఆర్ఎస్ మూతపడుతుందని జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇటీవల ఉమ్మడి జిల్లాలో అకాల వర్షం వలన నష్టపోయిన రైతులను , పంట పోలాలను బుదవారం జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. సాయంత్రం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడుతూ ఆకాల వర్షాల వలన పెద్ద ఎత్తున పంటలు దెబ్బతిని రైతులు ఎవరు కూడా నిరాశ నిస్పృహలకు గురికావద్దు, నష్టం జరిగిన రైతులందరికీ పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. రైతు సోదరుల ఆత్మైస్థైర్యం దెబ్బతినొద్దని ఆలోచించి సీఎం రేవంత్ రెడ్డి పంట నష్టంపై సర్వే చేయాలని అధికారులను ఆదేశించారని, పంట నష్టం జరిగిన రైతులకు ఎకరానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించినట్లు మంత్రి జూపల్లి తెలిపారు. రైతుల సంక్షేమం కోసం పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తున్నాం అని ఈ సందర్భంగా తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కరువు వచ్చిన, వరదలు వచ్చిన, అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్న గత పదేళ్లలో ఏనాడు కూడా పంట నష్టం కింద సాయం చేయలేదు. రైతులను ఆదుకోలేదు. కనీసం పంట నష్టంపై నివేదికలు కూడా తెప్పించలేదు అని గుర్తు చేశారు. రైతు భరోసా పథకం ద్వారా 3.5 ఎకరాల లోపు ఉన్న రైతులకు ఇప్పటికే రూ. 4295 కోట్లు నగదు బదిలీ చేశామన్నారు. 69.86 లక్షల రైతులకు గాను 58.66 లక్షల మంది రైతులకు రైతు భరోసా నగదు బదిలీ చేశాం. మిగిలిన రైతులకు కూడా వారం రోజుల్లో డబ్బులు వారి ఖాతాల్లో వేస్తాం అని తెలిపారు. ఓ పక్కన రైతు సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటూనే మరోవైపు మూడు నెలల స్వల్ప కాలంలోనే ఆరు గ్యారంటీలను అమలు చేసిందని గుర్తు చేశారు. ఇప్పటి వరకు 30 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం, ఒకటో తారీకునే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు



చెల్లిస్తున్నాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందని ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి 8 లక్షల కోట్ల అప్పులు మిగిల్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయిన, అధిక వడ్డీ భారమైన ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే.. ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్నాం అని మంత్రి అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు,చైర్మన్ కోపరేటీవ్ యూనియన్ కార్పోరేషన్ లిమిటెడ్ మానాల మోహన్ రెడ్డి,నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా, ఆర్. భూపతి రెడ్డి , ఉర్దూ అకాడమి చైర్మెన్ తాహేర్ బిన్ హందాన్, బాన్సాడ ఇంఛార్జి రవీందర్ పాల్గొన్నారు.

## శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 21 (నినాదం న్యూస్)

పార్లమెంట్ ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ కోరారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జిల్లాకు కేంద్ర బలగాలు రాగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజలు ధైర్యంగా వచ్చి ఓటు హక్కును వినియోగించు కోవాలనే సదుద్దేశంతో అవగాహన కొరకు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ కేంద్ర బలగాలతో కలిసి మహబూబాబాద్ తహసిల్దార్ కార్యాలయ సెంటర్ నుండి అండర్ బ్రిడ్జి మీదుగా మదర్ తెరిస్సా స్టేట్యూ, బస్సు స్టేషన్, జింకల సెంటర్, అయ్యప్ప టెంపుల్, మీదిగా తిరిగి తహసిల్దార్ సెంటర్ వరకు పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలకు సంబంధించి జిల్లాకు కేంద్ర బలగాలు వచ్చాయని త్వరలో మరిన్ని బలగాల వస్తాయని అన్నారు. రాబోయే ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుండే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. జిల్లాలో మొత్తం 1783 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో కొన్నింటిని సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించడం జరిగింది అన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామంలోని ప్రజలంతా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉన్నప్పుడే గ్రామము, జిల్లా అభివృద్ధి చెందుతుందని కావున ప్రజలంతా వర్గ బేధాలు లేకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని ఒకరికి ఒకరు కలిసి మెలిసి సామరస్యంగా ఉండాలని తెలిపారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కవాతు అనంతరం పారామిలిటరీ సిబ్బంది మరియు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ.. ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్లైన్స్ ప్రకారం విధులు నిర్వహించాలని, పారామిలిటరి దళాల అధికారులకు ఎన్నికలకు సంబంధించి తగు సూచనలు చేశారు. ఈ కవాతులో జిల్లా అదనపు ఎస్పీ జోగుల చెన్నైయ్య, ట్రైనీ ఐపీఎస్ పందరి చేతన్, డిఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 21 (నినాదం న్యూస్)

హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు గురువారం పర్వతగిరి మండల పరిధిలోని గోపనపల్లి,కొంకపాక గ్రామం నుంచి,14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నుంచి మచ్చెర్ల స్టాలిన్, బండారి రమేష్, బిఆర్ఎస్ పార్టీ నుంచి సుమారు 100 మందిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు:**

గోపనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు మిట్టపెల్లి నాగార్జున, మల్లికార్జున గుడి ఛైర్మన్ బెల్లం రాధిక, రాజు, మాజీ సర్పంచ్ నాంపల్లి అశోక్, మాజీ వార్డ్ సభ్యులు నాంపల్లి కుమార స్వామి, మంద దేవేందర్, మాజీ ఎంపిటిసి జన్ను సారమ్మ, యాకయ్య, మల్లికార్జున స్వామి దేవస్థాన మాజీ చైర్మన్ బోయిని బొంథ్యాలు, బిఆర్ఎస్ యూత్ లీడర్ లు గొల్లపల్లి శ్రీధర్, నాంపల్లి అనిల్ రాజ్, బోయిని రవి కుమార్. జన్ను సాయిలు, మంద కనకయ్య, మంద యాకయ్య, నరుకుడు నవీన్, నరుకుడు యాకయ్య, బెల్లం కుమార స్వామి, భాషిపాక యాకయ్య, నాంపల్లి రవికుమార్, మంద వంశి, నాంపల్లి కుమార స్వామి,ఆకారపు అన్నయ్య, ఇల్లందుల సుధాకర్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ కండువా కప్పు కోవటం జరిగినది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు పిన్నంటి అనిల్ రావు, మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రతన్ రావు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 21 (నినాదం న్యూస్)

వచ్చే హరిత హారానికి మొక్కలు వనపర్తి జిల్లా నుండే వడుకునె విధంగా నర్సరీల్లో మొక్కలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం ఉదయం పెద్దమందడి మండలం జంగమయాపల్లి గ్రామ పరిధిలోని అటవీ శాఖ నర్సరీని సందర్శించి పరిశీలించారు. వేసవిలో మొక్కలు ఎండిపోకుండా సరైన విధంగా నీరు పోసి ఎప్పటికప్పుడు బ్యాగులు మారుస్తూ మొక్కలను సమీక్షించాలని సూచించారు. వచ్చే హరిత హారం కార్యక్రమానికి జిల్లాకు అవసరమైన మొక్కలు జిల్లాలోని నర్సరీల నుండే వాడుకునే విధంగా చూడాలని సూచించారు. మొక్కల పెంపకం గురించి ఆరా తీశారు. చనిపోయిన వారి స్థానంలో మరోమారు విత్తనాలు వేసి మొక్కలు వచ్చే విధంగా చూడాలని సూచించారు. ఎండాకాలంలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పండ్ల మొక్కల పెంపకంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్



నర్సరీలో పని చేస్తున్న ఉపాధిహామీ కూలీలతో ముచ్చటించారు. వారి పిల్లలు పాఠశాలకు వెళ్తున్నారా లేదా అని ఆరా తీశారు. తమకు దినసరి కూలి పెంచాలని కూలీలు కలెక్టర్ ను కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ కులిలకు దినసరి వేతనం పెరిగే విధంగా కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, ప్రభుత్వం ఆమోదిస్తే తప్పకుండా పెరుగుతుందని తెలియజేశారు.

## నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడండి

- బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే



వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 21 (నినాదం న్యూస్)

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ లో నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. గురువారం ప్రధాన కార్యాలయం లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమీషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు ఆయా డివిజన్ లలో నీటి ఇబ్బందులు తీవ్రం గా ఉన్న సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడానికి 66 డివిజన్ లలో ప్రతి డివిజన్ కు సూక్ష్మ ప్రణాళిక మైక్రో ప్లాన్ తయారు చేయాలని, స్థానికంగా ఉన్న పరిస్థితులపై అవగాహన ఏర్పరచుకొని తగు పరిష్కార మార్గాలతో సిద్ధంగా ఉండాలని, తక్కువ నీరు వచ్చే ప్రాంతాలను (టెయిల్ ఎండ్) గుర్తించాలని,వేసవి కాలం దృష్ట్యా ఆయా డివిజన్ లలో ఎన్ని చేతి పంపులు ఉన్నాయి..? అందులో పనిచేసేవి ఎన్ని..? రిపేరింగ్ దశలో ఎన్ని ఉన్నాయో వాటికి సంబంధించిన ప్రోగ్రెస్ ఉండాలని 2–3 రోజుల్లో మరమత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని,చివరి పాయింట్ వరకు ఉన్న గృహాలకు నీరు అందించాలని, ఇందుకోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలో స్పష్టత ఉండాలని, నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో వాల్వు ల పనితీరు పరిశీలించాలని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈ ఈ లు శ్రీనివాస్, రాజయ్య, డి ఈలు రవికుమార్, సంతోష్ బాబు, సారంగం, కృష్ణమూర్తి, రంగారావు, దేవానంద్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 21 (నినాదం న్యూస్)

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్ లో గల లక్ష్మీ కల్యాణ మండపంలో తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ 1104 జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో జిల్లా అధ్యక్షునిగా కె. రాజేందర్ ను ఎన్నుకోగా, జిల్లా కార్యవర్గ అధ్యక్షునిగా డి సి రాజుని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రఘునందన్, జిల్లా అదనపు కార్యదర్శిగా లింగం ను ఎన్నుకున్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు, లు హాజరవ్వగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈపీఎఫ్, నుండి జిపిఎఫ్ వరకు పెండింగ్లో ఉన్న ప్రమోషన్లను అన్లిమిటెడ్ క్రెడిట్ కార్డులను, అదేవిధంగా కోటి రూపాయల వరకు ఇన్సూరెన్స్ ను మేనేజ్మెంట్ తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## హార్మోన్లు తక్కువగా ఉండడం వల్ల డౌన్ సిండ్రోమ్ భారిన పడుతున్నారు

నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 21 (నినాదం న్యూస్)

పుట్టుకతో శరీరానికి కావలసిన హార్మోన్ సిండ్రోమ్ లు తక్కువగా ఉండడంవల్ల డౌన్ సిండ్రోమ్ బారినపడి శారీరక మానసిక రుగ్మతలకు గురవుతారని పిల్లల వైద్య నిపుణులు ఇందూర్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దామోదర్, నవజాత శిశు వైద్య నిపుణులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నేతి బాలేష్, డాక్టర్ శ్రీశైలంలు పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఇందు అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ , ఇందూర్ మెడికల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ డౌన్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుడైతే ఇలాంటి లోపంతో పిల్లలు జన్మిస్తారో, అలాంటి పిల్లలకు తల్లిదండ్రులు వారి నడవడికను గుర్తిస్తూ ప్రోత్సాహించి సరైన వైద్యం అందించినట్లయితే వారు వారి పనులు చేసుకోవడంతోపాటు మంచి ఉన్నత స్థాయికి కూడా ఎదిగే ఆస్కారం ఉందని వారు తెలిపారు. డౌన్ సిండ్రోమ్ బారిన పడి జన్మించిన చిన్నారులకు ప్రేమాభిమానాలతో ప్రేమగా సమభావంతో చూడడం అలాగే డౌన్ సింధు రావడానికి హార్మోన్లు తక్కువ స్థాయిలో ఉండడం తల్లులు గర్భధారణ సమయంలో సరైన పోషకాహారం తీసుకోకపోవడం వల్ల పిల్లలు ఈ సమస్య తలెత్తుతుందని వారు తెలిపారు. అయితే డౌన్ సింధు బారిన పడ్డారని మానసికంగా తల్లిదండ్రులు కుంగిపోకుండా పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని మంచి శిక్షణ ఇవ్వడం, ఫిజియోథెరపీ చేయించడం ద్వారా పిల్లలు డౌన్ సింద్రోంను అధిగమించవచ్చని వారు చెప్పారు. స్నేహ సొసైటీ స్వచ్ఛంద సంస్థ లాంటివి ఈ డౌన్ సిండ్రోమ్, మానసిక దివ్యాంగుల విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుతూ సరైన ఫిజియోథెరపీ ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ పిల్లల నడవడికను గమనిస్తూ వారికి అనుగుణంగా నచ్చిన విధంగా ప్రోత్సహించడం వల్ల నేడు ఎంతోమంది మానసిక అంద విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల్లో స్థిరపడి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడం జరిగిందని తెలిపారు. స్నేహ



సొసైటీ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, మానసిక దివ్యాంగులు అంద విద్యార్థులు డౌన్ సిండ్రోమ్ పిల్లలు, వారి తల్లిదండ్రులు స్నేహ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# గణితం ఒలంపియాడ్‌లో అల్ఫోర్స్‌కు బంగారు పతకాలు

**కరీంనగర్, మార్చి 21 (నినాదం న్యూస్)**
విద్యార్థులకు నేటి పోటీ ప్రపంచంలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నటువంటి సైన్స్ పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలోని విషయాలను విద్యార్థులకు సమగ్రంగా తెలియజేయాలని తద్వారా సైన్స్ పట్ల అవగాహన పెరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ విభాగంలో పలు విషయాలను నేర్చుకొని పనులను మరియు చదువును సులభంగా నేర్చుకునే విధానాన్ని అలవర్చుకోవాలని తెలుపుతూ ప్రతి ఒక్కరికి సైన్స్ పట్ల కనీస అవగహన ఉండాలని ఎందుకంటే నేటి తరంలో పోటీ పరీక్షలలో సైన్స్ ఆధారిత అంశాలకు ప్రత్యేకమైన స్థానం ఉన్నదని కావున ప్రతి ఒక్కరు అంశాల పట్ల శ్రద్ధ వహించి సాధన చేయాలని కోరారు. విద్యార్థులకు పాఠశాల



ప్రణాళికలో భాగంగా ప్రతి వారానికి ఒకసారి సైన్స్ అంశాల పట్ల అవగాహన కల్పించడానికై పట్టు సాధించడానికై పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి వివిధ దశల్లో పోటీ పరీక్షల సంస్థల వారు నిర్వహించే పోటీ పరీక్షలకు ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో హర్యానాకు చెందిన ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన ఎసఎఫ్ వారు నిర్వహించినటువంటి అంతర్జాతీయ గణిత ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు కె.హావిష్ తేజ, ఎ.విహాన్ కృష్ణ, మెహర్, 3వ తరగతి, జి. జోయల్ డేవిస్, 4వ తరగతి, డి.చంద్రహాస్, కె.రిత్విక్ రెడ్డి, జి.ప్రహాస్ మోహన్, 5 వ తరగతి, శివ స్మరన్, బి. సాయి హార్షిత్, 6 వ తరగతి మరియు తదితర విద్యార్థులు బంగారు పతకాలు సాధించారని హర్షం వ్యక్తం చేసారు. విద్యార్థులకు పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్తులోను మరిన్ని ఉన్నత విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగారి ప్రీతమ్‌ను కలిసిన మైస మహేందర్

- దళిత బంధు రెండో విడత నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి



**జమ్మికుంట, మార్చి 21 (నినాదం న్యూస్)**
రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన నాగారి ప్రీతం ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థి సంఘం నాయకుడు మైస మహేందర్. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన ప్రీతం ను హైదరాబాదులోని గాంధీభవన్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కొరకు ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం నిధులు రెండో విడత రావాల్సి ఉందని హుజురాబాద్ నియోజకవర్గం లోని దళిత ప్రజలు ఎదురుచూస్తున్నారని మీ ఆధ్వర్యంలో వీలైనంత తొందరగా రెండో విడత దళిత బంధు నిధులు ఏర్పాటు చేయాలని వారిని కోరినట్లు మహేందర్ తెలిపారు.

## జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వినోద్ కుమార్



**జగిత్యాల, మార్చి 21 (నినాదం న్యూస్)**
జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీగా వినోద్ కుమార్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేయగా, ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.

## చొప్పదండి పోలీస్ స్టేషన్ తనిఖీ

**కరీంనగర్, మార్చి 21 (నినాదం న్యూస్)**
కరీంనగర్ కమీషనరేట్ రూరల్ డివిజన్ లో గల చొప్పదండి పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేసారు.పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. రానున్న లోక్ సభ ఎన్నికల సందర్బంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేసారు. పోలీస్ అధికారులంతా నిజాయితీగా, నిస్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను ప్రతి ఒక్కరు విధిగా సందర్శించి ఏమైనా లోటు ఉన్నట్లయితే వెంటనే పై అధికారులకు తెలపాలన్నారు. రౌడీషీటర్లు , హిస్టరీ షీటర్లతో పాటుగా గతంలో ఎన్నికల సమయంలో జరిగిన గొడవల ఆధారంగా బాధ్యులను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే బైండోవర్ కాబడి గడువు ముగిసిన వారిని తిరిగి బైండ్ ఓవర్ చేయాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత పోస్టులు పెట్టేవారిని సైతం గుర్తించి వారిని కూడా బైండ్ ఓవర్



చేయాలన్నారు. స్టేషన్ పరిధిలోగల సమస్యాత్మక , సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. అధికారులంతా సమిష్టిగా పనిచేసి ఎన్నికలు ప్రశాంతగా ముగిసేలా కృషి చేయాలన్నారు . ఈ కార్యక్రమం లో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ గౌడ్ , చొప్పదండి ఎస్సై ఉపేందర్ చారి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## యుబీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్యాంప్‌కు విశేష స్పందన




**జమ్మికుంట, మార్చి 21 (నినాదం న్యూస్)**
జమ్మికుంట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంక్ ఆవరణలో గురువారం నిర్వహించిన మెగా క్యాంప్ కు విశేష స్పందన లభించింది. గురువారం నిర్వహించిన మెగా క్యాంపులో యూనియన్ బ్యాంకు లో ఖాత లేని 190 మందికి జీరో బ్యాలెన్స్ ఖాత తెరిచారు. 70 మందికి ప్రధానమంత్రి సురక్ష భీమయోజన,65 మందికి ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమయోజన,45 మందికి అటల్ పెన్షన్ యోజన స్కీం కింద నమోదు చేసినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. ఈ క్యాంప్ విజయవంతానికి బ్యాంకు మిత్రలు కీలక పాత్ర శుక్రవారం రోజు కూడా మెగా క్యాంపు ఉంటుందని ఈ సదవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ దొరస్వామి నాయక్ రీజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ నితీష్ బ్యాంక్ మిత్రలు సమ్మెట అచ్యుత్, ఈర్ల రమేష్, పర్లపెల్లి మమత ఆరెల్లి స్వరూప, ఈర్ల దివ్య తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎంటీవీ యాజమాన్యంపై వన్‌టౌన్‌లో ఫిర్యాదు



**కరీంనగర్, మార్చి 21 (నినాదం న్యూస్)**
సర్దార్ రవీందర్ సింగ్ మీద అసత్య ప్రచారం చేసిన హెచ్ ఎం టీవీ యాజమాన్యం మీద చర్యలు తీసుకోవాలని ఈరోజు కరీంనగర్ లో ఒకటోవ టౌన్ లో పిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎచ్ ఏం టీవీ వారు నా మీద వ్యక్తి గతంగా కక్షతో స్వంత కథనాలను హెచ్ ఏం టీవీ లో ప్రసారం చేస్తున్నారని వారు అన్నారు ఈ వార్తను ప్రసారం చేసిన హెచ్ ఏం టీవీ వారి పైన ఈరోజు ఒకటోవ టౌన్ లో పిర్యాదు ఇవ్వడం జరిగింది హెచ్ ఏం టీవీ వారి పైన అవసరమైతే న్యాయ పరంగా కూడ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి, పొన్నం అనిల్ గౌడ్, పెద్దెల్లి శేఖర్ తదితరాలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మి నృసింహస్వామి కళ్యాణం

**జమ్మికుంట, మార్చి 21 (నినాదం న్యూస్)**
అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి నృసింహ స్వామి కళ్యాణం కనులారా తిలకించేందుకు వేలాది భక్తులు తరలివచ్చారు... ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి ఎర్ర గుట్టల పైన కొన్ని వందల సంవత్సరాల క్రితం స్వయంభుగా వెలిసిన శ్రీ లక్ష్మి నృసింహ స్వామి కళ్యాణం గురువారం ఉదయం ఆలయ ప్రాంగణం సర్వాంగ సుందరంగా శోభిల్లుతు ఉండగా ఆలయ అర్చకులు తెల్లవర్జుల ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోశ్చరణలు, భక్తుల 'నమో నరసింహ' నామస్మరణతో స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిగింది.. స్వామివారి కళ్యాణోత్సవ వేళ భక్త జనమంతా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ఘట్టాన్ని కనులారా తిలకించారు. దివ్య ముహూర్త సమయమైన దేవతామూర్తుల శిరస్సు పై జీలకర్ర బెల్లం పెట్టారు. మంగళ సూత్ర ధారణను పండితులు రమణీయంగా సాగించారు. తలంబ్రాల ఘట్టాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అనంతరం కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. భక్తులకు ఎలాంటి



అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీట్ల చంద్రమౌళి, వైస్ చైర్మన్ మూడేళ్ల రమేష్, క్యాషియర్ చుక్క వెంకటేశ్వర్లు, చిన్న కోమటిపల్లి,మాజీ సర్పంచ్ చెట్ల సరోజన- నాగన్న, ఉపసర్పంచ్ చుక్క రవి,ఆలయ ధర్మకర్తలు చిట్ల శ్రీనివాస్, మూడెడ్ల రమేష్, మూడేడ్ల శ్రీనివాస్, వెల్లి శేషు, బుర్ర రఘు, కొత్తపల్లి శంకర్, గూడెపు రమేష్, మారేపల్లి రాజయ్య, భక్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి



**కరీంనగర్, మార్చి 21 (నినాదం న్యూస్ )**
ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.నేడు జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్వ సభ్య సమావేశం లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దళితుల్లో అత్యంత వెనుకబడ్డ ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గత పదేళ్లుగా అనేక పోరాటాలు చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో లో ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపి అభ్యర్థుల విజయంలో భాగస్వాములమైన విషయాన్నీ గుర్తుచేసారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన అధ్యక్షులు గా సిరిపాటి వేణు.కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన సిరిపాటి వేణు బుడగ జంగం హుజురాబాద్ ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శి గా కనుకుర్తి రాజేష్ సమగర మోచి కరీంనగర్ , ఉపాధ్యక్షులుగా మొలుగు మారుతి గోసంగి కరీంనగర్ ఎన్నుకున్నట్లు జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి ప్రకటించారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా ఔషాదం రవీందర్ గోసంగిని ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యదర్శిగా బాణాల రాజారామ్ డక్కలి గారిని నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయిల లక్ష్మి నర్సయ్య చిందు, నాయకులు తల్వారే పరమేశ్వర్ మాంగ్, మార శంకర్ మాల మాష్టి, తూర్పటి లింగయ్య, చింతల అంజి, బొల్లంపల్లి సాగర్ గోసంగి, తోటపల్లి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజు ప్రశాంతంగా జరిగిన పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్ష

**జమ్మికుంట, మార్చి 21 (నినాదం న్యూస్)**



జమ్మికుంట ఉమ్మడి మండలంలో సోమవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయి. మూడవ రోజు గురువారం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాధికారి విడుపు శ్రీనివాస్ తెలిపారు. ఇంగ్లీష్ పరీక్షకు ఉమ్మడి జమ్మికుంట మండలం నుండి 8 పరీక్ష కేంద్రాలలో 1107 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా ఇద్దరు విద్యార్థులు పరీక్షకు హాజరు కాకపోవడంతో మొత్తం 1105 మంది విద్యార్థులు ఇంగ్లీష్ పరీక్ష రాశారని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని మాస్ కాపీయింగ్ అవకాశం లేకుండా విద్యార్థులు చక్కగా క్రమశిక్షణతో పరీక్ష రాశారని ఆయన తెలిపారు. విద్యార్థులందరూ పరీక్షా సమయానికి అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకొని తమకు కేటాయించిన స్థానంలో కూర్చున్నారని ఎక్కడ కూడా ఎవరికి ఎలాంటి ఇబ్బందులు జరగలేదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని మంచినీటి సౌకర్యం కల్పించారు. పోలీస్ శాఖ తమ సిబ్బందిని అందుబాటులో ఉంచి రక్షణ ఏర్పాట్లు చేశారని ఆయన తెలిపారు.

## ప్రజల్లో ఆత్మస్థైర్యం కల్పించడానికే ఫ్లాగ్ మార్చ్

**జమ్మికుంట, మార్చి 21 (నినాదం న్యూస్)**
రాష్ట్రంలో ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున గ్రామంలోని ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలని పాటించాలని ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్ అన్నారు. గురువారం వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో కేంద్ర బలగాలతో ఆయన ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీణవంక ఎస్సై తోట తిరుపతి జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు గ్రామంలో కవాతు నిర్వహించి ప్రజలకు మీకు అండగా మేమున్నామని ధైర్యాన్ని కల్పించారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని గ్రామాల్లో అందరు కలిసిమెలిసి పార్టీలకు అతీతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలని



గ్రామస్తులు సూచించారు. చట్ట వ్యతిరేకమైన పనులు ఎవరైనా చేస్తే తమకు సమాచారం అందించాలని అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని యువతకు పిలుపునిచ్చారు.

## బైక్ మెకానిక్‌లకు అవగాహన సదస్సు

**కరీంనగర్, మార్చి 21 (నినాదం న్యూస్)**
కరీంనగర్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ కొరకు చర్యలు చేపట్టారు. ఇటీవల యువత కరీంనగర్ రోడ్లపై బైక్ సైలెన్సర్స్ మార్చి ప్రయాణిస్తూ, శబ్ద కాలుశ్యాన్ని కలిగిస్తున్నారని, ఇతర వాహనదారులకు ఇబ్బందికరంగా వ్యవహారిస్తున్నారని తెలిసిందన్నారు. ఈ చర్యలను కట్టడి చేసేందుకుగాను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆదేశాల మేరకు కరీంనగర్ పట్టణంలో వన్, టూ, త్రీ టౌన్ పరిధిల్లో గల బైక్ మెకానిక్ లందరికీ ఆయా ఇన్స్పెక్టర్లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైక్ ల సైలెన్సర్లను మార్చవద్దని సూచించారు. శబ్ద కాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్స్ ని విక్రయించే వారిపై సైతం చర్యలు తప్పవున్నారు. సూచనలు ఉల్లంగిస్తే చట్ట ప్రకారం చర్యలు



తీసుకుంటామ న్నారు. తమవద్దకు వచ్చే నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్లను బిగించేలా చూడాలన్నారు. దొంగ బండ్లుగా అనుమానిస్తే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమాన్ని కరీంనగర్ టౌన్ పరిధిలో గల ఇన్స్పెక్టర్లు సరిలాల్ వన్ టౌన్, విజయ్ కుమార్ల టౌన్ రవి త్రీ టౌన్ లు నిర్వహించారు.

# పటిష్టమైన ప్రణాళికతో రానున్న లోక్‌సభ ఎన్నికల నిర్వహణ

**జగిత్యాల, మార్చి 21 (నినాదం న్యూస్)**
జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో రాబోవు లోక్ సభ ఎన్నికలు జరిగేలా జిల్లా ఎన్నికల అధికారితో, ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేస్తున్నామని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. తద్వారా జిల్లాలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తాం అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టిక్ సర్వైల్లేన్స్ టీమ్ లు, వీడియో టీమ్ లు, ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళిని పాటించాలని కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. ప్రత్యేక ఇంటలిజెన్స్ ద్వారా సమాచారాన్ని సేకరించి ఎలక్షన్ కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్నికల నియమావళిని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల సమక్షంలో, సమన్వయంతో జిల్లా సరిహద్దుల్లో ఉన్న 9 చెక్ పోస్ట్ ల లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా ప్రణాళికతో ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా మొబైల్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడంతో పాటు సర్ప్రైజ్ వెహికల్ చెకింగ్, నాక బంది వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇప్పటివరకు స్వాధీనపరచుకున్న నగదు రూ. 6,80,000 రూపాయలని,లిక్కర్ 239.15 లీటర్ల సుమారుగా అంచనా విలువ రూ.1,44,854 అని,ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నియామవళి అనుసారంగా లైసెన్సు కలిగిన ఆయుధాలు డిపాజిట్ కొరకు అండర్ సెక్షన్ 144 సిఆర్‌పిసి అనుసరించి నిషేధాజ్ఞలు జారీ చేయడం జరిగిందన్నారు. సోషల్ మీడియా పై నిఘా కొరకు ఐటీ సభ్యులతో కూడిన స్పెషల్ అనవసరమైన విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే లేదా ఇతరులను కించపరిచే విధంగా



ఉండేటువంటి పోస్టులు పెట్టే వారిపై వేగవంతమైన చర్యలు తీసుకునేందుకు గాను ఐటీ కోర్ టీం సభ్యులతో కూడిన స్పెషల్ టీం ను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ నందు ఏర్పాటు చేయడం జరిగినది. కావున ఏదైనా వాట్సాప్ గ్రూప్ లో లేదా ఇతర సోషల్ మీడియాలో పెట్టేటువంటి పోస్టులకు వాటి యొక్క గ్రూప్ అడ్మిన్లు బాధ్యత వహించవలసి ఉంటుందని ఎస్పి స్పష్టం చేశారు.

## జిల్లా జడ్జిని కలిసిన ఏఎస్‌పి

**జగిత్యాల, మార్చి 21 (నినాదం న్యూస్)**



జిల్లా జడ్జి నీలిమ ను ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి ఏ ఎస్ పి శుభాకాంక్షలు తెలిపారు. 2021 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన ఆఫీసర్ శివ ఉపాధ్యాయ గత రెండు రోజుల క్రితం జిల్లా డిఐజి జిల్లాకు కేటాయించింది విధితమే.

# అడపాదడపా ఉపవాసం చేస్తున్నారా?




ఇంటర్మీటెంట్ ఫాస్టింగ్(అడపాదడపా ఉపవాసం) వల్ల గుండె జబ్బులు వస్తాయని, స్ట్రోక్ వస్తుందని గత నాలుగైదు రోజులుగా ఎన్నో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మనం ఆహారాన్ని తీసుకున్న వెంటనే నోట్లో నుంచే జీర్ణక్రియ అనేది ప్రారంభమవుతుంది. లాలాజలంలో టయలిన్ అనే ఎన్‌జైమ్ ఉంటుంది. మన జీర్ణాశయంలో 4 గంటల పాటు ఉండి అక్కడ జీర్ణాశయంలో ఉండే హైడ్రోక్లోరిక్ యాసిడ్.. కాలేయం నుంచి వచ్చే కాలేయ రసాలు బైల్ యాసిడ్స్, క్లోమం నుంచి వచ్చే ఎన్‌జైమ్‌లు అన్ని కూడా ఈ ఆహారంతో కలుస్తాయి. ఈ ప్రాసెస్ అంతా జరగడానికి జీర్ణాశయం నుంచి మన ఆహారం బయటకు వెళ్లడానికి 6 గంటల సమయం పడుతుంది. జీర్ణాశయం నుంచి ఆహారం కిందకు వెళ్తేనే మరలా మనకు ఆకలి వేసినట్టు అనిపిస్తుంది. కానీ అక్కడే మనం పప్పులో కాలేస్తాం. అసలైన జీర్ణ వ్యవస్థ.. అసలైన ఆహారం జీర్ణం కావడం 6 గంటల తర్వాతే ప్రారంభమవుతుంది. దీనిని ఇంటర్ డైజెస్టివ్ ఫేస్ అని అంటారు. ఈ ఆహారం జీర్ణకోశం నుంచి కిందకు వెళ్లిన తర్వాత దాదాపు 3 మీటర్ల పొడుగున ఉండే చిన్న ప్రేగుల ద్వారా వెళ్తూ ఉంటుంది. అప్పుడు మన ఆహారంలో ఉన్న పదార్థాల్ని గ్లూకోజ్ గానూ ప్రోటీన్ లాగానే విభజించి వాటిని చిన్న ప్రేగులలో ఉన్న విల్లై ద్వారా అబ్జార్బ్ చేసుకొని అవి మరలా బ్లడ్‌లో కలిసి లివర్‌కు వెళ్లి కొంత స్టోర్ అయ్యి మనకు శక్తిని ప్రసాదిస్తాయి. తరువాత మిగిలిన వ్యర్థ పదార్థాలు పెద్ద ప్రేగులోకి వెళ్లి వీలైనంత నీటిని పీల్చుకొని విసర్జన జరుగుతుంది. ఇలా జీర్ణం కావడానికి మొత్తం 24 గంటల సమయం పడుతుంది. మన శరీరానికి కావలసిన శక్తిని ప్రసాదించేది ఇంటర్ డైజెస్టివ్ ఫేస్ అనే 16 గంటల సమయమే.. మనం చాలామంది జీర్ణకోశంలో ఆహారం ఉంటేనే మనకి శక్తి వస్తుంది అని అనుకుంటాం అది తప్పు. మరి ఈ మధ్య కాలంలో ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ చేస్తే హార్ట్ స్ట్రోక్స్ వస్తాయంటూ వైరల్‌గా మారింది. దీన్ని వైద్యులు కొట్టిపారేశారు. చైనాలో ఓ 200 మందికి ఫోన్ చేసి ప్రశ్నలడిగి, అవే ప్రశ్నలు అమెరికాలో ఉండే 200 మందికి అడిగి ఇక గుండె జబ్బులు వస్తాయి అంటున్నారని.. కానీ వాస్తవానికి దీనికి ఎటువంటి శాస్త్రీయమైన ఆధారాలు జతపరచలేదని.. ఇది ఒక బేసిక్ స్టడీ మాత్రమే కానీ దీనికి ఎటువంటి ప్రామాణికత లేదంటున్నారు. బాగా గమనించినట్లయితే చాలా జంతువులు, పక్షులు అన్నీ కూడా ఒక పూటనే తింటాయని.. మనుషుల మాదిరి చాలాసార్లు తినవంటున్నారు. తక్కువసార్లు తినడం వల్ల జీర్ణ వ్యవస్థకు కొంచెం గ్యాప్ ఇవ్వడం వల్ల పేగులలో ఆహారం బాగా జీర్ణమయ్యి ఇంకా బాగా శరీరంలోకి అబ్జార్బ్ అవుతుంది అంటున్నారు. అందుకే ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ అనేది నిజంగా ఫాస్టింగ్ కాదని మామూలుగా చేయాల్సిన పనే అంటున్నారు. అది కాకపోతే మనం ఎక్కువసార్లు తినడం అలవాటు చేసుకున్నాం. శరీర నిర్మాణంలో జీర్ణాశయం అనేది ఒక స్టోరేజ్ పాయింట్. పాత కాలంలో ఆహారం సదా దొరకదు. కాబట్టి మనకు జీర్ణాశయం అనేది పరిణామ క్రమంలో డెవలప్ అయింది. అనగా మనం ఆహారాన్ని ఒకేసారి తీసుకొని దానిని నిదానంగా కిందికి పంపిస్తూ జీర్ణం జరగడానికి అలవాటు పడిపోయాం. కానీ ఈ మారిన నవీన యుగంలో ఆహారాన్ని బయట స్టోరేజ్ చేసే పరిస్థితి వచ్చింది. కాబట్టి మనకు ఎప్పుడు పడితే అప్పుడు ఆహారం దొరుకుతుంది. అందుకని ఎక్కువసార్లు మనం తినాల్సిన అవసరం లేదంటున్నారు. మనం ఎంత తినాలి అని అనుకుంటే.. అంతా మనకు కావలసిన, మనకు నచ్చిన పదార్థం ఒక పూట తిన్నా గాని 24 గంటలకు సరిపోతుందని అంటున్నారు.

# జుట్టు ఒత్తుగా... పెరగాలంటే...



ఆముదాన్ని ఇలా రాస్తే జుట్టు ఒత్తుగా, పొడుగ్గా పెరుగుతుంది





**నేరుగా వద్దు...** ఆముదాన్ని నేరుగా జుట్టుకి అప్లై చేయొద్దు. ఎందుకంటే ఇది చాలా మందంగా ఉంటుంది. దీంతో కుదుళ్ళకి నూనె చేరదు. దీంతో ఆముదంలోని గుణాలు చేరవు. అందుకే, దీనిని కొబ్బరినూనె, జొజొబా ఆయిల్ వంటి లైట్ ఆయిల్స్‌తో కలిపి అప్లై చేయాలి.

**కుదుళ్ళకి...** చాలా మంది నూనె రాసేటప్పుడు చేసే పొరపాటు ఏంటంటే.. కుదుళ్ళకు రాయరు. కేవలం జుట్టుకి రాస్తారు. కానీ, జుట్టుకి రాసినా రాయకపోయినా కచ్చితంగా కుదుళ్ళకి రాయాలి. అప్పుడే మూలాలు బలంగా పెరుగుతాయి. తలకి రక్త ప్రసరణ పెరుగుతుంది.

ఎంతసేపు ఉండాలి.. అదే విధంగా నూనె రాసిన తర్వాత రాత్రంతా అలానే ఉంచాలా.. గంటసేపు ఉంటే సరిపోతుందా అనే సందేహం కూడా చాలా మందికి ఉంటుంది. కానీ, నిజానికీ ఇది మన శరీర తత్వాన్ని బట్టి ఉంటుంది. రక్తప్రసరణ పెంచడం అందరికీ ఒకేలా ఉండదు. ఇది అందరికీ భిన్నంగా ఉంటుంది.

మీ వీలుని బట్టి మీరు దీనిని చూస్ చేసుకోవచ్చు.



**రోజూ రాయొచ్చా...** రోజూ నూనె రాయడం వల్ల జుట్టు త్వరగా పెరుగుతుందని అనుకుంటారూ. కానీ, ఇది నిజం కాదు. దీని వల్ల తలపై మురికి పేరుకుపోతుంది. ముఖ్యంగా ఆముదాన్ని అసలే రాయొద్దు. వారానికి ఒకటి, రెండు సార్లు సరిపోతుంది.

**ప్యాచ్ టెస్ట్...** కొంతమందికి ఆముదం రాస్తే మంటగా ఉంటుంది. ఆ సమస్య ఉందో లేదో చెక్ చేసుకోండి. చెవి వెనుక కొద్దిగా రాసి అలానే ఉంచండి. చిరాకు, దురదగా అనిపిస్తే రాయొద్దు.

**మసాజ్...** జుట్టు రాసిన తర్వాత కచ్చితంగా వేళ్ళతో మసాజ్ చేయాలి. ఈ విషయాన్ని కచ్చితంగా గుర్తుపెట్టుకోండి. అదే విధంగా, జుట్టు రాసిన వెంటనే జుట్టు పెరుగుతుందను కోవద్దు. దీంతో పాటు కొంతమందికి త్వరగా జుట్టు పెరుగుతుంది. మరికొంతమందికి టైమ పడుతుంది. కాబట్టి, ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోండి.





**గమనిక:** నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

## అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!

బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగని రోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యా నికి మేలు చేసే పొటాషియం ఉంటుంది.

ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌ షధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపు ఉబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు



ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.

# అవని



## కొబ్బరి నీళ్లు తాగితే...

*కొబ్బరి నీళ్ల గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. అందరికీ వీటి గురించి తెలుసు. అందులోనూ ప్రస్తుతం వేసవి కాలం మొదలైంది. చాలా మంది కొబ్బరి నీళ్లనే తాగుతారు. కొబ్బరి నీళ్లలో ఎన్నో ఆరోగ్యకరమైన పోషకాలు ఉన్నాయి. ఇవి శరీరాన్ని చల్లబరుస్తుంది. వేసవి తాపం నుంచి రక్షిస్తుంది. ముఖ్యంగా వేసవిలో కొబ్బరి నీళ్లు తాగితే.. డీ హైడ్రేషన్ సమస్య బారి నుంచి తప్పించుకోవచ్చు. క్రమం తప్పకుండా తరచూ కొబ్బరి నీళ్లు తాగుతూ ఉంటే.. చాలా రకాల సమస్యలకు బైబై చెప్పొచ్చు. అంతే కాకుండా చర్మం కూడా ఆరోగ్యవంతంగా ఉంటుంది. కొబ్బరి నీళ్లు తాగితే శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. తక్షణమే ఎనర్జీ లెవల్స్ కూడా వస్తాయి. అసలట, నీరసం తగ్గుతాయి. మీకు తెలియని ఇంకా చాలా విషయాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.*

**హైబీపీ తగ్గుతుంది:** హైబీబీ ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగితే.. త్వరగా బీపీ కంట్రోల్‌లోకి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. సైంటిస్టులు చేపట్టిన పరిశోధనలో ఈ వివరాలు వెల్లడయ్యాయి.

**డయాబెటీస్ కూడా కంట్రోల్ అవుతుంది:** షుగర్ ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగకూడదని భ్రమలో ఉంటారు. కొబ్బరి నీళ్లలో నేచురల్ షుగర్ ఉంటుంది కాబట్టి.. ఎలాంటి డౌట్ లేకుండా మీరు కొబ్బరి నీళ్లు తాగొచ్చు. పరిమితంగా తాగితే.. షుగర్ అనేది కంట్రోల్ అవుతుంది.

**ఒత్తిడి తగ్గుతుంది:** ప్రస్తుతం ఇప్పుడున్న రోజుల్లో చాలా మంది ఒత్తిడికి గురవుతున్నారు. ఆర్థిక సమస్యలు, ఇంట్లోని సమస్యలు, ఉద్యోగ సమస్యలు ఇలా చాలా రకాల సమస్యలతో ఒత్తిడికి గురి అవుతూ ఉంటారు. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆ ఒత్తిడి నుంచి బయట పడొచ్చు.


**కాలేయం ఆరోగ్యం:** తరచూ కొబ్బరి నీళ్లు తాగడం వల్ల లివర్‌కు చాలా మంచిది. ఇందులో ఉండో పోషకాలు కాలేయాన్ని కాపాడతాయి. లివర్ కణాలు చనిపోతకుండా చేస్తాయి.

**యవ్వనంగా ఉంటారు:** కొబ్బరి నీటిలో అనేక రకాలైన పోషకాలు ఉంటాయి. తరచూ వీటిని తాగడం వల్ల చర్మ సమస్యలు అనేవి దరి చేరకుండా ఉంటాయి. యవ్వనంగా కనిపిస్తారు. కొబ్బరి నీళ్లలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉంటాయి. ఇవి వృద్ధాప్యం రాకుండా చేస్తుంది. కొబ్బరి నీళ్లు తలకు పట్టించడం వల్ల జుట్టు కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

**గమనిక :** ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు **నినాదం** బాధ్యత వహించదు.

# మార్కెట్

## కనీవినీ ఎరుగని రీతిలో పెరిగిన 'బంగారం'



గత కొన్ని రోజులుగా స్వల్ప పెరుగుదల నమోదు చేస్తున్న బంగారం ధరలు ఈ రోజు (గురువారం) తారా స్థాయికి చేరాయి. దీంతో బంగారం కొనాలనుకునే వారు సైతం ఒక్కసారిగా ఉలిక్కిపడుతున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయనేది ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో ఈ రోజు ఒక తులం బంగారం ధరలు రూ.61950 (22 క్యారెట్స్), రూ.67570 (24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. నిన్నటి ధరలతో పోలిస్తే ఈ రోజు 10 గ్రాముల ధరలు వరుసగా రూ. 1000, రూ. 1090 వరకు పెరిగింది.దేశ రాజధాని నగరం ఢిల్లీలో కూడా నేడు బంగారం ధరలు భారీగా ఉన్నాయి. ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్స్ పసిడి ధరలు 61950 రూపాయలు.. 24 క్యారెట్ల ధర 67570 రూపాయలకు చేరింది. నిన్న స్థిరంగా ఉన్న బంగారం ధరలు ఈ రోజు రకంగా రూ. 1000 నుంచి రూ. 1090 వరకు పెరిగింది. చెన్నైలో బంగారం ధరల విషయానికి వస్తే.. 22 క్యారెట్ల తులం బంగారం ధరలు 950 రూపాయలు,


24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు 1040 రూపాయలు పెరిగింది. దీంతో గోల్డ్ రేటు రూ. 62350 (22 క్యారెట్స్ 10 గ్రామ్స్ గోల్డ్), రూ. 68020 (24 క్యారెట్స్ 10 గ్రామ్స్ గోల్డ్)కు చేరింది. వెండి ధరలు బంగారం ధరలు మాత్రమే కాకుండా వెండి ధరలు కూడా ఏకంగా రూ. 1500 పెరిగింది. దీంతో కేజీ వెండి ఈ రోజు (మార్చి 21) రూ. 78500లకు చేరింది. ఢిల్లీ, హైదరాబాద్, గుంటూరు, ప్రొద్దుటూరు, విజయవాడలలో కూడా వెండి ధర రూ. 1500 పెరిగింది.

## వాట్సాప్ వాయిస్ మెసేజ్ టెక్స్ట్‌గా మార్చుకోండిలా..!




గతంలో మెసేజ్ పంపాలంటే ఎస్ఎంఎస్‌లు.. లేదంటే ఈ–మెయిల్స్ ద్వారా సమాచారం మార్పిడి చేసుకోవాలి. ఇప్పుడు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్.. వాట్సాప్, టెలిగ్రామ్ వంటి యాప్‌లు వచ్చిన తర్వాత సమాచారం మార్పిడి తేలికవుతూ వచ్చింది. తాజాగా వాట్సాప్‌లో సుదీర్ఘ సందేశం పంపాలంటే ఆడియో వాయిస్ సందేశం ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. అయినా కొన్ని పరిమితులు ఉన్నాయి. వాయిస్ నోట్ అందగానే వెంటనే అది ప్లే చేసి వినలేని పరిస్థితులు ఉంటాయి. దీనికి పరిష్కారం కోసం వాట్సాప్ కొత్త ఫీచర్ సిద్ధం చేస్తున్నదని వాబీటా ఇన్ఫో తెలిపింది. వాయిస్ నోట్ ట్రాన్స్ స్క్రిప్షన్ పేరుతో వాట్సాప్ కొత్త ఫీచర్ డిజైన్ చేస్తున్నది. దీని సాయంతో వాయిస్ మెసేజ్‌లను టెక్ట్స్‌గా మార్చుకోవచ్చు. ఫలితంగా నోట్ వినకుండానే మెసేజ్ చదివి తిరిగి రిప్లయ్ ఇవ్వవచ్చు. ఇప్పటికే కొందరు ఐఓఎస్ యూజర్లకు అందుబాటులో ఉన్న ఈ ఫీచర్.. త్వరలో ఆండ్రాయిడ్ యూజర్లకూ లభిస్తుంది. కొత్త ఫీచర్ కోసం యూజర్లు అదనంగా 150 ఎంబీ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలి. వాయిస్ నోట్స్ టెక్స్ట్ లోకి మార్చడానికి డివైజ్ స్పీచ్ రికగ్నిషన్ ఫీచర్లను వాట్సాప్ వాడుకోవడంతో ట్రాన్స్‌స్క్రిప్షన్ డివైజ్‌లోనే జరుగుతుందని, యూజర్ల ప్రైవసీకి ఎలాంటి ఇబ్బందులు ఉండవని వాబీటా ఇన్ఫో పేర్కొంది.

## మారుతున్న రాజకీయ ప్రచార పంథా..




సార్వత్రిక ఎన్నికల ప్రక్రియకు సర్వం సిద్ధమవుతోంది. అన్ని రాజకీయపార్టీలు ప్రజలను తమవైపు ఆకర్షించేందుకు పావులు కదుపుతున్నారు. అందులో భాగంగానే ప్రచారసభలతో అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రచారాలతో హోరెత్తిస్తున్నాయి. నేరుగా ఓటర్ల దగ్గరకు వెళ్లేందుకు కొన్నిసార్లు ప్రతి ప్రచారకర్తకు వీలుకాకపోవచ్చు. కానీ ప్రస్తుతం అందరూ స్మార్ట్‌ఫోన్ వాడుతున్నారు. అందులో సోషల్ మీడియా యాప్స్ వినియోగిస్తున్నారు. దాంతో పార్టీలు ప్రచార పంథాను మార్చుకుంటున్నాయి. రాజకీయ పార్టీలు వీటినే ప్రచార సాధనాలుగా ఉపయోగించుకుంటున్నాయి. ఇందులో ఇన్‌ఫ్లూయెన్సర్లదే కీలక పాత్ర. ఎన్నికల సంఘం వెల్లడించిన వివరాల ప్రకారం.. 2019 పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కోసం భాజపా రూ.325 కోట్లు ఖర్చు చేయగా, కాంగ్రెస్ రూ.356 కోట్లు ఖర్చు చేసింది. కొవిడ్–19 పరిస్థితుల తర్వాత సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ల సంఖ్య పెరిగింది. వాళ్లకు ఇచ్చే ప్రత్యేక ఇంటర్వ్యూలను పార్టీ అనుకూల ప్రచారానికి మాధ్యమాలుగా ఉపయోగిస్తున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రచారం లేకుండా గెలిచే పరిస్థితి లేదని పార్టీలు గట్టిగా నమ్ముతున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా జిల్లా, నియోజకవర్గాల వారీగా బృందాలను ఏర్పాటు చేసుకుని ప్రచారంలో ముందుకు సాగుతున్నాయి. టెక్నాలజీ పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో మరిన్ని మార్పులు చోటు చేసుకోబోతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఓటర్లను నేరుగా కలవకుండా.. ఏఐ సాంకేతికతతో సంభాషించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయంటున్నారు. మరోవైపు ఎన్నికల సంఘం కూడా సోషల్ మీడియా ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారించింది. నకిలీ సమాచారం వ్యాప్తి చెందకుండా జిల్లాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి వాటిపై నిఘా పెట్టింది.

## తండ్రిని గెంటేసిన రేమండ్ ఎండీ.. తాజాగా ఆశీస్సులు కోరిన వైనం



నవాజ్‌మోదీ నుంచి విడాకులు తీసుకుంటున్నట్లు ఇటీవల ప్రకటించి వార్తల్లోకెక్కిన రేమండ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ సింఘానియా తాజాగా తన తండ్రి విజయపత్ సింఘానియాను కలిశారు. తండ్రి ఇంటికి వెళ్లి ఆశీస్సులు కోరినట్లు ఈమేరకు గౌతమ్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్‌చేశారు. 'ఈరోజు నాన్నగారు ఇంట్లో ఉండడం, ఆయన ఆశీస్సులు కోరడం సంతోషంగా ఉంది. నాన్న ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను' అని గౌతమ్ సింఘానియా తన తండ్రితో ఉన్న చిత్రాన్ని ఎక్స్‌లో పంచుకున్నారు. 2015లో గౌతమ్‌కు విజయపత్ కంపెనీ పగ్గాలను అప్పగించారు. అనంతరం తనకు నిలువ నీడ లేకుండా చేసేందుకు తన కొడుకు గౌతమ్ దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నాడంటూ విజయ్ సింఘానియా బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ముంబైలో తాను నిర్మించిన 37 అంతస్తుల డూప్లెక్స్ ఫ్లాట్ 'జేకే హౌస్' నుంచి తనను బయటకు గెంటేసి, దానిని సొంతం చేసుకోవాలని తన కుమారుడు చూస్తున్నాడంటూ ఆరోపించారు. దాంతో విజయ్‌పత్ తన కుమారుడికి దూరంగా ఉంటున్నారు. అతడు తన కొడుక్కి అన్నీ ఇచ్చేసి పొరపాటు చేశానని, తల్లిదండ్రులు పిల్లలకు అన్నీ ఇచ్చేముందు చాలా జాగ్రత్తగా ఆలోచించాలని చెప్పారు. తాజాగా గౌతమ్ తండ్రి ఇంటికి వెళ్లి కలవడం చర్చనీయాంశమైంది. కొద్ది రోజుల క్రితం రేమండ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ సింఘానియా తన భార్య నవాజ్ మోదీతో 32 ఏళ్ల వైవాహిక బంధానికి ముగింపు పలుకుతున్నట్లు గౌతమ్ సింఘానియా ప్రకటించారు. తాము వేర్వేరు దారుల్లో ప్రయణిస్తున్నట్లు చెప్పారు. దాంతో విడాకులకు సైతం దరఖాస్తు చేశారు. విడాకులు వ్యవహారం సాఫీగా జరిగేలా గౌతమ్ సింఘానియాకు చెందిన రూ.11,620 కోట్ల విలువైన ఆస్తిలో 75 శాతం వాటాను కుమార్తెలు నిహారిక, నిషాతో పాటు తన కోసం కొంత మొత్తాన్ని ఇవ్వాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో తన మద్దతు కోడలికేనంటూ విజయ్‌పత్ సింఘానియా గతంలో తెలిపారు.



# రానున్న రోజుల్లో మంథని మరింత అభివృద్ధి

## మున్సిపల్ నూతన పాలక వర్గానికి మంత్రి శ్రీధర్ బాబు శుభాకాంక్షలు

**మంథని మార్చి 21( నినాదం న్యూస్):** రాబోయే రోజుల్లో మంథనిని మరింత అభివృద్ధి చేస్తానని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్‌బాబు అన్నారు. మున్సిపల్ అవిశ్వాస పర్వాన్ని విజయ వంతం చేసి, మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి ఎన్నికయిన చైర్మన్ వైస్ చైర్మన్ లు,కౌన్సిలర్లను గురువారం మంత్రి అభినందించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ ఆదర్శనగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని నూతన పాలక వర్గం సహకారంతో రాబోయే రోజుల్లో మంథనిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని, మొన్నటి పార్లమెంట్ ఎన్నికల కోడ్‌కు ఒకటి రెండు రోజుల ముందే మంథని పట్టణ అభివృద్ధి కోసం రూ.22 కోట్ల నిధులు విడుదల కావడం జరిగిందనితెలిపారు. ఎన్నికలు ముగిసిన అనంతరం పనులను యుద్ధ ప్రాతిపదికన చేసే విధంగా చైర్మన్,వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్స్ కృషి చేయాలని ఆయన కోరారు.పట్టణ ప్రజలు కోరుకునే ఆదర్శవంతమైన, నీతిమంతమైన పరిపాలన అంది స్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట ను పెంచే విధంగా కొత్త





పాలక వర్గం పరిపాలన ఉండాలని కోరారు. మంత్రి మంథని మున్సిపల్ నూతన పాలక మండలి పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి,అవిశ్వాసం కు సంపూర్ణ మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా అవిశ్వాసం నోటీసు నుండి మొన్నటి నూతన చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక వరకు దాదాపు 50 రోజుల పాటు కష్టపడి పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల్ సతీష్‌కు, ఉప్పట్ల శ్రీనివాస్ కు ,ముస్కుల లోకేందర్ రెడ్డి,సంతోష్ రెడ్డి లకు మంత్రి ధన్యవాదాలు తెలిపి శాలువా తో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎం.పి.చెలిమల సుగుణ కుమారి కౌన్సిలర్స్ వేముల లక్ష్మి, కొట్టే పద్మ,నక్క నాగేంద్ర వి.కె.రవి, చొప్పకట్ల హనుమంతు,కుర్ర లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పట్ల శ్రీనివాస్,గుండా పాపారావు, వేముల సమ్మయ్య,కొట్టే రమేష్,నక్క శంకర్, లోకే రాము,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ రైస్ డెలివరీ ఏప్రిల్ 30లోగా పూర్తి చేయాలి

## గడువులోగా ఇవ్వకుంటే మిలర్లపై కఠిన చర్యలు: అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్



**పెద్దపల్లి, మార్చి21 (నినాదం న్యూస్):** ఖరీఫ్ 2023-24గాను సీఎంఆర్ రైస్ డెలివరీని ఏప్రిల్ 30 లోగా తప్పని సరిగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో ఖరీఫ్ 2023-24 సి.ఎం.ఆర్. రైస్ డెలివరీపై సమీక్షించారు. సిఎంఆర్ రైస్ డెలివరీ ఏప్రిల్ 30 లోగా పూర్తి చేయాలనీ, గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సీఎంఆర్ రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సిఎంఆర్ రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, డిటిసిఎస్ శంకర్, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు నిమ్మరసం..



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(నినాదం న్యూస్ )** ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, సజ్జనార్ ఆదేశాల మేరకు, గురువారం ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపోలో కార్మికులకు వేసవి కాలం దృష్ట్యా ఆర్టీసీ డిపో మేనేజర్ విశ్వనాథ్ నిమ్మరసం ప్యాకట్ల పంపిణీ చేశారు. వేసవికాలంలో ఉద్యోగులు ఎండ నుండి ఉపశమనం పొందడానికి నిమ్మరసం పాకెట్లు ఉపయోగపడతాయని కార్మికులకు వేసవి కాలమంతా పంపిణీ చేయడం జరుగు తుందని డిపో మేనేజర్ విశ్వనాథ్ తెలిపారు. వేసవికాలం ముగి సేంతవరకు కార్యక్రమం కొనసాగు తుందన్నారు.ఈ కార్యక్రమం లోఎస్టిఐ,సరియా టిఐత్రి,భారతి,ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రాధాన్యత ఉంటుంది



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** పార్లమెంటు ఎన్నికల్లో నేపథ్యంలో కొమరం భీమ్ జిల్లా కాగజ్నగర్లో గురువారం రోజున నోడల్,సెక్టార్ అధికారుల సమావేశం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల అధికారులు, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహిం చాలని సూచించారు.ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధన ప్రకారం విధుల నిర్వహణ ఉండాలని తెలిపారు.ప్రతి ఎన్నికల కేంద్రానికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఓటర్లు ఎలాంటి భయ ఆందోళనలు లేకుండా భయభ్రాంతులకు గురి కాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకు నేలా అధికారులు భరోసా కల్పించాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలి పారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సురేష్ కుమార్,అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, ఏఎస్పి ప్రభాకర్ ఇతర శాఖల ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# స్వర్ణకార నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**సుల్తానాబాద్, మార్చి 21 (నినాదం న్యూస్):** పట్టణ స్వర్ణకార సంఘం నూ తన కార్య వర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. నూతన అ ధ్యక్షు లుగా బ్రహ్మశ్రీ పొలాస సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కందు కూరి ప్రకాష్‌రావుల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని స్వర్ణకార సంఘ భవనంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించి ఘనంగా సన్మానించారు.అలాగే కోశాధికారి కన పర్తి భాస్కరాచారి,వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల రాజమౌళి, గౌరవాధ్యక్షులు బొజ్జ శంకరయ్య,ఉపా ధ్యక్షులు కందుకూరి ఈశ్వరాచారి,సహాయ కా ర్యదర్శి సిహెచ్ వెంకటస్వామి,ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలాస ప్రదీప్ కుమార్లతోపాటు కార్యవర్గ సభ్యు లకు పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు మారు శ్రీనివాస్,ప్రధాన కార్య దర్శి రామోజు రాజు ధ్రువీకరణ పత్రాలు అందించారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కందుకూరి పూర్ణాచారి గౌరవ అధ్యక్షులు వెంకట న రసయ్య కట్ట సదానందం,రంగు శ్రీనివాస్ రాజు ముఖ్య నాయకులు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని నూతన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు.

# బెల్లంపల్లిలో పోషణ పక్షోత్సవాలు

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 21(నినాదం న్యూస్):** ఈ నెల 9నుండి 23వరకు పోషణ పక్షోత్సవాలు కొనసాగుతాయని, అదేవిధంగా 3టీములుగా ప్రచారం చేస్తున్నట్లు సూపర్ వైజర్ ఎల్ జ్యోతి తెలిపారు.గురువారం 6వ పోషణ పక్షోత్సవాలలో బాగంగా బెల్లంపల్లి మండలంలోని బెల్లంపల్లి1అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతు పోషణ బి,పడాయి బి,గిరిజన, సాంప్రదాయ, ప్రాంతీయ, స్థానిక ఆహార పద్ధతులు,పోషకాహారం, గర్భిణీల ఆరోగ్యం, శిశు,చిన్నపిల్లల ఆహార ఆచారాలను వివరించినట్లు తెలిపారు.కార్యక్రమంలో తల్లులకి పిల్లలకి పోషణకు సంబంధించిన వివరాలను తెలియజేశారు.అదేవిధంగా 3నుండి 6సంవత్సరాల పిల్లలకు ప్రీస్కూల్ ప్రాముఖ్యత గురించి వివరించారు.



గర్భిణీ తన 9నెలల కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోషకాహారం వివరించినట్లు తెలిపారు.తర్వాత చిరుధాన్యాల వాడకం, వాటి పోషకాహారం గురించి తల్లులకు వివరించి తల్లులు, పిల్లలచే పోషణ ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో అంగ న్వాడీ టీచర్ అనురాధ,ఆయాలు,తల్లులు పిల్లలు, గర్భిణీలు, బాలింతలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడిలో 2.25 లక్షల పట్టివేత!



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి( నినాదం న్యూస్)** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని అంతరాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ వద్ద వాహనాల తనిఖీల్లో, ఎలాం టి ఆధారాలు లేకుండా రూపాయలు రెండు లక్షల 25వేల నగదును పట్టుకున్నట్లు వాంకిడి ఎస్ఐ సాగర్ తెలిపారు.మహారాష్ట్రకు చెందిన శ్రీనివాసరావు రూపాయిలు లక్ష, బల్లార్షకు చెందిన సంజీవ్ తన కారులో రూ.2.25 లక్షలను తరలి స్తుండగా, నగదుకు ఎటువంటి ఆధారాలు చూపకపోవడంతో, నగదును స్వాధీన పరుచుకున్నట్లు ఎస్సై సాగర్ తెలిపారు. ఈ తనిఖీల్లో కెరమేరి ఎంపిఓ, అంజాద్ పాషా, జూనియర్ అసిస్టెంట్ బాబు భాస్కర్, హెడ్ కానిస్టేబుల్ శివాజీలు పాల్గొన్నారు.

# రోగ నిరోధకశక్తిని పెంపొందించే ఔషధం పంపిణీ

## వికాస తరంగణి బాధ్యుడు సాదుల సుగుణాకర్



**సుల్తానాబాద్, మార్చి 21 (నినాదం న్యూస్):** జ్ఞాపకశక్తి, రోగ నిరోధక శక్తిని మేధా శక్తిని పెంపొందించే ఆయు ర్వేద ఔషధాన్ని పంపిణీ చేస్తు న్నామని వికాస తరంగిణి సాదుల సుగుణాకర్ స్పష్టం చేశారు. గురువారం వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో గురువారం స్థానిక శ్రీ వే ణుగోపాలస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఔషధ పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ బాలాజీ రావు హాజరై, ప్రారంభించారు.చిన్న జీయర్ వారి ఆశ్రమంలోని ఆయుర్వేద ఆసుపత్రి నుంచి తయారు చేయబడిన ఈ ఔషధం జీరో వయస్సు నుంచి 16 ఏళ్ల వయసు గల పిల్లలకు పంపిణి చేశారు. పరిగడుపున పిల్లలకు ఈ ఔషధం వేయించడం వలన రోగ నిరోధకశక్తి జ్ఞాపకశక్తి మేధాశక్తి పెంపొందించబడు తుందని,ఆలోచనలు మెరుగుపరుస్తాయని, అలాగే మాటలు సక్రమంగా రాని వారికి సహాయ పడుతుందని వికాస తరంగిణి బాధ్యులు సాదుల సుగుణాకర్, పోదిల్ల రమేష్ తెలిపారు. ఆటిజం నుంచి కాపాడు తుందని, జీర్ణక్రియను పెంపొందిస్తుందని వివరించారు.ప్రతి నెలపుష్యమి నక్షత్రం ఉన్న రోజున ఈమందును సేవించాలని పిల్లల సంపూర్ణ ఆరోగ్యం కోసం 21 నెలల పాటు ఈ ఔషధాన్ని ఇవ్వాలని సూచించారు. ప్రతి నెల పుష్య మి నక్షత్రం ఉన్న రోజున స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఈ ఔషధాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని చిన్న జీవ స్వామి మంగళాశాస నతో ఈ కార్యక్రమాన్ని కొన సాగిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పో న్నమినేని స్వరూప, సాదుల సునిత,సౌమిత్రి శ్రావణ్ కుమార్,రంగాచార్యులు,అల్లాడి భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లింపునకు కృషి చేయాలి

## మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్





**సుల్తానాబాద్, మార్చి 21 (నినాదం న్యూస్):** బ్యాంకులో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లింపునకు కృషిచేయాలని మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్ ఆర్పిలకు ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో రిసోర్స్ పర్సన్ మెప్మాసి బృందిలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ బ్యాంకులో పొందిన రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి కొత్త రుణాలు పొందాలని, రుణాలు పొందినవారు చెల్లించకపోవడంతో వారి సివిల్ స్కోర్ పూర్తిగా తగ్గిపోతుందని భవిష్యత్తులో రుణాలు పొందేందుకు ఎలాంటి అర్హత ఉండదని ఒక సారి అర్హత కోల్పోతే మరోసారి రుణం పొందేఅ వకాశంపోతుందని బ్యాంకులోపొందిన రుణాలను ప్రతినెల వాయిదాల పద్ధతిలో చెల్లించి తిరిగి రుణం పొందేందుకు అర్హత కలిగి ఉండాలన్నారు.అలాగే ఇట్టి రుణాలు మార్చి 31లోపు చెల్లించేలా రిసోర్స్ పర్సన్ మెప్మాలు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడి ఎంసి మౌనిక, బ్యాంకు అధికారులు వంశీ, ఫాతిమా మెప్మాఆర్పిలు పలువురు పాల్గొన్నారు.

# కాలనీలకు దూరంగా ఉండే ఇండ్లలో జాగ్రత్తలు పాటించాలి



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 21 (నినాదం న్యూస్):** మందమర్రి పట్టణం పరిధిలోని కాలనీలలో దూరంగా ఉండే ఇళ్లలో పూర్తి జాగ్రత్తలు పాటించాలని మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మందమర్రి పట్టణం లక్ష్మీభవాని కాలనీ లో ఒంటరిగా ఉన్న ఇంట్లో ముగ్గురు దొంగలు దొంగతనం చేయడానికి ప్రయత్నించారని ఎస్ఐ తెలిపారు. గురువారం తెల్లవారుజామున 2గంటల సమయంలో మేకల లక్ష్మణ్ అనే వ్యక్తి ఇంట్లో గుర్తుతెలియని ముగ్గురు దొంగలు,ఇంటిప్రవేశ ద్వారం ధ్వంసం చేసి ఇంట్లోకి ప్రవేశించారని,ఆ సమయంలో ఇంట్లోనే ఉన్న ఫిర్యాదారుడు శబ్దాలు విని, ఫోన్ ద్వారా చుట్టుపక్కల వారికి సమాచారం అందించడంతో వారు గట్టిగా శబ్దాలు చేయడంతో దొంగలు అక్కడినుండి పారిపోయారని ఎస్ఐ తెలిపారు.బాదితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.మందమర్రి పట్టణం వేగంగా విస్తరిస్తున్నందున కొత్త కొత్త కాలనీలు ఏర్పడుతున్నా యని,ఆ కాలనీలలోని ఇండ్లు దూరం దూరంగా ఒంటరిగా ఉండడంతో ఆ ప్రాంతంలో దొంగత నాలు జరగడానికి అవకాశం ఉంటుందని ఎస్ఐ తెలిపారు. ఆయా ఇండ్ల యజమానులు స్వీయరక్షణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, కాలనీలోకి వచ్చే పోయే దారులలోను సిసి కెమెరాలు ఉండే విధంగా కాలనీ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఎస్ఐ కోరారు.అదేవిధంగా ఒంటరిగా ఉన్న ఇండ్ల లో విలువైన ఆభరణాలు,వస్తువులు ఉంచుకోకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. రాత్రివే ళల్లో ఏదైనా అలజడి ఉన్నట్లయినా, అనుమానాస్పద వ్యక్తుల కదలికల గురించి గమనించినా డయల్ 100ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

# గుడుంబ విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు..



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 21(నినాదం న్యూస్):** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని దొరలబంగ్లా ఏరియాలో ఒక వ్యక్తి గుడుంబా విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.ఈ తనిఖీలలో మనుపాటి సంపత్ అనే వ్యక్తి వద్ద 6లీటర్ల నాటుసారా లభించిందని ఎస్ఐ తెలిపారు.అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా అక్రమ సంపాదన కోసం నిషేధిత గుడుంబాను నెన్నెల మండలానికి చెందిన గుర్తుతెలి యని వ్యక్తి నుండి కొనుగోలు చేసి ఇక్కడ అమ్ముతున్నాడని తెలిపారు.ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# చెక్ పోస్ట్ దగ్గర సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## మంథని ఆర్‌డిఓ హనుమా నాయక్




**మంథని, మార్చి, 21( నినాదం న్యూస్):** లోక్‌సభ ఎన్నికలలో బాగంగా ఏర్పాటు చేసిన ఎక్లాస్పూర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టును అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్‌డిఓ మంథని హనుమా నాయక్ గురువారం తనిఖీ చేసి చెక్‌పోస్టు సిబ్బందికి తగు సూచనలు జారీ చేసారు.చెక్ పోస్ట్‌లో నియమిం చబడిన సిబ్బంది విధులలో అశ్రద్ద వహిస్తే నిభందనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతీ 8గంటలకు ఒక టీం చొప్పున మొత్తం (3) టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని టీం లో ఒక మేజిస్ట్రేట్ స్థాయి అధికారి, ఒక హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు పోలీసు కానిస్టేబుల్‌లను, 1 ఫారెస్ట్, 1అబ్కారి పోలీసు కానిస్టేబుల్‌లను షిఫ్ట్ వారిగా నియమించడం జరిగిందని తెలిపారు. భద్రతా నిమిత్తమై ప్రతీ చెక్ పోస్ట్‌లో సిసిటివి. కెమెరాలను అమర్చడం జరుగుతుందని తెలిపారు.చెక్ పోస్ట్ సిబ్బంది జిల్లా సరిహద్దు నుండి వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని రూ. 50,000 నగదు కంటే ఎక్కువగా ఉంటె సీజ్ చేయాలని, సీజ్ చేసిన నగదుకు రసీదు ఇవ్వాలని సిబ్బం దికి సూచించారు. రూ.10లక్షల నగదు కంటే ఎక్కువ నగదు లభ్యమైనచో income Tax డిపార్ట్మెంట్ వారికి సదరు నగదు ను అందజేసి కేసు నమోదు చేయడం జరుగు తుందని తెలిపారు. సీజ్ చేసిన నగదుకు తగు ఆధారాలు, రసీదులు చూపినచో నిభందనల క్రమము నగదు రిలీస్ చేస్తామని తెలిపారు. సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద లిక్కరు అక్రమ రవాణా చేస్తే వెంటనే సీజ్ చేసి నిభందనల మేరకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసారు. చెక్‌పోస్ట్‌లలో నియమిం చబడిన సిబ్బంది 24 గంటలు చెక్ పోస్ట్‌లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సదరు చెక్ పోస్ట్ ల వద్ద త్రాగు నీటి సౌకర్యం, పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. క్రమంలో పోలీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై అవగహన



**గోదావరిఖని మార్చి 21 (నినాదం న్యూస్):** మహిళల భద్రత,ఈవిటిజింగ్‌పై పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం ఎన్టిపిసి ఇందిరమ్మ కాలనిలోని నాక్ సెంటర్లో రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఎన్టిపిసి ఎస్సై రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ మల్లారెడ్డి షిటీమ్‌తో కలిసి మహిళలకు చట్టలపై, పోకిరిలా ఆగడాలు, వేధింపులు పట్ల అప్రమత్తత,ఎవరైనా ఈవిటిజింగ్ అసభ్యకరంగా ప్రవర్తించిన ఇబ్బందులకు గురి చేసిన వెంటనే సెల్ 6303923700 నెంబరకు సమాచారం ఇస్తే ఆలాంటి చర్యలకు పాల్పడిన వ్యక్తులపై కఠినంగా చర్యలు తీసుకుంటామని సమాచారం, పిర్యాదు చేసిన మహిళల పేరుల్లు గొప్యంగా ఉంచుతామని షిటీమ్ సభ్యులు తెలుపారు. ఈ కార్యక్రమంలో కె జగన్, నాక్ సెంటర్ ట్రైనర్ ఉమారాణి మరియు సెంటర్ ఉద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలి

## రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిపెచ్ శ్రీ కాంత్

**గోదావరిఖని మార్చి 21(నినాదం న్యూస్)** :రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీ కాంత్ పారిశుద్ధ్య విభాగం అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఉదయం పారిశుద్ధ్య తనిఖీ అధికారులు , పారిశుద్ధ్య వాహనాల చోదకులతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ తీరుపై నగర ప్రజల ఆరోగ్యం ముడి పడి ఉన్నందున పారిశుద్ధ్య విభాగం సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. అకారణంగా , ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కారాదని హెచ్చరించారు.



ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించాలని అన్నారు. ఇంటివద్దనే తడి చెత్త , పొడి చెత్త వేరు చేసి ఇచ్చేలా గృహస్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. చెత్త ఆరు బయట పడవేయకుండా పారిశుద్ధ్య వాహన సిబ్బందికి మాత్రమే అందించేలా సూపర్వైజర్లు, సిబ్బంది బృందాలుగా వెళ్ళి గృహస్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. వాహనాల ఇంధనం ఆదా చేయాలని చోదకులను ఆదేశించారు.

అనంతరం నగరంలో వివిధ చోట్ల జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన వెంట డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యామ్ సుందర్, సునీల్, నాగ భూషణం తదితరులు ఉన్నారు.

# మహిళల భద్రతకు ప్రాదాన్యం

**వేదింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు : సీపీ రామగుండం – ఆపదలో తోడుగా –మహిళలకు అండగా పూర్తి భద్రతనిస్తున్న రామగుండం కమీషనరేట్ షీ టీమ్స్**



**గోదావరిఖని మార్చి 21 (నినాదం న్యూస్) :** రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలో మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపీఎస్ తెలిపారు. మహిళలకి ప్రయాణాల్లో, పని ప్రదేశాల్లో ఇతర చోట్ల ఎదురయ్యే వివిధ రకాల వేధింపుల నుండి రక్షణ కోసం షి టీమ్స్ బృందాలు అన్ని వేళలా అందుబాటులో ఉంటాయని అన్నారు. ఫిర్యాదులు తీసుకోవడం మొదలు పరిష్కారం చూపే వరకు మొత్తం ప్రక్రియలో బాధితుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతారు. బాధితులకు నిత్యం అండగా ఉండి ధైర్యం చెప్తారు. నేరుగా షీ టీం బృందాలను కలిసి ఫిర్యాదు చేయాల్సిన పనిలేదు. డయల్ 100, వాట్సాప్, క్యూఆర్‌కోడ్ తదితర అనేక విధానాల్లోనూ ఫిర్యాదులు చేయవచ్చు అన్నారు. మహిళలు మరియు పిల్లల పట్ల నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి అని ముందుగానే గుర్తించబడిన ఇబ్బందికర ప్రాంతాలలో శీ టీమ్స్ ప్రతిరోజూ తమ పరిధిలో తనిఖీ చేస్తుంది నిరంతర నిఘా ఉంటుంది ఆడపిల్లలను, మహిళలను వేధించినా, అసభ్యంగా ప్రవర్తించినా, తిట్టినా, వారి ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసినా, సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేసినా, మిత్రులకు షేర్ చేసినా తీవ్రమైన నేరంగా పరిగణించి.. ఎలాంటి కఠిన శిక్షలు వేస్తున్నారో షీటీమ్స్ కాలేజీల్లో, స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒకవేళ నిందితుడు మైనర్ అయితే అతడికి తల్లితండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది.రామగుండం కమిసరేట్ నందు 2024 సంవత్సరం లో ఇప్పటి వరకు (19 మార్చ్ 2024 ) షి టీమ్ అవగాహన కార్యక్రమాలు 166 నిర్వహించడం జరిగింది.... ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 15 మంది అమ్మాయిలు రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం వారిని ఆశ్రయించగా వారిని వేధించిన వారిని పట్టుకుని వారిలో కొంతమంది పై కేసులు నమోదు చేయడం జరిగింది మరియు కొంతమందిని కౌన్సిలింగ్ చేసి బైండ్ ఓవర్ చేయడం జరిగింది. గత వారం రోజులుగా ఇంటర్మీడియట్ మరియు 10వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద మోటార్ సైకిల్ పై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ అమ్మాయిలని ఈవిటీజింగ్ చేస్తున్న 12 మందిని ఆకతాయి లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని వారి వద్ద నుండి ఏడు మోటర్ సైకిల్స్ స్వాధీనం చేసుకుని వారందరిపై పెద్ద పెల్లి, మంచిర్యాల, సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగింది ఎవరైనా మహిళలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100, షీ టీం నెంబర్ 6303923700 ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చు వెంటనే అందుబాటులో ఉంటుంది. మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అని తెలిపారు.

ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి రాలేని వారికి

# పోస్టల్ బ్యాలెట్ అందజేయాలి

**– ఆర్డీఓ శ్రీనివాస్ రావు**



**మిర్యాలగూడ, మార్చి 21(నినాదం న్యూస్):** ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి రాలేని వృద్ధులు, దివ్యాంగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కై వారికి అందజేయాలని మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ గూడూరి శ్రీనివాస్ రావు కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలోని లోక్ సభ ఎన్నికలు నిర్వహించడానికి షెడ్యులులో భాగంగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 13-నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 88-మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం మిర్యాలగూడ, మాడ్గులపల్లి, వేములపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల పరిధిలోని 264 పోలింగ్ కేంద్రాల బూత్ స్థాయి అధికారులతో(బిఎల్ఓల) వారి బూత్ స్థాయి అధికారుల, సూపర్ వైజర్ల సమీక్షా సమావేశం స్థానిక ఎఆర్సి గార్డెన్స్ లో గురువారం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ 85ం ఓటర్ల వివరాలు, దివ్యాంగ ఓటర్ల యొక్క వివరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వారికి ఫారం-12D దరఖాస్తులు జారీ చెయ్యడం జరిగినదని దరఖాస్తులు సంబంధిత ఓటర్లకు పంపిణి చేసి వారి నుండి పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తులు స్వీకరించాల్సినదిగా కోరారు. పార్లమెంట్ ఎన్నికల యందు తీసుకోవలసిన జాగ్రత్తలు చెయ్యవలసిన విధులు తెలియజేశారు. సమావేశంలో 88-మిర్యాలగూడ సెగ్మెంట్ కు సంబంధించిన 30రూట్ల రూట్ సెక్టార్ అధికారులు, తహసీల్దార్లు ఎన్.హరిబాబు, శ్రీనివాస్ శర్మ, వెంకటేశ్వర్లు, డీటీ ఎన్నికలు కల్పన, సీనియర్ అసిస్టెంట్ (ఎన్నికలు) జానీషరీఫ్, సీడీపీఓ ఆర్. మమత, మండలాల ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**మంథని మార్చి 21 (నినాదం న్యూస్):** రైతులు వరి తదితర పంటలపైనే ఆధారపడకుండా ఆయిల్ ఫామ్ సాగు చేయాలని, ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు గడించవచ్చని జిల్లా కలెక్టర్ ముజ్మల్ ఖాన్ అన్నారు. గురువారం ముత్తారం మండల కేంద్రంలో ఆయిల్ పామ్ వ్యవసాయ క్షేత్రాలను ఆయన సందర్శించారు. రైతు కల్యాణపు రాయమల్లు పది ఎకరాలు, సుదాటి సంపత్ రావు 10 ఎకరాల్లో వేసిన అయిల్ ఫామ్ పంటలో వేసిన అంతర్ పంటలు మిర్చి, కర్బుజా పంటలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా సాగు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉద్యానశాఖ అధికారులతో మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వారికి అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎక్కువ మంది రైతులు ఆయిల్ ఫామ్ సాగుచేసేలా ప్రోత్సహించాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం మొక్కలు, ఎరువులు, డ్రిప్ పరికరాల రాయితీ ఇస్తోందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ క్షేత్రం వద్ద రైతులతో రెండు గంటల పాటు నేలపై కూర్చొని ముఖాముఖి నిర్వహించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏమేమి పంటల ద్వారా రైతులకు ఎంత లాభం వస్తుందో తెలుసుకొని, ఇతర పంటలు దిగుబడితో జరిగే లాభాల గురించి వివరించారు. రైతుల నుంచి వచ్చిన సమస్యలపై హార్టికల్చర్ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని, వారికి వాట్సప్ గ్రూపుల ద్వారా సమస్యను పరిష్కరించాలని సూచించారు. రైతులు భూ సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ప్రతి సమస్య పరిష్కరిస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. ఆయిల్ ఫామ్ సాగులో ముందున్న రైతు కల్యాణపు రాజమల్లును జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించారు.

**అక్రమ ఇసుక రవాణా చేేస్తే కఠిన చర్యలు....** ముత్తారం మండల కేంద్రానికి చెందిన మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు మానేరు నుంచి అక్రమ ఇసుక రవాణా జరుగతుందని కలెక్టర్ దృష్టికి తీసుకు రాగ, దానిపై తహశీల్దారు అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇసుక అక్రమ రవాణాపై త్వరలో కలెక్టర్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని, ఎప్పటికప్పుడు సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాల్సిన బాధ్యత ప్రజల కూడా తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్, హార్టికల్చర్ అధికారి శ్రీకాంత్, తహశీల్దార్ సుమన్, ఆర్ ఐ శ్రీధర్, ఎఇఓ శ్రీలేఖ, హార్టికల్చర్ ఎఇఓ ప్రీతం , రైతులు నాగినేని జగన్మోహన్ రావు ,వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు బొల్లేని బుచ్చం రావు, కల్యాణపు రాజమల్లు, తాటిపాముల శంకర్, నాంసాని సమ్మయ్య, , సుదాటి సంపత్ రావు, దేవరనేని శ్రీధర్ రావు తదితరులున్నారు.

# గని ప్రమాదంలో కార్మికునికి తీవ్ర గాయాలు

**తరచు ప్రమాదాలు జరుగుతుండడంతో భయాందోళనలో కార్మికులు**



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 21(నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా శ్రీరాంపూర్1గనిలో గురువారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో గని ఆవరణలో ఉన్న కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం విధి నిర్వహణలో ఉన్న రూప్ లైజర్ కార్మికుడు సాదం సత్యనారాయణ హాలర్ రిపేర్ చేస్తుండగా ప్రమాదవశాత్తు తన రెండు పాదాలు తెగి తీవ్ర గాయాల య్యాయి. పాదాలు రెండు గనిలోని పని స్థలంలోనే చిక్కుకుపోగా,కార్మికున్ని చికిత్స నిమిత్తం స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో వైద్యులు ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించినట్లు సమాచారం.గత వారం రోజుల క్రితం మందమర్రి ఏరియా వర్క్ షాప్ లో,మళ్ళీ శ్రీరాంపూర్ ఒకటవ గనిలో ప్రమాదాలు చోటు చేసుకోవడంతో కార్మికులు భయాందోళనలకు గురవుతున్నారు. పని స్థలాల్లో సింగరేణి యాజమాన్యం మెరుగైన రక్షణ చర్యలు చేపట్టకపోవడం వల్లనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మికులు,పలు కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి.

# సిరిపురం వద్ద ఇసుక నిల్వలు స్వాధీనం

## నినాదం కథనానికి స్పందన




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 21(నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలో ఇసుక అక్రమ రవాణా పై రెవెన్యూ అధికారులు ఎట్టకేలకు దృష్టి సారించారు. తవ్వుకున్నోళ్లకు తవ్వుకున్నంత శీర్షికన నినాదంలో గురువారం ప్రచురితమైన కథనానికి మంథని తహసిల్దార్ రాజయ్య స్పందించారు. సుందిళ్ల బ్యారేజీ సమీపంలోని సిరిపురం వద్ద నిల్వ ఉంచిన ఇసుకను తహసీల్దార్ రాజయ్య ఆదేశం మేరకు రెవెన్యూ సిబ్బంది గ్రామపంచాయతీ కార్యాలయానికి తరలించారు. విలోచవరం గోదావరి నుంచి ఇసుక రవాణాను నియంత్రిస్తామని తహసిల్దార్ రాజయ్య తెలిపారు.

**ఇసుక రెవెన్యూ అధికారులకు అప్పగింత...** మంథని మండలం రచ్చపల్లి సమీపంలో టిఎస్ ఎండిసి సిబ్బంది ఇటీవల ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు లారీలను పట్టుకున్నారు. ఎలాంటి వేబిల్లులు లేకపోవడంతో రెండు లారీలపై ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న రెండు లారీల్లోని ఇసుకను మంథని పోలీసులు గురువారం తహసిల్దార్‌కి అప్పగించి వేలం వేయాలని కోరారు.

# జపాన్‌లో స్వల్ప భూకంపం

## 28వ ఫ్లోర్‌లో బిక్కుబిక్కుముంటూ రాజమౌళి



'ఆర్‌ఆర్‌ఆర్'స్పెషల్ స్క్రీనింగ్‌లో భాగంగా చిత్ర దర్శకుడు రాజమౌళి ఆయన తనయుడు కార్తికేయ, నిర్మాత శోభూ యార్లగడ్డ ఇటీవల జపాన్‌కు వెళ్లిన సందర్భంలో... వారు బసచేసిన ప్రాంతంలో భూకంపం సంభవించింది. భూప్రకంపనల వల్ల తాను భయాందోళనలకు గురయ్యానని కార్తికేయ ట్వీట్ చేశారు. భూకంపం అలర్ట్‌కు సంబంధించిన ఫొటో షేర్ చేసిన ఆయన.. జపాన్‌లో ఇప్పుడే భూకంపం వచ్చింది. నేను 28వ ఫ్లోర్‌లో ఉన్నా. భూమి కంపించడం చూసి కొద్ది క్షణాల్లో భూకంపమని అర్థమైంది. నేను చాలా భయపడ్డా. కానీ, నా చుట్టూ ఉన్న జపాన్‌వాసులు ఎలాంటి కంగారు లేకుండా.. ఏదో వర్షం పడుతున్నట్లు ఏమాత్రం చలించలేదని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. స్క్రీనింగ్ అయిపోయింది కదా. ఇండియా వచ్చేయండి, అక్కడ అంతా బాగానే ఉందా అని కామెంట్స్ చేస్తున్నారు. 5.3 తీవ్రతతో గురువారం ఉదయం జపాన్‌లో భూకంపం వచ్చింది. రామ్‌చరణ్, జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్'. దీనిని దర్శకుడు రాజ మౌళి తెరకెక్కించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రికార్డులు సృష్టించింది. మార్చి 18న జపాన్‌లో ఈ సినిమా స్పెషల్ స్క్రీనింగ్ వేశారు. ఈ స్క్రీనింగ్‌లో రాజమౌళి పాల్గొన్నారు. అక్కడి వారు తనపై చూపించిన ప్రేమాభిమానాలను ఉద్దేశించి ఎమోష నల్ పోస్ట్ పెట్టారు. జపాన్‌వాసులు 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రాన్ని ఎంత గానో ఆదరిస్తున్నారు. అక్కడి ప్రజలు తమకు ఇష్టమైనవారికి 'ఆర్గామి క్రేన్స్'ను బహూకరించడం సంప్రదాయం. ఈ చిత్రాన్ని వీక్షించిన 83 ఏళ్ల వృద్ధురాలు నాకు దానిని ఆప్యాయంగా ఇచ్చారు. అందుకోసం థియేటర్ బయట ఆమె కొన్ని గంటలు ఎదురు చూశారు. వారి అభిమానానికి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు.

నినాదం సినిమా

# లంబసింగి దివి అందాల ఆరతబోత



తెలుగు రియాలిటీ షో బిగ్ బాస్ ఇంట్లోకి వెళ్లిన తరువాత నటి దివికి మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. మెగాస్టార్ చిరంజీవి దివికి ప్రసంశలు ఇవ్వటమే కాకుండా, బిగ్ బాస్ షో ÷నైల్ కి ప్రత్యేక అతిథిగా హాజరయి దివికి తన చిత్రంలో ఒక మంచి పాత్ర ఇస్తాను అని అన్నారు. తాను అన్నమాటకి తిరుగులేదని అందుకు తన సినిమా 'గాడ్ ఫాదర్' లో దివికి ఒక మంచి పాత్ర కూడా ఇచ్చారు. ఆ సినిమా తరువాత దివి చిన్న చిన్న పాత్రలు చేస్తూ ఈమధ్యనే విడుదలైన 'లంబసింగి' అనే సినిమాలో కథానాయిక పాత్ర పోషించింది. ఈ సినిమా అరకు దగ్గర వున్న లంబసింగి గ్రామ నేపథ్యంలో వచ్చిన సినిమా. ఇందులో దివి ఆ వూర్లో ప్రజలందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ, సహాయం చేస్తూ, ప్రజల తరపున ప్రశ్నిస్తూ తన తండ్రితో అదే వూర్లో జీవనం సాగించే పాత్ర. అదే వూరికి కొత్తగా కానిస్టేబుల్ ఉద్యోగంలో జాయిన్ అయిన ఒక అబ్బాయి దివిని చూసిన మొదటి క్షణంలోనే ప్రేమించేస్తాడు, ఆమెనే పెళ్లి చేసుకోవాలని అనుకుంటాడు. ఆమె సాధారణ యువతి, ఆమె ఆ వూర్లో ప్రజలకి తన వంతు సాయం చేస్తూ, ముఖ్యంగా వైద్యంలో అక్కడ ఆసుపత్రిలో సేవలు చేస్తూ ఉంటుంది అనుకుంటాడు. ఆ కానిస్టేబుల్ పనిచేస్తున్న ఆ వూరు పోలీసు స్టేషన్ పై ఒకరోజు నక్సలైట్స్ వచ్చి దాడిచేసి స్టేషన్ లో వున్న తుపాకులను పట్టుకొని పారిపోతారు. అప్పుడు డ్యూటీలో లో ఆ కుర్ర కానిస్టేబుల్ వాళ్లలో దివి ఉండటం చూసి షాకవుతాడు. సాధారణంగా, మామూలుగా కనిపించే యువతీ ఒక నక్సలైట్ అని తెలుసుకొని, అతను ఏమి చేసాడు, చివరికి ఏమైంది అనేది ఆ సినిమా కథాంశం. దివి పాత్రలో రెండు వైవిధ్యమైన కోణాలున్నాయి. ఈ సినిమాలో ఆమె మేకప్ ఏమీ లేకుండా నటించడమే కాకుండా, తన నటనతో అందరినీ మెప్పించింది, ప్రశంశలు కూడా పొందింది. ముఖ్యంగా నక్సలైట్ గా దివి చేసిన పాత్ర అందరినీ మెప్పిస్తుంది.

# శ్రీవారి దర్శనం అంటే ఎంతో ఇష్టం

**అందుకే మోకాళ్లతో నడిచి వెళ్లాను - నటి జాన్వీకపూర్ వెల్లడి**



శ్రీదేవి కుమార్తె, బాలీవుడ్ యువనటి జాన్వీకపూర్‌కు దైవభక్తి మెండు. తరచూ ఆమె తిరుమల సందర్శిస్తుంటారు. తన పుట్టినరోజును పురస్కరించుకుని మార్చి 6న స్నేహితులతో కలిసి తిరుమల స్వామి సేవలో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఓ వీడియోను ఒరీ తాజాగా నెటిజన్లతో పంచుకున్నారు. తిరుమల టూర్ ఎలా జరిగిందో అందులో తెలియజేశారు. ఆమెతోపాటు స్నేహితులు శిఖర్ పహారియా, ఒరీతో కలిసి అలిపిరి నుంచి కాలి నడకన శ్రీవారి సన్నిధి చేరుకున్నారు. మధ్యలో మోకాళ్ల పర్వతం దగ్గర ఆమె కొంతదూరం మోకాళ్లపై నడిచారు. తదుపరి స్వామిని దర్శించుకున్నారు. ఈ విషయాన్ని జాన్వీ స్నేహితులు శిఖర్, ఒరీ ఇన్ స్టాగ్రామ్ వేదికగా ఓ వీడియో ద్వారా చెప్పారు. తిరుమల అడ్వెంచర్ టూర్ ఎలా జరిగిందో అందులో తెలియజేశారు.చెన్నైలోని జాన్వీ నివాసం నుంచి కారులో మూడు గంటలు ప్రయాణించి తిరుపతి చేసుకున్నామన్నారు. అనంతరం జాన్వీ బంధువులతో కలిసి నడక దారిన తిరుమల చేరుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జాన్వీ మాట్లాడుతూ 'ఇప్పటికి 50సార్లు తిరుమల వచ్చి శ్రీవారిని దర్శించుకున్నానని, ఈ దేవాలయం అంటే తనకు ఎంతో ఇష్టమని జాన్వీ చెప్పారు. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కిస్తోన్న చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. బుధవారం ఈ సినిమా అట్టహాసంగా ప్రారంభమైంది. పూజా కార్యక్రమం అనంతరం జాన్వీకపూర్, ఆమె తండ్రి బోనీ కపూర్, ఇతర చిత్రబృందం రామ్‌చరణ్ నివాసంలో సందడి చేశారు. చరణ్‌తో సరదాగా మాట్లాడారు. దీనికి సంబంధించిన ఫొటోలను జాన్వీ ఇన్‌స్టాలో షేర్ చేశారు.

# రెండు చిత్రాలను లైన్‌లో పెట్టిన సూర్య



ఈ యేడాది హీరో సూర్య నటించే రెండు చిత్రాలు ప్రేక్షకుల ముందుకురానున్నాయి. వీటిలో ఒకటి 'కంగువ'. చిరుత్తై శివ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోంది. ప్రస్తుతం చివరి దశ నిర్మాణ పనులను శరవే గంగా జరుపుకుంటోంది. ఈమూవీని జూన్‌లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఆ తర్వాత సుధా కొంగర దర్శకత్వంలో సూర్య నటించే 43వ చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమాకు 'పురనానూరు' అనే టైటిల్‌ను ఖరారు చేయగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించనున్నారు. సూర్య – సుధ కొంగర కాంబినేషన్‌లో వచ్చిన 'సూరరైపోట్రు' ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఈ ప్రాజెక్టు మాత్రం కాస్త ఆలస్యంకానుందని హీరో సూర్య అధికారికంగా వెల్లడిం చారు. అయినప్పటికీ ఈ యేడాది ఆఖరునాటికి ఈ సినిమా థియేటర్లలోకి వస్తుందని కోలీవుడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ నిర్మాణ పనులు జరుపుకుంటోంది. అలాగే, హిందీలో కూడా సూర్య నటించే 'కర్ణ' ప్రాజెక్టును కూడా పూర్తి చేయాలన్న ఆలోచనలో సూర్య ఉన్నారు. కాగా.. 'కంగువ' మూవీ టీజర్‌ను మంగళవారం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ టీజర్ మంచి స్పందనను రాబట్టుకుంటూ.. సినిమాపై క్రేజ్‌ని పెంచేస్తోంది. సూర్య కెరీర్‌లో మరో వైవిధ్య చిత్రంగా ఈ 'కంగువ' నిలుస్తుందనే ఫీల్‌ని ఈ టీజర్ కలిగిస్తోంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741